ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY




శుక్రవారం 22 మే 2026 | సంపుటి: 28 సంచిక: 54
Friday 22 May 2026 | Vol.No 28 Issue No .54
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## కార్మికులకు ప్రభుత్వం శుభవార్త

### కనీస వేతనాలు అమలుకు నిర్ణయం

- కేబినేట్ సబ్‌కమిటీ నిర్ణయాలకు ఆమోదం
- లబ్ధిపొందనున్న 1.11 కోట్ల మంది కార్మికులు
- బండి తనయుడు భగీరథను పోలీసులే అరెస్ట్ చేశారు
- కెటిఆర్ ఇంకా ప్రభుత్వంలోనే ఉన్నాడన్న భ్రమలో ఉన్నారు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి





హైదరాబాద్,మే21 : కార్మికులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. కనీస వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలను వెల్లడించారు. కార్మికుల కనీస వేతనాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయా రని.. అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని నియమించామని అన్నారు. సబ్ కమిటీ నివేదించిన అంశాలపై మిగతా 2లో..

## దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేత

- సాంకేతికతను దేశానికి పరిచయం చేసిన రాజీవ్
- రాజీవ్‌కు నివాళి అర్పించిన సిఎం రేవంత్



హైదరాబాద్,మే21 : దేశం కోసం ప్రాణాలర్పించిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి సీఎంతో పాటు కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సాంకేతిక విప్లవాన్ని దేశానికి మిగతా 2లో..

## విదేశీ పర్యటన ముగించుకున్న ప్రధాని మోడీ

- విదేశీ ప్రతినిధులకు విలువైన కానుకలు అందచేత



న్యూఢిల్లీ,మే21 : ప్రధాని నరేంద్ర మోదీ ఐదు దేశాల పర్యటనను ముగించుకుని గురువారం భారత్‌కు చేరుకున్నారు. ఈ పర్యటనల నేపథ్యంలో మోదీ ఆయా దేశాల నేతలకు భారత సంస్కృతి మిగతా 2లో..

## తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వాన

- ఎండల తీవ్రతతో రికార్డు ఉష్ణోగ్రతలు
- పిడుగురాళ్లలో 48.1 ముత్తారంలో 46.5 డిగ్రీలు నమోదు

మిగతా 2లో..



## ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

- కంచి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి రాక
- పుణ్యస్నానాలు ఆచరించిన మంత్రులు సురేఖ, శ్రీధర్ బాబు



కాళేశ్వరం,మే21 : సరస్వతీ నది అంత్య పుష్కరాలు వైభవంగా ఆరంభమయ్యాయి. గురువారం ఉదయం కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి, మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ పుష్కరాలను మిగతా 2లో..

## హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గోవధ

గోవధ నిషేధ చట్టాలు ఉల్లంఘనలు కోకొల్లలు
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



హైదరాబాద్,మే21 : తెలంగాణలో గోవధ నిషేధ చట్టాలు ఉల్లంఘనకు గురవుతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా హైదరాబాద్‌లో గోవుల అక్రమ రవాణా, వధ జరుగుతోందని అన్నారు. చట్టాలు ఉన్నప్పటికీ కొందరు కావాలనే వాటిని ఉల్లంఘిస్తున్నారని ఆయన మండిపడ్డారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గోవధ మిగతా 2లో..

## పర్యాటక రంగానికి 'డిజిటల్' బూస్ట్

- ఇన్‌ఫ్లుయర్లు సామాజిక బాధ్యతతో తీసుకోవాలి
- డ్రగ్స్, బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్‌పై చైతన్యం కల్పించాలి
- త్వరలో 'ప్రభాత భేరి' సామాజిక చైతన్య కార్యక్రమం
- ఉత్తమ టూరిజం క్రియేటర్లకు అవార్డులు, ప్రోత్సాహకాలు
- 'తెలంగాణ పర్యాటక క్రియేటర్ల సమావేశం'లో మంత్రి జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్,మే21 :'పర్యాటక రంగం కేవలం విహార యాత్రలకే పరిమితం కాదు.. అది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, యువతకు ఉపాధికి, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌కు శక్తివంతమైన సాధనం' అని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. డిజిటల్ వేదికల ద్వారా తెలంగాణ ప్రకృతి అందాలు, చారిత్రక వైభవం, సంస్కృతి సంపదను ప్రపంచానికి చాటాలని ఆయన మిగతా 2లో..

## ఎబోలా వైరస్ విజృంభణ

ఇండియా-ఆఫ్రికా సమిట్ వాయిదా
ఎయిర్‌పోర్ట్‌లో అడ్వయిజరీ జారీ




న్యూఢిల్లీ,మే21 :ఆఫ్రికాలో ఎబోలా వైరస్ విజృంభిస్తోంది. ముఖ్యంగా కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ వంటి దేశాల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది. ఈ పరిణామాల నడుమ దిల్లీ వేదికగా ఈ నెల 28-31 తేదీల మధ్య జరగాల్సిన 'ఇండియా- ఆఫ్రికా ఫోరమ్ సమిట్' మిగతా 2లో..

## కొనుగోలు కేంద్రాల్లో మరణమృదంగం

- రైతులు పిట్టల్లా రాలుతున్నా ధాన్యం కొనరా
- ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడండి సిఎం గారు
- 23న జరిగే కేబినేట్ భేటీలో అయినా చర్చించండి
- సిఎం రేవంత్‌కు కెటిఆర్ బహిరంగ లేఖ



హైదరాబాద్,మే21 : పంట కొనుగోళ్ల సంక్షోభంపై ఎన్నాళ్లీ మొద్దునిద్ర ముఖ్యమంత్రి గారూ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేబినెట్ మీటింగ్‌లోనైనా కళ్లు తెరవండి అని హితవు పలికారు. రైతుల ప్రాణాలు పోతున్నా.. పంటలు కొనరా..? కొనుగోలు కేంద్రాల్లో కుప్పకూలుతున్నా కనికరించరా అని మిగతా 2లో..

## మణుగూరు-రామగుండం రైల్వే లైన్ కు ఆమోదం?

- రూ. 5,818.45 కోట్ల భారీ అంచనా వ్యయంతో నిర్మాణం
- మారుమూల గిరిజన పల్లెలకు పట్టనున్న మహర్దశ
- రైల్వే ప్రాజెక్టులపై అశ్వినీ వైష్ణవ్‌తో కిషన్ రెడ్డి చర్చ



న్యూఢిల్లీ,మే21 : తెలంగాణ రాష్ట్రంలో రవాణా రంగాన్ని సరికొత్త ఎత్తుకు తీసుకెళ్లేలా కేంద్ర ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న కీలకమైన మణుగూరు-రామగుండం కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టుకు ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ అధికారికంగా ఆమోదముద్ర వేసింది. దాదాపు రూ. 5,818.45 కోట్ల భారీ అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టును పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యం పద్ధతిలో చేపట్టనున్నారు. ఈ కొత్త లైన్ అందుబాటులోకి వస్తే తెలంగాణలోని మిగతా 2లో..

## ఎంజేపి బ్రాండింగ్ క్రియేట్ చేయాలి

- విద్యార్థులకు సమగ్ర విద్యాబోధన జరగాలి
- 8 వ తరగతి నుండే నీట్ ,ఎంసెట్ తర్ఫీదు
- 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలకు అభినందనలు
- ఫలితాలు తక్కువగా వచ్చిన ప్రిన్సిపాల్ లకు హెచ్చరిక
- పూలే గురుకుల పాఠశాలల ఫలితాలపై సమీక్షలో మంత్రి పొన్నం



హైదరాబాద్,మే21 :మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల విద్యాలయాల పనితీరు పై మంత్రి పొన్నం ప్రభాకర్ గారు గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రిన్సిపాల్స్ ను అభినందించారు. ఫలితాలు తక్కువగా వచ్చిన గురుకుల విద్యాసంస్థలు కారణాలు సమీక్షించుకోవాలని ఆయన సూచించారు. వచ్చే విద్యాసంవత్సరం మంచి ఫలితాలు సాధించేలా పని చేయాలిని ఆయన అన్నారు. సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మిగతా 2లో..

## ఎపిలో భారీ పెట్టుబడులపై బాబు ఫోకస్

- ఒప్పంద ప్రాజెక్టులు త్వరగా పూర్తి కావాలి
- వాటికి అవసరమైన చర్యలు తీసుకోవాలి
- మంత్రుల కమిటీ భేటీలో సిఎం సూచనలు



అమరావతి,మే21 : విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో ఒప్పందాలు, రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ)లో ఆమోదించిన ప్రాజెక్టులపై మంత్రుల కమిటీతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. నారా లోకేశ్ నేతృత్వంలోని కమిటీకి ఎంవోయూలు, ప్రాజెక్టుల పురోగతిపై సీఎం దిశానిర్దేశం చేశారు. ఎస్ఐపీబీ ద్వారా ఇప్పటికి రూ.11.47 లక్షల కోట్ల పెట్టుబడులతో 282 ప్రాజెక్టులకు ఆమోదం మిగతా 2లో..

## చంద్రబాబు సిఎంగా ఉండడం ఎపి దురదృష్టం

- మావిగన్ పేరు చెబితే మూకుమ్మడి దాడులా
- ఇప్పటికే అమరావతికి రూ.47,387 కోట్లు అప్పు
- స్కామ్‌ల కోసం రాష్ట్ర ప్రజల వెన్ను విరుస్తున్న బాబు
- పెట్రో, డీజిల్ కొరతతోనూ ప్రజలకు చంద్రబాబు మోసం
- మీడియా సమావేశంలో మండిపడ్డ వైఎస్ జగన్



అమరావతి,మే21 :చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండటం ఏపీ చేసుకున్న దురదృష్టమని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. ఏపీకి రాజధాని లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. మావిగన్ అంటే బాబుకు గుండె ఆగిపోయేలా ఉంది. చంద్రబాబు నిర్ణయాలతో భవిష్యత్‌లో కూడా రాజధాని లేకుండా చేస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ గురువారం మీడియాతో మాట్లాడుతూ..'చంద్రబాబు కారణంగా ఏపీ ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. ఇచ్చిన హామీలకు వెన్నుపోటు పొడిచారు. అమరావతిలో రోడ్లు, నీరు, డ్రైనేజీ, మౌలిక సదుపాయాలకే రూ.2లక్షల కోట్లు ఖర్చు అవుతుంది. ఆచరణ సాధ్యం కాదని తెలిసినా అమరావతిపై ముందుకు వెళ్తున్నారు. స్కామ్‌ల కోసమే చంద్రబాబు ముందుకెళ్తున్నారు. ఇప్పటికే అమరావతికి రూ.47,387 కోట్లు అప్పు చేశారు. ఖజానా నుంచి రూ.9200 కోట్లు ఖర్చు చేయబోతున్నారు. స్కామ్‌ల మిగతా 2లో..

## ఎపిలో భారీ పెట్టుబడులుపై బాబు ఫోకస్

తెలిపామని చంద్రబాబు గుర్తుచేశారు. వీటిలో 114 ప్రాజెక్టులు గ్రౌండ్ అయినట్టు సీఎంకు మంత్రుల కమిటీ ఛైర్మన్ నారా లోకేశ్ వివరించారు. భాగస్వామ్య సదస్సులో ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులకు అనుమతులు, భూ కేటాయింపులతో పాటు మిగిలిన ప్రాజెక్టులు గ్రౌండింగ్‌కు వెళ్లేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. రాష్ట్ర అభివృద్ధికి ఇవి కీలక మైలురాళ్లుగా నిలుస్తాయని సీఎం పేర్కొన్నారు. పెట్టుబడిదారులతో కుదిరిన ఒప్పందాలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా అమలు చేసేలా చర్యలు చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో కుదిరిన ఎంఓయూలకు సంబంధించిన ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు మంజూరు చేయాలని, అవసరమైన భూ కేటాయింపులు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు ఆదేశించారు. ప్రాజెక్టులు త్వరగా గ్రౌండింగ్ దశకు చేరి పరిశ్రమలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావడం మాత్రమే కాకుండా, అవి వేగంగా అమలై యువతకు ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం చంద్రబాబు తెలిపారు. పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి వేగవంతం చేయడం ద్వారా ఆర్థిక వృద్ధిని పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశానికి సీఎస్ సాయిప్రసాద్‌తో పాటు మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేశ్, టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, బీసీ జనార్దన్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎబోలా వైరస్ విజృంభణ

వాయిదా పడింది. భారత్, ఆఫ్రికన్ యూనియన్ కలిసి ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. కొత్త తేదీలను పరస్పర సంప్రదింపుల ద్వారా ఖరారు చేస్తామని తెలిపింది. ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రజారోగ్యానికి సంబంధించి విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సమస్య పరిష్కారానికి ఆఫ్రికా సీడీసీ, సంబంధిత సంస్థలకు మద్దతు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని విదేశాంగశాఖ పేర్కొంది. మరోవైపు.. ఎబోలా వైరస్ వ్యవహారంలో దిల్లీ ఎయిర్‌పోర్టు అధికారులు కీలక అడ్వైజరీ జారీ చేసిన విషయం తెలిసిందే. కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ నుంచి వచ్చే ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జ్వరం, తలనొప్పి, నీరసం, కండరాల నొప్పులు తదితర సమస్యలు కనిపిస్తే వెంటనే ఎయిర్‌పోర్టు వైద్యసిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎబోలా కారణంగా ఇప్పటివరకు 139 మంది మృతి చెందారు. దాదాపు 600 అనుమానిత కేసులను గుర్తించారు. కాంగోలో వైరస్ వ్యాప్తిని ఎదుర్కొనేందుకు తమకు మరింత సామగ్రి, సిబ్బంది అవసరమని అధికార వర్గాలు, సహాయక బృందాలు కోరాయి. మొదటి మరణం నమోదైన బునియా ప్రాంతానికి దాదాపు 20 టన్నుల సహాయ సామగ్రిని తరలించినప్పటికీ.. ఐసొలేషన్ గదుల కొరత కారణంగా వైద్యులు సాధారణ వార్డుల్లోనే ఎబోలా అనుమానిత రోగులకు చికిత్స అందిస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వాన

హైదరాబాద్/విజయవాడ,మే21 : ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ఎండల తీవ్రతతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కుంపటిని తలపిస్తున్నాయి. ఏపీ, తెలంగాణలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగాయి. అంతకంతకూ ఎండ తీవ్రత పెరిగిపోయి రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రజలు బయటకు అడుగుపెట్టాలంటేనే బాబోయ్ ఎండ అనే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఆకాశం నుంచి నిప్పుల వర్షం కురిపిస్తున్నాడా అన్నట్లుగా ఉష్ణోగ్రతలు రోజురోజుకూ రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయి. గురువారం రాష్ట్రంలో పలుచోట్ల రికార్డు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏపీలో అత్యధికంగా పిడుగురాళ్లలో 48.1, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా ముత్తారంలో 46.5, సూర్యాపేట జిల్లా మునగాలలో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మార్కాపురం జిల్లా కనిగిరిలో అత్యధికంగా 48.3 డిగ్రీలు నమోదు కాగా, కృష్ణా జిల్లా కంకిపాడులో 47.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏలూరు జిల్లా చింతలపూడిలో 47.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు, పల్నాడు జిల్లా అచ్చంపేటలో 47.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు, ఎన్టీఆర్ జిల్లా నందిగామలో 47.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు, ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలో 46.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు, బాపట్ల జిల్లా ఇంకొల్లులో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యాయి. ఏపీలోని వేటపాలెం (బాపట్ల), నందివాడ (కృష్ణా)ల్లో 47.6 డిగ్రీలు, ఎన్టీఆర్ జిల్లా తొర్రగుడిపాడు, ప్రకాశం జిల్లా అద్దంకిలో 47.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏలూరు జిల్లా అల్లిపల్లిలో 47.3 డిగ్రీలు, నందనమారెళ్ల (మార్కాపురం)లో 46.6, కూనవరం (పోలవరం)లో 46.5, కావలి (శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు)లో 46.4, తెనాలి (గుంటూరు)లో 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలోని 18 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. 20 జిల్లాల్లోని 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సోమవారం వరకు ఎండల తీవ్రత కొనసాగనుందని అధికారులు తెలిపారు. తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లిలో 46.4, మహబూబాబాద్ జిల్లా కురవిలో 46.3, ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లో 46.2, సిద్దిపేట జిల్లా అక్కన్నపేట్‌లో 46.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోని 20 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలు దాటాయి. భానుడి భగభగలతో జనం ఇంటి నుంచి కాలు బయట పెట్టడానికి భయపడుతున్నారు. ఏమైనా అత్యవసర పరిస్థితి ఎదురైనా ఎండలకు హడలిపోతున్నారు. గత వారం నుంచి ఉదయం మొదలు కొని సాయంత్రం వరకూ తీవ్రమైన ఉక్కపోతతో పాటు సెగలు కక్కే ఎండే కనిపిస్తూ ఉండటంతో సాధారణమైన పనులు చేసుకోవడానికి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. వృద్ధులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఈ ఎండలకు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. ఏసీలు ఉన్న వారు ఏసీ చాటను, ఫ్యాన్లు ఉన్నవారు ఫ్యాన్ల మాటునే సేద తీరుతూ ఊపిరి పీల్చుకుంటున్నారు. సాయంత్రం ఆరు దాటితే గానీ ఎండ తీవ్రత తగ్గకపోవడంతో ఈ ఎండల నుంచి ఎప్పుడు ఉపశమనం పొందుతామా అని ఎదురుచూస్తున్నారు ప్రజలు.

# ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

ప్రారంభించారు. వీరంతా తొలుత పుష్కరస్నానం ఆచరించి ప్రారంభించారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి తొలిసారి అంత్య పుష్కరాలు నిర్వహిస్తోంది. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా భారీ టెంట్లు, కూలర్లు సైతం ఏర్పాటు చేశారు. సరస్వతీ ఘాట్‌తోపాటు ప్రధాన ఘాట్ వద్ద స్నానాలు ఆచరించేవారు దుస్తులు మార్చుకొనేందుకు తాత్కాలిక గదులను 300కు పైగా ఏర్పాటు చేశారు. నదిలో లోతులోకి వెళ్లకుండా భద్రతా చర్యల్లో భాగంగా తాళ్లతో హద్దులు ఏర్పాటు చేశారు. జూన్ 1 వరకు ప్రతిరోజు సాయంత్రం హారతి ఉంటుంది. అంత్య పుష్కరాలకు భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రాణహిత, గోదావరి నదుల్లో అంతర్వాహిణిగా సరస్వతి నది ప్రవహిస్తున్న ప్రాంతంగా కాళేశ్వరం ప్రసిద్ధి చెందింది. దేశంలో సరస్వతి నది ఉన్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, రెండోది కాళేశ్వరంలోనే. అక్కడ కుంభమేళా నిర్వహించటం ఆనవాయితీ. కాగా, తెలంగాణలో తొలిసారి అంత్య పుష్కరాలకు సైతం ప్రాధాన్యమిచ్చి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయటం విశేషం. ఆది పుష్కరాల్లో నది స్నానం ఆచరించటం.. పితృతర్పణాలు ఇవ్వడం ఎలా ఫలితాలొస్తాయో.. అంత్య పుష్కర సమయంలోనూ ఆయా కార్యక్రమాలతో అవే ఫలితాలుంటాయని పండితులు చెబుతున్నారు.

# హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గోవధ

జరుగుతోందని రాంచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గోమాత రక్షణ కోసం శాంతియుతంగా పనిచేస్తున్న గోరక్షకులు, బీజేపీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని రాంచందర్ రావు ఆరోపించారు. గోరక్షకులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, అరెస్టు చేసిన కార్యకర్తలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ కార్యకర్తలపై విధించిన బైండోవర్ చర్యలను వెంటనే రద్దు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా రాంచందర్ రావు సూచించారు. గోవధకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ÷రిళిలీసులు పక్షపాత ధోరణిని విడిచిపెట్టి చట్టాన్ని అందరికీ సమానంగా అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విజ్ఞప్తి చేశారు. గోమాత హిందువుల జీవన విధానంలో పవిత్రమైన భాగమని, పండుగల పేరుతో గోవధ చేస్తే సహించబోమని హెచ్చరించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే శక్తులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణలో గోవధ నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన తమ కార్యకర్తలను వెంటనే విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# పర్యాటక రంగానికి 'డిజిటల్' బూస్ట్

పిలుపునిచ్చారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా 99 రోజుల కార్యాచరణను వేగవంతం చేసిన రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటక రంగానికి కొత్త ఊపునివ్వడానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు. పర్యాటక వారోత్సవాల సందర్భంగా బేగంపేట టూరిజం ఎ÷-లాజాలో నిర్వహించిన 'తెలంగాణ పర్యాటక క్రియేటర్ల సమావేశం'లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి జూపల్లి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఇన్‌ఫ్లుయెన్సర్లు ఇచ్చిన సలహాలు సూచనలు స్వీకరించి పర్యాటక రంగాన్ని మరింత మెరుగు పరుస్తామని చెప్పుతునే..

పర్యాటక ప్రమోషన్ తో పాటు ప్రజల్లో ముఖ్యంగా యువతలో సామాజిక స్పృహ కలిగించడానికి కృషి చేయాలని దిశానిర్దేశర చేశారు. పర్యాటక ప్రాంతాల ప్రోత్సాహంతో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. పర్యాటక రంగం ద్వారా వచ్చే ఆదాయాన్ని వైద్య, ఆరోగ్య, విద్యా రంగాల బలోపేతానికి, పర్యాటక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగిస్తామని చెప్పారు. 'మన ప్రాంతాలను మనమే చూడకపోతే జీవితం సంపూర్ణం కాదు' అని పేర్కొన్న ఆయన.. తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఆర్థిక స్థోమత అడ్డంకి కాదన్నారు. అనవసర ఖర్చులను తగ్గించుకుని కుటుంబంతో కలిసి పర్యాటక ప్రాంతాల్లో గడపడం వల్ల మానసిక ప్రశాంతత, ఆనందం లభిస్తాయని సూచించారు. దేశ, విదేశీ పర్యాటకులతో పాటు స్వరాష్ట్ర ప్రజలు కూడా తెలంగాణ పర్యాటక ప్రాంతాలను విస్తృతంగా

సందర్శించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పర్యాటక ప్రాంతాల్లో స్వచ్ఛత, కనీస వసతులు, ఆధునిక టెంట్ వసతి సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టామని తెలిపారు. వినియోగంలో లేని హరిత మోటళ్లు, పర్యాటక భూములను ఆదాయ వనరులుగా మార్చే దిశగా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయర్లు కేవలం పర్యాటక ప్రమోషన్‌కే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని మంత్రి జూపల్లి సూచించారు. యువత.. గంజాయికి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు, బెట్టింగ్‌కు, ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, వీటితో మానసిక రుగ్మతకు గురై బంగారు భవిష్యత్తును కొల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక, మానసిక రుగ్మతలను రూపుమాపేందుకు ఇన్ఫ్లు యెన్సర్లు తమ కంటెంట్ ద్వారా సామాజిక చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు.

## చంద్రబాబు సిఎంగా ఉండడం ఎపి దురదృష్టం

కోసం రాష్ట్ర ప్రజల వెన్ను విరుస్తున్నారు. ప్రశ్నిస్తే చంద్రబాబుకు బీపీ పెరుగుతోంది. రాష్ట్రానికి రాజధాని ఉండాలనే మావిగన్‌ను ప్రతిపాదించాం. రాష్ట్ర పరిస్థితుల దృష్ట్యా మావిగన్‌ను ప్రత్యామ్నాయంగా చూపించాం అన్నారు. అమరావతి అయితే జీరో నుంచి మొదలుపెట్టాలి. చంద్రబాబు స్కామ్‌ల కోసం ఏపీని ఇబ్బంది పెడుతున్నారు. ప్రజలకు కూడా మావిగన్‌కు మద్దతు పలికారు. అది తట్టుకోలేక చంద్రబాబు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. మంత్రులతో కూడా బూతులు మాట్లాడిస్తున్నారు. రూ.1200 కోట్లతో అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ ఉన్నా మళ్లీ అన్నీ కొత్తగా

కడతానంటున్నారు. కొత్తగా నిర్మిస్తున్న 5 బిల్డింగ్‌ల నిర్మాణం పేరుతో చంద్రబాబు దోపిడీ చూస్తే ప్రజలు నివ్వెరపోతున్నారు. భవన డిజైన్లకే రూ.401 కోట్లు. ఈ ఐదు బిల్డింగులకు అయ్యే మొత్తం ఖర్చు రూ. 10,665 కోట్లు.. అంటే ప్రస్తుతం చదరపు అడుగుకు రూ.20,427?. వాటి ఫర్నీచర్, ఇంటీరియర్ ఇంకా అదనపు ఖర్చులన్నమాట.. అంటే చదరపు అడుగుకు రూ.30 వేలు దాటుతుందన్న మాట. మళ్లీ ఇవే నిర్మాణాలకు కొత్త టెండర్లు పిలిచారు.. కానీ, పాత వాళ్లకే ఇచ్చారు. ÷వ్‌స్టార్ హోటల్స్‌కు కూడా చదరపు అడుగు రూ.4,500 లోపే!. తెలంగాణలో రూ.615 కోట్లతో కేసీఆర్ సచివాలయం కట్టారు. మన సెక్రటేరియట్‌కు మాత్రం ఇంత ఖర్చా? ఎందుకు?. కొత్త అసెంబ్లీ, కొత్త హైకోర్టు

అంటూ మళ్లీ భారీగా ఖర్చు చేయబోతున్నారు. ఇదంతా విచ్చలవిడిగా చేస్తున్న దోపిడీనే' అని తెలిపారు. ప్రతిపక్ష పార్టీగా గత రెండేళ్లుగా తాము ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశ్నిస్తున్నామని జగన్ తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్‌తో పాటు మొత్తం 143 హామీల అమలు గురించి ప్రజలు కూడా సమాధానం కోరుతున్నారని అన్నారు. పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని చంద్రబాబు నిలబెట్టుకోలేదని జగన్ విమర్శించారు. 2014-19 మధ్య కాలంలో కోవిడ్ వంటి క్లిష్ట పరిస్థితులు లేకపోయినా, 2015 ఫిబ్రవరిలో లీటర్‌కు రూ.4 చొప్పున పెట్రోలు, డీజిల్‌పై అదనపు భారం మోపారని గుర్తు చేశారు.

## మణుగూరు-రామగుండం రైల్వే లైన్ కు ఆమోదం?

మారుమూల గిరిజన ప్రాంతాలకు రైల్వే సౌకర్యం దక్కడంతో పాటు, ప్రముఖ పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకు పెద్ద ఉపశమనం లభించనుంది. మొత్తం 207.8 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న ఈ సరికొత్త రైల్వే లైన్ మంథని, భూపాలపల్లి, తాడ్వాయి, గోపాలరావుపేటలతో పాటు ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర జరిగే మేడారం మీదుగా వెళ్లనుంది. ప్రస్తుతం మణుగూరు నుండి రామగుండం వెళ్లాలంటే భద్రాచలం రోడ్ (కొత్తగూడెం), కాజీపేట మీదుగా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. కానీ, ఈ కొత్త లైన్ పూర్తయితే మణుగూరు-రామగుండం మధ్య ఏకంగా 90 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. దీనివల్ల ప్రయాణికులకు సమయం, డబ్బు భారీగా ఆదా అవుతాయి. మేడారం సమ్మక్క-సారలమ్మ

జాతరతో పాటు, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వెళ్లే భక్తులకు కనెక్టివిటీ మరింత సులభతరం కానుంది. ఈ ప్రాజెక్ట్ ముఖ్యంగా ములుగు, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని వెనుకబడిన మారుమూల గిరిజన ప్రాంతాలకు ఒక పెద్ద వరంగా మారబోతోంది. దశాబ్దాలుగా రైలు ముఖం చూడని ఎన్నో గ్రామాలకు ఈ లైన్ ద్వారా రైల్వే కనెక్టివిటీ లభిస్తుంది. కేవలం ప్రయాణికులకు మాత్రమే కాకుండా, ఈ ప్రాంతంలో లభించే బొగ్గు, ఖనిజాలు, ఎరువులు , ఇతర పారిశ్రామిక సరుకు రవాణాకు ఈ రైల్వే లైన్ అత్యంత కీలకంగా మారనుంది. దీనివల్ల సింగరేణి బొగ్గు గనుల రవాణా మరింత వేగవంతం కానుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తి చేసేందుకు రైల్వే శాఖ సరికొత్త ప్లాన్ సిద్ధం చేసింది. డీపీఆర్ తయారీ, భూసేకరణ, వివిధ ప్రభుత్వ శాఖల నుండి అనుమతులు తీసుకునే బాధ్యతలను రైల్వే శాఖ

చూసుకుంటుంది. అయితే, ప్రాజెక్ట్ నిర్మాణం , నిధుల సమీకరణ పనులను ప్రైవేట్ భాగస్వామ్య సంస్థకు అప్పగిస్తారు. దీనికోసం రైల్వే శాఖ త్వరలోనే టెండర్లను ఆహ్వానించనుంది. ఈ ప్రాజెక్ట్ టైమ్‌లైన్ ప్రకారం.. మొదటి ఏడాదిలో పూర్తిగా భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి, ఆ తర్వాత నాలుగు సంవత్సరాల్లో అంటే మొత్తం ఐదేళ్ల వ్యవధిలో ఈ కొత్త రైల్వే లైన్‌ను అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇదిలావుంటే కేంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గురువారం ఢిల్లీలో కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించారు. తెలంగాణలో రైల్వేప్రాజెక్టుల పురోగతి, కొత్త ప్రాజెక్టులు, ఎలక్ట్రిఫికేషన్ తదితర ప్రాజెక్టులపై మాట్లాడారు. ఈ సమావేశంలో తెలంగాణలోని 42 ప్రధాన రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులకు సంబంధించి వివరంగా చర్చించారు.

## కార్మికులకు ప్రభుత్వం శుభవార్త

చర్చించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు. కార్మికులను నాలుగు కేటగిరీలుగా చేశాం. అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా విభజించాం. వర్క్ జోన్లను మూడు భాగాలుగా విభజించాం. జోన్-1లో మున్సిపల్ కార్పొరేషన్స్, జోన్-2లో మున్సిపాలిటీలు, జోన్-3లో గ్రామీణ ప్రాంతాలను తీసుకుని కనీసవేతనం నిర్ణయించాం అన్నారు. అన్‌స్కిల్డ్ కేటగిరీలో కనీస వేతనాన్ని రూ.12,750 నుంచి రూ.16 వేలకు పెంచాం. సెమీ స్కిల్డ్ కేటగిరీలో రూ.13,152 నుంచి రూ.17 వేలకు.. స్కిల్డ్ కేటగిరీలో రూ.13,772 నుంచి రూ.18,500కు పెంచాం. హైలీ స్కిల్డ్ కేటగిరీలో రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచాం. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జూన్ 1, 2026 నుంచి అమలవుతుందని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారిగా కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయం ఇది. గత ప్రభుత్వం తన బాధ్యతను వదిలేసింది. మా ప్రభుత్వం బాధ్యతతో వారి ప్రయోజనం కోసం నిర్ణయం తీసుకుంది. కార్మిక నాయకుడంటే వెంకటస్వామి

గుర్తొస్తారు. ఆయన వారసుడిగా మంత్రి వివేక్ వెంకటస్వామి.. కార్మికుల సంక్షేమం కోసం మంచి నిర్ణయం తీసుకున్నారు. యువతకు నేను ఒకటే సూచన చేస్తున్నా. ఐటీ, అమెరికా అనే ఆలోచనను వీడండి. ఉద్యోగాలు రాని, ఉపాధి అవకాశాలు లేని చదువులు వ్యర్థం. సాంకేతిక నైపుణ్యంతో జర్మనీ, జపాన్, సింగపూర్ లాంటి ఇతర దేశాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహిస్తోంది. ఆ దిశగా యువత దృష్టి సారించాలని సూచించారు. ప్రజా సమస్యలను, దేశాల మధ్య యుద్ధాన్ని బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజకీయ కోణంలో చూస్తోంది. అందుకే ఎన్నికలు అయిపోగానే పెట్రోల్, డీజిల్ ధరలను రోజుకోసారి పెంచుతున్నారు. మా ప్రభుత్వం ప్రతి అంశాన్నీ దీర్ఘకాలిక దృష్టితో చూస్తుంది. అందుకే కార్మికుల కనీస వేతనం పెంపుపై నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ 80 శాతం పూర్తయింది. ఇంకా 20 శాతం మిగిలి ఉంది. ఆ ప్రక్రియ కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. బీఆర్‌ఎస్ నేతలు మానవత్వం మరిచిపోయి వ్యవహరిస్తున్నారు. రైతుల విషయంలో శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారు. రాజకీయాల కోసం మరీ ఇంత దిగజారి వ్యవహరిస్తారా?. నిజంగా రైతులపై ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. పోక్సో కేసులో బండి

భగీరథ్‌ను పోలీసులే అరెస్ట్ చేశారని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడిని అప్పగించి ఉంటే తమ ఇంట్లోనే అప్పగించి ఉండేవారు. పోక్సో కేసులో ఏదో సాధించినట్లు బీఆర్‌ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. రాజకీయాలు చేయాలనుకుంటే ఎన్నికల్లో ఓడించాలి.. అంతేకాని దిగజారి ప్రవర్తించొద్దు. కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ దొరికినా నోటీసు ఇచ్చి విచారించాం. బండి భగీరథ్ విషయంలోనూ నోటీసులు ఇచ్చి విచారణ చేస్తున్నాం. పోక్సో కేసులో పోలీసులు ప్రొసీజర్ ప్రకారమే వ్యవహరిస్తున్నారు. కేటీఆర్ ఇంకా కల్వకుంట రాజ్యాంగంలోనే ఉన్నానని అనుకుంటున్నారని అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ దిగిపోయి చాలా రోజులు అయ్యింది. పార్టీ మీటింగ్ కోసం జగిత్యాలకు వెళ్లిన కేసీఆర్.. రాష్ట్రంలో ఇంత పెద్ద సంఘటన జరిగితే ఎందుకు బయటకు రాలేదు?. కులగణన విషయంలో సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. తెలంగాణ నిర్ణయాన్ని ఉన్నత న్యాయస్థానం సమర్థించడం మాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాం. తెలంగాణలో జనగణనతో పాటు కులగణన చేసి అన్ని వివరాలు ప్రజల ముందుంచాం. 'జనగణనలో కులగణన' విషయంలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలిచింది. మోదీ ప్రభుత్వం తక్షణమే జనగణనలో కులగణన చేర్చి బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలి' అని అన్నారు.

## ఎంజెపి బ్రాండింగ్ క్రియేట్ చేయాలి

మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలు వచ్చే విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉండాలని ఆదిశగా అధ్యాపక బృందం పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువులతో పాటు ఆటలు , సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్, ఏఐ, తదితర అంశాలపై ఉన్నత స్థానాలకు ఎదిగేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలను అభినందించడంతో పాటు ఉత్తీర్ణత శాతం తక్కువగా వచ్చిన పాఠశాలల ప్రిన్సిపాల్ లను మందలించారు. వచ్చే విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు రాబట్టాలని సూచించారు. గతంలో 327 స్కూల్ లలో 301 స్కూల్ లో ప్రైవేట్ భవనాల్లో ఉన్నాయని, ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం తో గురుకులాలు అద్భుతంగా పని చేస్తున్నాయనీ తెలిపారు. గురుకుల పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, ప్రభుత్వం మెస్ ఛార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు ప్రభుత్వం మీద విశ్వాసంతో ,అధ్యాపకుల విశ్వాసంతో తమ

పిల్లలను గురుకులాలకు పంపిస్తున్నారనీ తల్లిదండ్రుల కన్నా ఎక్కువగా ఉపాధ్యాయుల తోనే పిల్లలు సమయం ఇస్తారని తమ సొంత పిల్లల మాదిరి విద్యార్థులను చూసుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు మంచైనా,చెడైనా అధ్యాపకులు దిక్సూచి అని తెలిపారు. 026-27 సంవత్సరానికి రాష్ట్రంలోని అన్ని బీసీ సంక్షేమ శాఖ గురుకులాలు మరింత సమర్థవంతంగా విజయాలు సాధించాలనీ ఆకాంక్షించారు. ఎవరిని ఇబ్బంది పెట్టి పని చేయించుకోవడం లేదనీ పూర్తి స్థాయిలో విద్యా బోధన జరగాలనీ ఆదేశించారు.ప్రైవేట్ భవనాల్లో నెల వారి అ÷-దదె కడుతున్నప్పటికీ మౌలిక సదుపాయాలు లేకపోతే కల్పించుకునే బాధ్యత ప్రిన్సిపల్ లది సూచించారు.టాయిలెట్స్, ఫ్యాన్స్,ఇతర మౌలిక సదుపాయాలు ఏం ఇబ్బందులు లేకుండా చూసుకోవాలనీ తెలిపారు.ఎంజేపీ గురుకులాలు అద్భుతంగా ఉండాలంటే అందరూ కలిసి సమిష్టి గా ఒక కుటుంబం లాగ పని చేయాలన్నారు.పిల్లల ఉజ్వల భవిష్యత్తు జ్ఞాపకులపై ఆధారపడి ఉందన్నారు. సమాజంలో ఏ విధంగా బతకాలి , డిసిప్లెన్, తల్లిదండ్రుల తో ఎలా వ్యవహరించాలి.. పెద్దలతో ఎలా మాట్లాడాలి అని విద్యార్థులకు నేర్పించాలని సూచించారు.చిన్న చిన్న కారణాలతో గురుకులాల్లో సూసైడ్ జరుగుతున్నాయని విద్యార్థుల్లో మనో

ధైర్యాన్ని కల్పించాలని వారిలో మోటివేటివ్ కల్పించాలన్నారు.జిల్లాలో ఉన్న స్కూల్స్ వారిగా సమిక్ష లు చేస్తూ వంద శాతం ఫలితాలు వచ్చిన స్కూల్స్ అభినందిస్తూ.. తక్కువ ఫలితాలు వచ్చిన స్కూల్స్ ఆత్మపరిశీలిన చేసుకోవాలనీ సూచించారు. అధ్యాపకులంతాఎంజేపీ కి బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేయాలనీ పేర్కొన్నారు.పదవ తరగతి 98.45 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల సెక్రెటరీ సైదులు తో పాటు ప్రిన్సిపల్ లను అభినందించారు.500 పైన వచ్చిన మార్కులు 9788 మంది విద్యార్థులకు వచ్చాయనీ204 ఎంజేపీ గురుకులాలు 100 శాతం ఫలితాలు సాధించాయనీ సంతోషం వ్యక్తం చేశారు.65 స్కూల్స్ వెనుకబడి ఉన్నాయనీ ఆ స్కూల్స్ ఆత్మపరిశీలిన చేసుకోవాలి ఉత్తీర్ణత తక్కువగా వస్తే మంచిది కాదనీ హెచ్చరించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 90.31 శాతం ,ఒకేషనల్ ద్వితీయ సంవత్సరంలో 97.72 శాతం , ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం లో 85.80 శాతం, ఒకేషనల్ ప్రథమ సంవత్సరంలో 95.81 శాతం పాస్ శాతం ఉందని 900 పైన మార్కులు సాధించిన విద్యార్థులు 4183 మంది విద్యార్థులు ,980 మార్కులు పైన 496 మంది విద్యార్థులు సాధించారనీ ఇంటర్మీడియట్ లో తక్కువ ఉత్తీర్ణత శాతం వచ్చిన గురుకులాలను హెచ్చరించారు.

## దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేత

అందించిన గొప్ప దార్శనికుడు అని కొనియాడారు. 'కంప్యూటర్, ఐటీ, టెలికామ్‌లను దేశానికి తీసుకువచ్చింది ఆయనే. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తెచ్చారు. రాహుల్‌గాంధీ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసింది. తెలంగాణ సమాజం సోనియాగాంధీ కుటుంబానికి ఎంతో రుణపడి ఉంది. సోనియా సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ సాకారమైంది. మహిళా రిజర్వేషన్ల అమలు బిల్లులో మోదీ సర్కార్ కుయుక్తులు పన్నింది. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు డీలిమిటేషన్‌తో లింక్ పెట్టారు. ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి.. మహిళా బిల్లును ఎన్డీఏ ప్రభుత్వం మళ్లీ

పార్లమెంట్‌లో పెట్టాలని సీఎం డిమాండ్ చేశారు. దేశంలో సాంకేతికతను తీసుకొచ్చిన గొప్ప దార్శనీకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశంలో మహిళా రిజర్వేషన్లు తీసుకొచ్చారని తెలిపారు. సరళీకృత విధానాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన గొప్ప దార్శనీకుడు రాజీవ్ అని చెప్పు కొచ్చారు. సోనియా గాంధీ సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ కల సాకారమైందని సీఎం అన్నారు. తెలంగాణకు గాంధీ కుటుంబంతో అవినాభావ సంబంధం ఉందన్నారు. అది కుటుంబ సంబంధం కంటే ఎక్కువని తెలిపారు. తెలంగాణ ఉన్నంత వరకు ప్రజలు గాంధీ కుటుంబాన్ని గుర్తు చేసుకుంటారని అన్నారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు తీసుకురావాలన్నారు. తక్షణమే ప్రత్యేక

పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేసి లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఇండియా కూటమి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందన్నారు.మహిళా రిజర్వేషన్ల ముసుగులో రాజకీయాలు చేయాలనుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎంతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు... రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు దానం నాగేందర్, అంజన్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ పర్యటన ముగించుకున్న ఢిల్లీకి ప్రధాని మోడీ

ఉట్టిపడేలా పలు కానుకలు అందజేశారు. ఇటలీ అధ్యక్షుడికి పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎంఎస్ సుబ్బలక్ష్మి పాటల సీడీలు కలిగిన మార్బుల్ ఇన్‌లే వర్క్ బాక్స్‌ను బహుమతిగా ఇచ్చారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీకి అస్సాంలో ఫేమస్ అయిన ముగా సిల్క్ శాలువాను బహుకరించారు. తెల్లని పాలరాయితో తయారుచేసిన ఈ బాక్స్‌పై లాపిస్ లాజులి, టర్కోయిస్, మాలకైట్, పగడం వంటి రాళ్లను అలంకరించారు. ఈ పె÷-టటె లోపల భారత శాస్త్రీయ

సంగీతంలోని ప్రముఖులైన పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎంఎస్ సుబ్బలక్ష్మి పాడిన పాటల సీడీలు ఉన్నాయి. ఇక, మెలోనీకి.. అస్సాంలో 'గో÷-డలెన్ సిల్క్'గా గుర్తింపుపొందిన ముగా సిల్క్ శాలువాను బహుమతిగా ఇచ్చారు. మణిపూర్‌కు చెందిన శిరుయ్ లిలీ సిల్క్ స్కార్ఫ్‌ను కూడా గిఫ్ట్‌గా ఇచ్చారు. నెదర్లాండ్స్ ప్రధాని రాబ్ జెట్టెన్‌కి చేపల ఆకృతితో ఉన్న మధుబని పెయింటింగ్‌ను బహుమతిగా ప్రధాని మోదీ అందజేశారు. ఈ మధుబని పెయింటింగ్ అత్యంత ప్రాచీనమైనది. ఈ పెయింటింగ్ భౌగోళిక గుర్తింపు పొందింది. జానపద కళను ప్రతిబింబించే ఈ

పెయింటింగ్‌లు.. భారత్, నేపాల్‌లోని మిథిలా ప్రాంతంలో ఉంటాయి. పండగలు, వివాహాలు, ఆచార వ్యవహారాలు తదితర శు భకార్యాలకు సూచికగా ఈ పెయింటింగ్స్ వేస్తారు. ఈ మధుబని పెయింటింగ్స్‌కు సంబంధించిన మూలాలు భారతీయ పురాణాలు, జానపద కథల్లో ఉన్నాయి. పువ్వులు, పక్షులు, చెట్లు, చేపల వంటి ఆకృతుల ద్వారా దేవతలు, ప్రకృతితోపాటు రోజువారీ జీవిత దృశ్యాల ఈ పెయింటింగ్స్‌లో కనిపిస్తాయి. నెదర్లాండ్స్ ప్రధానికి ఈ కానుక ఇవ్వడం ద్వారా భారతీయ సంస్కృతి, ముఖ్యంగా మిథిలా కళారూపాన్ని పరిచయం చేసినట్లు అయిందనే చర్చ సాగుతోంది.

## కొనుగోలు కేంద్రాల్లో మరణమృదంగం

మండిపడ్డారు. ధాన్యం తగలబెట్టుకుంటున్నా తండ్లాట తీర్చరా అని ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.కొనుగోలు కేంద్రాల్లో ఈ మరణ మృదంగ మేంటని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్డెక్కని రైతు లేడు.. రాస్తారోకో జరగని రహదారి లేదని అన్నారు. ఇవాళ బూతులు తిడుతున్న రైతులే.. రేపు వాతలు పెడతారని హెచ్చరించారు. కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు రైతు చేతిలోనే కౌంట్ డౌన్ మొదలైందని అన్నారు. రైతుకు రక్షణగా కేసీఆర్ అమలుచేసిన ఒక్కో పథకానికి గత రెండేన్నరేళ్లుగా పాతరేసిన మీరు మీ చేతకానితనంతో అన్నదాత వెన్నువిరిచారు.ఇవాళ మీ అరాచక పాలన ఆనవాళ్లు పరాకాష్టకు చేరాయి. అష్టకష్టాలు పడి పండించిన పంటను కొనే దిక్కులేక

రెండునెలలుగా రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆర్తనాదాలు చేస్తున్నారు. చేతకాని మీ సర్కారు నిర్వాకం వల్ల తెలంగాణ వ్యాప్తంగా ఏ మూలన చూసినా ఈరోజు రైతులు నిత్యం ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలతో హోరెత్తిస్తున్నారు. పంట అమ్ముకుందామనే ఆశతో వచ్చిన రైతులు రోజుల తరబడి పడిగాపులు పడలేక కొనుగోలు కేంద్రాల్లోనే గుండెపగిలి కుప్పకూలుతున్నా మీ సర్కారుకు చీమకుట్టినట్టు కూడా లేదు. 70 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టడంలో మీకున్న శ్రద్ధలో ఒక్క శాతం రైతులపై పెట్టి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. మీ కుర్చీని కాపాడుకోవడానికి ఢిల్లీకి మూటలు మోయడం తప్ప రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనాలన్న సోయి మాత్రం మీలో కనిపించడం లేదు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద దాదాపు పదిమంది రైతులు వడదెబ్బకు తోడు సర్కారు చేసిన ద్రోహానికి తమ నిండు ప్రాణాలు కోల్పోయారు. ధాన్యం కుప్పలు మీ అసమర్థతకు ప్రత్యక్ష సాక్ష్యాలు.

విలువైన భూములను తెగనమ్మి వేలకోట్లు దోచుకోవాలన్న ఉత్సాహం తప్ప రైతుల పంటలను కొనాలన్న ధ్యాస మీలో ఏమాత్రం కనిపించడం లేదు. వరంగల్ నుంచి ఖమ్మం దాకా అనేక జిల్లాల్లోని కొనుగోలు కేంద్రాల్లో రోజుకు కనీసం ఒక్కటంటే ఒక్క లారీ లోడ్ కూడా ఎత్తడం లేదు. చివరికి గన్నీ బ్యాగు కోసం రైతులే 50 రూపాయల చొప్పున డిపాజిట్ చేసే దుస్థితి తెచ్చినందుకు మీరు, మీ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి.అన్నదాతలు అడుగడుగునా పడిగాపులు పడుతుంటే వాటిని వదిలేసి, పర్యాటక వారోత్సవాలు నిర్వహించాలన్న మీ సర్కారుకు ప్రాధాన్యతలే కాదు, చివరికి పోయి కూడా లేదని తేలిపోయింది.కేసీఆర్ హయాంలో మూడు నెల ముందు నుంచే పంటల కొనుగోలు ప్రణాళికలను పకడ్బందీగా అమలుచేసే వారు. గన్నీ బ్యాగుల నుంచి మొదలుకుని రైతుల ఖాతాల్లో పంట డబ్బులు సకాలంలో జమ అయ్యేదాకా నిరంతర సమీక్షలతో పర్యవేక్షించేవారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## సంపాదకీయం

# రేవంత్ ఆలోచనకు తగ్గట్లుగా ఫ్యూచర్ సిటీ కదిలేనా ?

రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నరేళ్లు దాటింది. ఇక రేవంత్ రెడ్డికి ఉన్నది కేవలం రెండేళ్ల కాలం మాత్రమే. ఈ రెండేళ్లలో ఆయన అనుకున్న పనులు నెరవేరుస్తారా అన్నది అనుమానమే. ఎందుకంటే ఈ రెండున్నరేళ్లలో గట్టిగా ఒక నిర్మాణాత్మక పనికూడా చేపట్టలేదు. ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయాలేదు. ఎందుకంటే కేవలం సంక్షేమాలతో నెట్టుకు వస్తున్నారు. రేషన్ కార్డులు పెంచడం, సన్నబియ్యం ఇవ్వడం, రైతు భరోసా వేయడం వంటివన్నీ అభివృద్ధి కిందకు రావు. ఈ క్రమంలో ఆయన పెద్ద పనిని తలన పెట్టుకున్నారు. అదే ఫ్యూచర్ సిటీ. ఇప్పుడున్న హైదరాబాద్ ఇంతగా పెరగడానికి కొన్ని దశాబ్దాలు పట్టింది. మెల్లాగా ఇది అల్లుకుంటూ పోవడం వల్ల పెరిగందే తప్ప రాత్రికి రాత్రి పెరగలేదు. చంద్రబాబు సైబరాబాద్‌కు బీజం వేసినా, ఇవాళ ఓఆర్ఆర్ వరకు నగరం విస్తరించడానికి దాదాపు రెండున్నర దశాబ్దాల కాలం పట్టింది. అందువల్ల ఒక సిటీని కట్టాలంటే అనుకున్నంత ఈజీగా అమాంతంగా కట్టలేం. అమరావతి కోసం నిధులు ఉండీ చంద్రబాబు నానా తంటాలు పడుతున్నారు. మధ్యలో జగన్ మావిగన్ అంటూ కొత్త పల్లవి అందుకున్నారు. అమరావతి ఇప్పట్లో పూర్తి అయ్యేలా లేదు. పోలవరం కట్టదానికి దాదాపు 15 ఏళ్లు పట్టింది. నిధులు ఉండి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తే ప్రణాళికా బద్దంగా ముందుకు సాగవచ్చు. కానీ ఫ్యూచర్ సిటీ కోసం రూపాయి కూడా వెచ్చించడానికి లేదు. నిధుల లేమి రాష్ట్రాన్ని పట్టి పీడిస్తోంది. అక్కడ భూములు సేకరించి ఉన్నాయి కనుక ఫ్యూచర్ సిటీ కట్టేయలేం. కొన్ని కార్యాలయాలు తరలించినా, కొందరికి భూములు కేటాయించినా ఇది సాధ్యం అయ్యే పనికాదు. దీనికి తోడు కేవలం రెండంటే రెండేళ్ల కాలం మాత్రమే ఉంది. ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, నెట్ జీరో తరహాలో రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇందులో ఎలాంటి రాజీ పడొద్దని కూడా చెప్పారు. ఈ మేరకు ప్రపంచస్థాయి నగరాలను అధ్యయనం చేసి ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. ఇప్పటికే అక్కడ ఓ ఈవెంట్ నిర్వహించి, పెట్టుబడిదారులను ఆహ్వానించినా, అక్కడ ఎలాంటి మౌలిక వసతులు లేకుండా ఎలా అడుగు వేస్తారో అధికారుకలకు కూడా అర్థం కాదు. ఫ్యూచర్ సిటీలో భూ కేటాయింపులు, పరిశ్రమల ఏర్పాటు అంశాలపై ఎన్ని ఆదేశాలు జారీ చేసినా నిర్దిష్ట ప్రణాళిక మేరకు ముందుకు సాగాల్సి ఉంటుంది. ప్రజాప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టుల కోసం 500 ఎకరాలు కేటాయించాలని నిర్ణయించారు. మౌలిక సదుపాయాల నిర్మాణం తర్వాతే భూ కేటాయింపులు జరపాలన్నారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకువచ్చేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్‌ను కూడా తీసుకొద్దామని, అవసరమైతే ప్రధాని నరేంద్రమోదీని కలిసి హెల్త్ క్లస్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేద్దామన్నారు. జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమల నిర్మాణం ప్రారంభించేలా నిబంధనలు రూపొందించాలన్నారు. పెట్టుబడులను ఆకర్షించటం కోసం 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరిట ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలని, దీనికి లోగో, వెబ్‌సైట్ రూపొందిం చాలని ఆదేశించారు. పెట్టుబడులకు ముందుకొచ్చేవారికి ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను తీసుకురావాలని, గ్రూప్-1 స్థాయి అధికారులను నియమించాలన్నారు. ఇవన్నీ బాగానే ఉన్నా, అక్కడ మౌలిక వసతులు, ముఖ్యంగా రోడ్లు, నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలను పెద్ద ఎత్తున చేపట్టాల్సి ఉంటుంది. బుల్లెట్ ట్రెయిన్ ప్రాజెక్టు కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసినా, అందుకు కేంద్రం త్వరగా నిధులు విడుదల చేయాల్సి ఉంది. 1500 ఎకరాల్లో డేటా సిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఫ్యూచర్ సిటీ దేనికి ప్రాధాన్యం అన్నది కూడా ముఖ్యమే. ఇప్పటికిప్పుడు అక్కడికి వెళ్లి ఉండలేం. అక్కడ ఎలాంటి మౌలిక వసతులు లేకుండా ఎవ్వరు కూడా ఉండలేరు. ఇది ఓరకంగా చెప్పాలంటే త్రిశంకు స్వర్గాన్ని సృష్టించడమే అవుతుంది. 2029లో జరిగే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని... పదిన్నరేళ్లు సీఎంగా పనిచేసి రికార్డు సృష్టిస్తానని రేవంత్‌రెడ్డి ఇటీవలే ప్రకటించారు. బహుశా ఇదే ధీమాతో మరో పదేళ్లకు దీని గురించి ప్లాన్ వేసుకున్నారా అన్నది తెలియదు. ఒకవేళ సిఎం రేవంత్ రెడ్డిని ప్రజలు మరోమారు గెలిపించక పోతే ఫ్యూచర్ సిటీ ఫ్యూచర్ ఏంటన్నది ప్రశ్నార్థకం. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా ఎవరు సిఎం అన్నది అప్పుడే నిర్ణయిస్తారు. ఒక్క వైఎస్ విషయంలో మాత్రమే రెండో ఆలోచన లేకుండా ఆయనను సిఎం చేశారు. అధిష్ఠానం ఎవరిని నిర్ణయిస్తే వారే ముఖ్యమంత్రి అని ప్రకటించడం కాంగ్రెస్ ఆనవాయితీ. దీనికి భిన్నంగా, వచ్చే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రి అని రేవంత్‌రెడ్డి ప్రకటించుకున్నారు. ఆయన చేసిన ఈ ప్రకటన కొంతమంది కాంగ్రెస్ నాయకులకు మింగుడు పడకపోవచ్చు. అయితే తనకు తాను ఇలా ప్రకటించుకున్నా, పరిస్థితులు మన చేతుల్లో లేవు. తమిళనాడు, కేరళ, బెంగాల్ పరిస్థితులు చూశాం. వచ్చే రెండేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. కొంతమంది మంత్రులు సమాంతర వ్యవస్థలను నడుపుతున్నారన్న విమర్శ ఉంది. కాబట్టి నిర్మాణాత్మక వైఖరి అవసరం. అందుకు అనుగుణంగా కార్యాచారణ కావాలి. ప్రజల్లో ఇమేజ్ సంపాదించాలి. ఇవన్నీ చేసి, మళ్లీ అధికారంలోకి వస్తేనే ఫ్యూచర్ సిటీపై ప్రభావం ఉంటుంది. లేకుంటే ఈ రెండేళ్ల స్వల్ప కాలంలో ఇది మనుగడలోకి రావడం ముమ్మాటికీ సాధ్యం కాకపోవచ్చు.

# ఆకట్టుకున్న "శ్రీ నటరాజ గాన కళా వేదిక" సాంస్కృతిక ఉత్సవం




హైదరాబాద్ మే 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కీర్తిశేషులు కొప్పరపు సోదర కవుల అవధాన వైభవం - పరిచయ వేదిక సహకారంతో హైదరాబాద్ నగరానికి చెందిన ప్రఖ్యాత సాంస్కృతిక కళా సంస్థ "శ్రీ నటరాజ గాన కళా వేదిక" వ్యవస్థాపక అధ్యక్షుడు కార్యక్రమ నిర్వాహకుడు, 'కళాబంధు' గానగంధర్వ యస్. పి. బాలసుబ్రహ్మణ్యం అవార్డు గ్రహీత, రిటైర్డ్ డి.యం. సివిల్ సప్లయస్ కార్పొరేషన్, వ్యాఖ్యాత, ప్రముఖ సినియర్ గాయకుడు 'కొప్పరపు వెంకటరావు' నేతృత్వ నిర్వహణలో సంస్థ 89, 90 వ కళా ఉత్సవం కార్యక్రమం నేత్రపర్వంగా బాల-బాలికల నృత్యప్రదర్శనలు , కొప్పురపు సోదర కవుల వైభవం పై విశ్లేషణ చేస్తూ కవిసమ్మేళనం కార్యక్రమం అలాగే అద్భుతంగా సాగిన వర్ధమాన గాయనీ గాయకుల సినీ గీతాల సంగీత విభావరి కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది, అలరించింది. బుధవారంనాడు ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 వరకు రవీంద్రభారతి మెయిన్ హాల్, సైఫాబాద్, హైదరాబాద్ వేదికగా నిర్వహించిన ఈ మనోహర మైన కార్యక్రమంలో తెలుగు, హిందీ సినీ చిత్రగీతాలను గాయకుడు 'కొప్పరపు వెంకటరావు' అలాగే లతామంగేష్కర్ అవార్డు గ్రహీత, గాన సరస్వతి ఆర్.జ్యోతి గానం సహకారంతో, 24 మంది వర్ధమాన గాయనీ, గాయకులతో శ్రవణానందకరంగా ఆపాత మధుర గీతాలను, కొత్త సినీ గీతాలను సుమధురంగా ఆలపించి ఆహుతుల హృదయాలను దోచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంతోమంది ప్రముఖులు ఆత్మీయ అతిధులుగా,విశిష్ట అతిథులుగా పాల్గొని ఎంతోమంది వర్ధమా కళాకారులను కొప్పరపు వెంకటరావు ప్రోత్సహిస్తూ, "శ్రీ నటరాజ గాన కళా వేదిక" ద్వారా వారికి అవకాశాలను కల్పిస్తూ, గొప్ప కళాకారులుగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డిఎం, ఆధ్యాత్మిక వేత్త, సాయిబాబా టెంపుల్ నిర్వాహకుడు ప్రసాద్ రావు ప్రత్యేక అతిథిగా పాల్గొని నిస్వార్ధంగా ఎటువంటి లాభాపేక్ష లేకుండా కళామతల్లికి తన వంతు బాధ్యతగా సేవ చేస్తున్నాడని కొప్పరపు వెంకటరావు ని కొనియాడారు. ఈ సంధర్భంగా కొప్పరపు వెంకటరావు ని ప్రశంశించి ప్రసాద్ రావు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ రామానుజ సిద్ధాంత పీఠం అధ్యయన కేంద్రం ప్రారంభం



హైదరాబాద్ మే 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్ ) : పరమ హంస పరివాజాకాచార్య శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ దేవనాద జీయర్ స్వామి "శ్రీ రామానుజ సిద్ధాంత పీఠం", హైదరాబాద్ ఆవిష్కరణ సభ ప్రారంభోత్సవ కార్యక్రమం పీఠం అధ్యక్షుడు కార్యవర్గ సభ్యుడు మేనేజ్మెంట్ కమిటీ, డాక్టర్ చెన్నమనేని హనుమంతరావు నేతృత్వంలో రవీంద్రభారతి, కాన్ఫరెన్స్ హాల్, మొదటి అంతస్తు సైఫాబాద్ హైదరాబాద్ వేదికగా సోమవారం సాయంత్రం అతిథులు, పండితుల సమక్షంలో వైభవపేతంగా, ఘనంగా జరిగింది. సముద్రాల వేంకట రంగ రామానుజాచార్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరమ హంస పరివాజాకాచార్య శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ దేవనాద జీయర్ స్వామి హాజరై శుభారంభం చేశారు. విశిష్ట అతిథులుగా సాతులూరి గోపాల కృష్ణమాచార్య స్వామి, కండ్ల కుంట వేంకట నరసింహా చార్య స్వామి, ఆత్మయ అతిథిగా డాక్టర్. కే. వి రమణాచారి విచ్చేసి మాట్లాడుతూ, ఈ శ్రీ రామానుజ సిద్ధాంత పీఠం తెలుగు విశ్వవిద్యాలయానికి అను బంధ సంస్థగా ఏర్పాటు అయిందని, ఇందుకోసం డాక్టర్. చెన్నామనేని హనుమంత రావు కృషి ఎంతో చేశారన్నారు. ఈ సంస్థ ముఖ్య ఉద్దేశ్యం శ్రీ వైష్ణవ సిద్ధాంతంలో సర్టిఫికెట్ డిప్లమా, డిగ్రీ, పీజీ వంటి కోర్సును నిర్వహించ నున్నట్లు తెలిపారు. పూర్తి చేసిన వారు సర్టిఫికెట్ పొందే అవకాశం ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను త్వరలో తెలియజేస్తారని అన్నారు. పండితులందరూ కలిసి శ్రీ రామానుజ సిద్ధాంతాన్ని విశేష ప్రచారం చేయాలని అలాగే, బంధు మిత్రులకు ఈ సమాచారం గురించి తెలియ పరచ వలసిందిగా విజ్ఞప్తి చేశారు.



తలిశెట్టి రామారావు జయంతి, తెలుగు కార్టూని స్టుల దినోత్సవం సందర్భంగా రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం హస్యానందం, సత్కళాభారతి నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ కార్టూనిస్టుగా ఎంపికైన ప్రముఖ కార్టూనిస్ట్ "శ్రీధర్" ముఖ్యఅతిథి తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు కె.వి.రమణాచారి చేతుల మీదుగా అక్షజ్ఞ ఉత్తమ కార్టూనిస్ట్ పురస్కారం 2026, ప్రశంశా పత్రం అందుకున్నారు.

# ఉపాధి హామీ కూలీలందరికీ పని కల్పించాలి

**- అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్**



వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 21 (విజన్ ఆంధ్ర) : గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే ప్రతి కార్మికునికి పని పని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్య నాయక్ ఆదేశించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ఈ సంవత్సరము జూన్ వరకు పొడిగించడం జరిగిందని దీనిని గ్రామీణ ప్రాంతమంలో.సద్వినియోగం చేసుకొని పని కోరుకునే ప్రతి ఒక్కరికి పని కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. గురువారం అదరపు కలెక్టర్ తన చాంబర్లో ప్రత్యేక అధికారులతో ఉపాధి హామీ పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వివరిస్తూ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఏ పని అయినా చేయవచ్చని ప్రస్తుతము కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, మ్యాజిక్ ఇంకుడు గుంతలు, రూఫ్ టాప్ జల సంరక్షణ వంటి అనేక రకాల పనులు సృష్టించి పనులు కోరుకునే ప్రతి కార్మికుడికి పని దినాల కల్పించాలని సూచించారు. జాబ్ కార్డు ఉన్న జాబితాను గ్రూపు లో పెట్టాలని, 18 సంవత్సరాల వయస్సు నిండి పని కోరుకునే ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు జారీ చేయాలని ఆదేశించారు . ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు గ్రామీణ ఉపాధి హామీ పనులు ముగించుకొని వెళ్లిపోవచ్చని చెప్పారు. పని వేళల్లో కార్మికులకు చలువ నీడ, మంచినీరు, ఓ ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహించి కొత్తగా పనులు సృష్టించడం, పని కోరుకునే వారికి జాబ్ కార్డులు జారీ చేయడం వంటి పనులు చేపట్టాలని తెలియజేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని దినాల సంఖ్యను పెంచితే గ్రామ పంచాయతీలకు సి.సి. రోడ్లు వేసుకోడానికి మెటీరియల్ కాంపోనెంట్ పెరుగుతుందని స్పష్టం చేశారు. ఉన్న జాబ్ కార్డులో ప్రతి రోజు కనీసం 40 శాతం కార్మికులకు పని దినాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జడ్పీ సీఈవో యాదయ్య, పి డి ఆర్ డి ఓ ఉమాదేవి, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 9 కోట్ల ధాన్యం మాయం.. డీఎస్ఓపై చర్యలేవి?

**- బీసీ పొలిటికల్ జేఏసీ డిమాండ్**



వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 21 (విజన్ ఆంధ్ర) : జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో అకతవకలు, రైస్ మిల్లుల్లో ధాన్యం బస్తాల మాయంపై సివిల్ సప్లయ్ అధికారుల అవినీతి జిల్లా కలెక్టర్ గారికి కనిపించడం లేదా? అని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రశ్నించారు. గురువారం జిల్లా కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.... ధాన్యం మాయం చేసిన మిల్లులపై కేసులు నమోదు చేశారే కానీ అన్నింటికీ బాధ్యుడైన డిఎస్ఓపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో కలెక్టర్ చెప్పాలన్నారు. నవంబర్ నెలలో టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి జిల్లాలోని వారాహి, చాముండి రైస్ మిల్లులు సీజ్ చేసి కేసు నమోదు చేశారన్నారు. ఈ రెండు మిల్లులకు డిఎస్ఓ కస్టోడీయన్ గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. సరిగ్గా 6 నెలల తరువాత టాస్క్ ఫోర్స్ అధికారులు మళ్ళీ అదే మిల్లులపై తనిఖీలు జరుపగా రూ. 9 కోట్లకు పైగా ధాన్యం బస్తాలు మాయం అయినట్లు గుర్తించడం జరిగిందన్నారు. గతంలో కేసు అయినప్పటికీ రెండు మిల్లులలో ఉన్న ధాన్యాన్ని కస్టోడీయన్ గా ఉన్న డిఎస్ఓ ఎందుకు షిఫ్ట్ చేయలేదని, ఆయన అండదండలతోనే ఈ తతంగం జరిగిందని ఆరోపించారు. పైగా సీజ్ చేసిన మిల్లులో డీఎస్ఓ (కస్టోడీయన్) కు తెలియకుండా ధాన్యాన్ని తరలించడం మరియు మిల్లింగ్ చేయడం అసాధ్యం అని, దీనిపై కూడా విజిలెన్స్ అధికారులు విచారణ జరపాలన్నారు. జిల్లాలోని ఉన్నతాధికారుల అండదండలు డీఎస్ఓకు సంపూర్ణంగా ఉన్నాయని, ఉన్నతాధికారుల బంధువులకు సివిల్ సప్లయ్ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహించే వ్యక్తి ద్వారా భారీ ఎత్తున ముడుపులు అందుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. అందుకు సంబంధించిన ఆధారాలు కూడా బీసీ పొలిటికల్ జేఏసీ సేకరించడం జరిగిందని, ఉన్నతాధికారుల పరువు తీయకూడదనే సదుద్దేశంతో వారి వివరాలు బయట పెట్టడం లేదని తెలిపారు. ఇంత పెద్ద అవినీతిపరుడైన డీఎస్ఓను ఎందుకు వెనకేసుకొస్తున్నారో జిల్లా ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. తనకు అనుకూలంగా ఉన్న రైస్ మిల్లులకు ధాన్యం పంపించడం, తనకు నచ్చని మిల్లులకు ధాన్యం కేటాయించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటూ డిఎస్ఓ తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. దాదాపు నాలుగైదు కొత్త రైస్ మిల్లులకు అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. సాక్షాత్తు కేబినెట్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాలను సైతం లెక్కచేయకుండా జిల్లాలో సివిల్ సప్లయ్ అధికారులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఏకంగా సివిల్ సప్లయ్ కమిషనర్ గారు డీఎస్ఓను సరెండర్ చేయమంటే కూడా కలెక్టర్ ఎందుకు వెనకేసుకొస్తున్నాడో అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. సివిల్ సప్లయ్ అధికారి తీరు వల్ల పలు విమర్శలు వస్తున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా స్పందించి అవినీతి అధికారులపై చర్యలు తీసుకోకుంటే ఉన్నతాధికారుల తీరుపై ఢిల్లీలోని డిఓపిటిలో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, కృష్ణప్రసాద్, యశ్వంత్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు త్వరితగతిన సదరం సర్టిఫికెట్లు, యుడిఐడి కార్డులు అందించాలి

**- ప్రత్యేక క్యాంపులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్**



హన్మకొండ: 21 మే 2026 : హనుమకొండ జిల్లాలో దివ్యాంగుల కోసం ప్రభుత్వ ఎంజీఎం ఆసుపత్రి మరియు ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ప్రత్యేక సదరం యుడిఐడి క్యాంపులను గురువారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంపుల్లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, అసెస్‌మెంట్ ప్రక్రియ, అప్లోడ్ విధానం మరియు దివ్యాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. దివ్యాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అక్కడికక్కడే సదరం సర్టిఫికెట్లు జారీ చేసే విధానాన్ని స్వయంగా పర్యవేక్షించారు. దివ్యాంగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సదరం సర్టిఫికెట్లు మరియు యుడిఐడి కార్డులను త్వరితగతిన అందజేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. క్యాంపులకు వచ్చే దివ్యాంగుల కోసం త్రాగునీరు, కుర్చీలు, ప్రత్యేక కౌంటర్లు తదితర మౌలిక సదుపాయాలు సమృద్ధిగా కల్పించాలని సూచించారు. సదరం సర్టిఫికెట్ ప్రక్రియ పూర్తయిన అనంతరం యుడిఐడి కార్డులను లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా స్పీడ్ పోస్టు ద్వారా చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. దివ్యాంగులకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా, వేగవంతంగా అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ మేన శ్రీనివాస్, ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భరత్ కుమార్, ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ చంద్ర రెడ్డి, డీపీఎం (పెన్షన్స్) శ్రీనివాస స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' జిల్లా స్థాయి కార్యక్రమం..



సూర్యాపేట మే 21:(విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజులు "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"లో భాగంగా శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రకటనలో తెలిపారు. స్థానిక రవిమహల్ ఫంక్షన్ హాల్ వేదికగా ఉదయం 10 గంటల నుండి ఈ కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మరియు ఎస్సీ ,ఎస్టీ మైనార్టీ,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొననున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా కొత్త పథకాలపై సమగ్ర విశ్లేషణ, వివిధ శాఖల అధికారులు తమ పరిధిలోని సాధించిన విజయాలు, రాబోయే కొత్త పథకాలపై వివరాలను వెల్లడిస్తారన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ, గృహ నిర్మాణ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, రెవెన్యూ , విద్యా, విద్యుత్, పౌరసరఫరాల శాఖలపై సమీక్షి సమావేశంలో అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## వరంగల్ టెక్స్ టైల్ పార్క్ రాజీవ్ గాంధీ టౌన్‌షిప్‌లో రూ. 60 లక్షలతో పార్కు, విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

**- శంకుస్థాపన చేసిన హనుమకొండ డీసీసీ అధ్యక్షులు, పరకాల శాసనసభ్యులు.**



గీసుగొండ / వరంగల్ జిల్లా ప్రతినిధి మే 21 ( విజన్ ఆంధ్ర ): గీసుగొండ మండలంలోని టెక్స్‌టైల్ పార్క్ పరిధిలో గల రాజీవ్ గాంధీ టౌన్‌షిప్‌లో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కూడా ) నిధులు రూ. 60 లక్షలతో నిర్మించనున్న రాజీవ్ గాంధీ విగ్రహం మరియు నూతన పార్కు అభివృద్ధి పనులకు గురువారం ఘనంగా శంకుస్థాపన నిర్వహించారు. హనుమకొండ డీసీసీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మరియు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఈ మహోత్సవంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య , వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి , వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి. వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు అయ్యూబ్ అలీ , మాజీ మేయర్ గుండు సుధారాణి , వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు కుడా అధికారి (పి.ఓ) అజిత్ రెడ్డి కూడా హాజరయ్యారు. టౌన్‌షిప్ పరిసర ప్రాంతాల ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం, మెరుగైన వసతులు కల్పించేలా ఈ పార్కును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనున్నట్లు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# హనుమకొండలోని పెట్రోల్ పంప్, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వద్ద మిస్ట్ బస్టాప్ ల ఏర్పాటు

## *ప్రారంభించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి*



హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 21 ( విజన్ ఆంధ్ర ): ప్రజలకు మండు వేసవి బారీ నుండి ఉపశమనం కల్పించే విధంగా హనుమకొండ నగరంలో రెండు మిస్ట్ బస్టాప్ లను ఏర్పాటు చేయగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి గురువారం ప్రారంభించారు. రాష్ట్రంలో మరెక్కడా లేనివిధంగా ప్రప్రథమంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో హనుమకొండ లోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ప్రధాన గేట్ పక్కన, పెట్రోల్ పంప్ పబ్లిక్ గార్డెన్ దగ్గర మిస్ట్ బస్టాప్ లను ఎమ్మెల్యే, కలెక్టర్ లు లాంఛనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రారంభించిన అనంతరం బస్టాప్ లలో ఎమ్మెల్యే, కలెక్టర్, ప్రజలతో కలిసి కూర్చున్నారు. మిస్ట్ బస్టాప్ లలో మండు వేసవిలోనూ ప్రజల సౌకర్యార్థం చల్లగా ఉండేలా తీర్చిదిద్దారు. అందంగా తయారు చేసిన మిస్ట్ బస్టాప్ లలో ప్రజలు ఎండ వేడిమి నుండి ఉపశమనం పొందేలా పై కప్పు నుండి సన్నటి నీటి తుంపరలు చల్లగా ఉంచుతాయి. వేసవి దృష్ట్యా వడగాలులు వీస్తుండగా వాటి నుండి రక్షణగా ఈ మిస్ట్ బస్టాప్ లలో చల్లధనానికి కేరాఫ్ గా నిలుస్తున్నాయి. మిస్ట్ బస్టాప్ లలో పైన ఉన్న వెదురు తడకలపై నుండి ప్రత్యేకంగా మోటార్ల ద్వారా పైపుల ద్వారా చిన్నచిన్న నీటి తుంపరలు పడుతుంటాయి. దీంతో బస్టాప్ లో ఉన్న ప్రజలకు శీతల వాతావరణం ఏర్పడుతుంది. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నగరానికి వివిధ అవసరాల నిమిత్తం ప్రజలు ఎక్కువ సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారని, బస్సులలో వెళ్లేందుకు వేచి చూస్తుంటారని ప్రజల ఆరోగ్యం, భద్రత, ప్రయాణ సౌకర్యం దృష్టిలో ఉంచుకుని మిస్ట్ బస్టాప్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకు మిస్ట్ బస్టాప్ లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. మిస్ట్ బస్టాప్ లలో చల్లని వాతావరణం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ఎండవేడిమి నుండి ప్రజలకు ఉపశమనం కోసం మిస్ట్ బస్టాప్ లను జీడబ్ల్యూఎంసీ నిధులతో రెండింటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న పలువురు యువకులు, మహిళలు మాట్లాడుతూ వేసవిలో ఎండలు మండుతున్నాయని, ఎండ వేడిమి నుండి ఉపశమనం కల్పిస్తూ చల్లగా ఉండేవిధంగా కొత్తగా బస్టాప్ లను తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ. అజీజ్ ఖాన్, జీడబ్ల్యూఎంసీ ఈఈ రవికుమార్, హార్టికల్చర్ ఆఫీసర్ రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దేశ సమగ్రత కోసం తన ప్రాణాలను అర్పించిన మహానేత రాజీవ్ గాంధీ..



సూర్యాపేట మే 21:(విజన్ ఆంధ్ర) : దేశ సమగ్రత కోసం తన ప్రాణాలను అర్పించిన మహానేత రాజీవ్ గాంధీ అని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్ర ఈనాడు ఆఫీస్ వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేసి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. దేశాన్ని విభజించేందుకు తీవ్రవాద శక్తులు కుట్రలు పన్నిన సమయంలో కూడా దేశ ఏకత్వం కోసం రాజీవ్ గాంధీ పోరాడారని కొనియాడారు.ఇందిర గాంధీ త్యాగస్ఫూర్తిని కొనసాగిస్తూ యువ నాయకుడిగా రాజకీయాల్లోకి వచ్చిన రాజీవ్ గాంధీ, దేశ అభివృద్ధికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు. దళితులు, బలహీన వర్గాల రక్షణ కోసం 1989లో అట్రాసిటీస్ చట్టాన్ని తీసుకువచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. యువతకు ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు రాజీవ్ గాంధీ తీసుకున్నారని పేర్కొన్నారు. దేశానికి కేవలం ఐదు సంవత్సరాలు ప్రధానమంత్రిగా ఉన్నప్పటికీ, యాభై సంవత్సరాల అభివృద్ధికి అవసరమైన రోడ్ మ్యాప్‌ను రాజీవ్ గాంధీ రూపొందించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా బలంగా నిలబడటానికి గాంధీ కుటుంబ త్యాగాలే కారణమని తెలిపారు.ప్రస్తుతం దేశంలో విద్వేష రాజకీయాలు పెరుగుతున్నాయని, వాటిని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని నాయకులు పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో ఓట్ల తొలగింపుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ, బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఎస్సీ సెల్ పరిశీలకులు మందుల సూర్య కిరణ్, జిల్లా అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజద్, పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మీ, రవి బాబు, తండు శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ యూత్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, కొనతం రాజేష్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, సంద్రపటి విజయ్ కుమార్, నాయకులు బాలు గౌడ్, మన్నెం మల్లేష్, చెంచల నిఖిల్ నాయుడు, రావుల రాంబాబు, భూక్య మహేష్, మద్దేబోయిన శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి, ఘన నివాళులు



కామారెడ్డి బ్యూరో మే 21 (విజన్ఆంధ్ర) : భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం పట్టణంలోని నిజాంసాగర్ చౌరస్తా వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ యువతకు సాంకేతిక అభివృద్ధి, ఆధునిక భారత నిర్మాణానికి మార్గదర్శకుడిగా నిలిచారని కొనియాడారు. దేశ అభివృద్ధి, సమాచార విప్లవం, యువత సాధికారత కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.నివాళుల కార్యక్రమం అనంతరం సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆ సుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు అన్నదానం చేయడంతో పాటు పాలు, పండ్లు పంపిణీ చేసి మానవతా దృక్పథాన్ని చాటిచెప్పారు.రోగుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమం లో జిల్లా డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఐరేనీ సందీప్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప శ్రీనివాస్ ఉమారాణి. ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు, బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, పండ్ల రాజు, గుడుగుల శ్రీనివాస్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, కారంగుల అశోక్ రెడ్డి, కౌన్సిలర్లు, అంజద్, మాజీద్ , లడ్డు, బబ్లు, అన్వర్ అహ్మద్, సిద్ధఖ్, కాళ్ల గణేష్, మోతిలాల్, గోనె శ్రీనివాస్, చాట్ల రాజేశ్వర్, భూమని బాలరాజ్, కళ్లెం సత్యం, యూనిస్, వాజిద్, గడ్డమీది మహేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొని రాజీవ్ గాంధీ కి ఘనంగా నివాళులర్పించారు.

# జన నేత కామ్రేడ్ జన్ను సార్ ఆశయ స్ఫూర్తితో ఉద్యమాలను నిర్మిస్తాం



సూర్యాపేట మే 21:(విజన్ ఆంధ్ర) : కామ్రేడ్ జన్ను సార్ ఆశయ స్ఫూర్తితో ఉద్యమాలను నిర్మిస్తామని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ అన్నారు. కామ్రేడ్ జలగం జనార్దన్(జెన్ను) ఐదో వర్ధంతి సందర్భంగా గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం రోడ్ లోని కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నగర్ లో కామ్రేడ్ జన్ను సార్ విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యపేట డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి రేణుక అధ్యక్షతన సభ నిర్వహించారు .సభ ప్రారంభానికి ముందు అమరవీరులకు నివాళులు అర్పిస్తూ ఒక నిమిషం మౌనం పాటించారు.ఈ సందర్భంగా కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన కామ్రేడ్ జన్ను సార్( జలగం జనార్ధన్) పేదల కష్టాలను అనుభవించిన వ్యక్తిగా, పేద ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాటమే ఏకైక మార్గమని నమ్మి, ఉమ్మడి నల్లగొండ జిల్లాలలో ఉద్యమాలు నిర్వహించటానికి నిరంతరం కృషి చేసినాడని కొనియాడినారు. అడుగడుగునా శత్రునిర్బంధం గుండాల దాడులను ప్రతిఘటిస్తూ, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విప్లవోద్యమం నిర్మించడంలో ఆయన కృషి ఎనలేనిది అని కొని ఆడినారు. ఆయన భౌతికంగా మనకు దూరమై ఐదు సంవత్సరాలు గడిచినా,ఆయన ఆశయాలు మన ముందు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ కారింగుల వెంకన్న,పిడిఎస్యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్ కుమార్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ పేర్ల నాగయ్య, టియుసిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, పివైఎల్ జిల్లా అధ్యక్షుడు వాస కరుణాకర్, పార్టీ పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్,పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ, సహాయ కార్యదర్శి సంతోషిమాత, పిఓడబ్ల్యు జిల్లా కమిటీ సభ్యులు ఐతరాజు పద్మ, కల్పన, లక్ష్మీ, పార్టీ నాయకులు కొరివి పాపయ్య, చిత్తలూరి లింగయ్య, నవీన్ రెడ్డి,అంజయ్య, మోహన్, పిచ్చి రెడ్డి,శివ, జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె జీవన ప్రతిఫలమే జానపదం

**- జానపద కళలు జాతి ఆత్మ**

**- జానపదల ప్రాధాన్యం పాఠశాల స్థాయిలో ప్రవేశపెట్టి బోధించాలి**

**- తరాల శివచరణ్ నాయుడు రచయిత**



విజన్ ఆంధ్ర(21) హైదరాబాద్ : తెలంగాణ జనపదం కేవలం కళ కాదు. అది తెలంగాణ మట్టి జ్ఞాపకం జాతి గౌరవం, డప్పు చప్పుడు నుంచి గిరిజన గీతాల వరకూ ప్రతి స్వరం తెలంగాణ ఆత్మను పలుకుతోంది, అంతరించి పోతున్న జానపద కళలను కాపాడాలంటే పాఠశాలస్థాయి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతో ఉంది, కళాకారులు, సాంస్కృతిక వేత్తలు కూడా అభిప్రాయ పడుతున్నారు, ఆధునిక వినోదాల ప్రభావంతో ప్రస్తుత తరం పిల్లలు సంప్రదాయ కళల నుంచి దూర మవుతున్న నేపథ్యంలో, తమ మట్టి సువాసనను మోసుకొచ్చే జానపద కళలను పాఠ్యాంశాల్లో భాగం చేయాలని, తెలంగాణ సంస్కృతికి ప్రతీకలైన ఒగ్గు కథ, డప్పునృత్యం, బుర్రకథ, కోలాటం, బతుకమ్మ పాటలు వంటి కళారూపాలు గ్రామీణ జీవన విధానం, ప్రజ భావోద్వేగాలు, సంప్ర దాయాలకు అద్దం పడుతు వస్తున్నాయి, ఒకప్పుడు పల్లె వీధుల్లో ప్రతి ధ్వనించిన జానపద స్వరాలు, ఇప్పుడు క్రమంగా మసకబారుతు అర్థం లేని సాహిత్యాలతో పెడదోవ పడుతున్నాయని జానపద ప్రియులు వాపోతున్నారు, పాఠశాలల్లో వారానికి ఒక్క రోజన్నా జానపద కళలకు కేటాయించి, స్థానిక కళా కారులతో శిక్షణా కార్య క్రమాలు నిర్వహిస్తే విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతు, దీని ద్వారా గ్రామీణ కళా కారులకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని సాంస్కృతిక వేత్తలు చెబుతున్నారు, ఇటీవల నిర్వహించిన పలు సాంస్కృతిక ఉత్సవాల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం, ఆశాజనక పరిణామమని కళాభిమానులు పేర్కొన్నారు, ప్రభుత్వం జానపద కళాకారులకు మరింత ప్రోత్సాహం అందించి, గ్రామీణ కళలను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, జానపద కళలు కేవలం వినోద సాధనాలు మాత్రమే కాకుండా, మన సంస్కృతి సంప్రదాయాలు, పల్లె జీవన తత్వానికి ప్రతి బింబమని పెద్దలు గుర్తు చేస్తున్నారు, డప్పు చప్పుడులో తెలంగాణ గుండె చప్పుడు, జానపద స్వరాల్లో పల్లె ఆత్మ ప్రతిధ్వని, అన్యాయాన్ని ప్రశ్నించాలన్నా, కష్టంలో ఉత్సాహం నింపాలన్నా, పండుగలో ఊరంతా ఒక్క లయలో కదలాలన్నా జానపదం తప్ప నిసరిగా వినిపించాల్సిందే, జానపదం అంటే జన పదం, ప్రజల నోట పుట్టి, ప్రజల గుండెల్లో బతికే జీవగీతం.

# వనపర్తిలో భరోసా కేంద్రం, జిమ్ సెంటర్ ప్రారంభం

**- పోక్సో బాధితులకు ఒకేచోట అన్ని సేవలు అందించడమే భరోసా ముఖ్య ఉద్దేశం**

**- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి**

**- ప్రతి ఒక్కరూ శారీరక దారుఢ్యం, ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి**

**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**- తెలంగాణ భరోసా కేంద్రాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం**

**- జోగులాంబ గద్వాల జోన్ డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్**



వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 21 (విజన్ ఆంధ్ర) : పోక్సో (గూజూూ) కేసుల బాధితులకు తదుపరి మానసిక క్షోభ కలగకుండా, వారి గోప్యతను కాపాడుతూ తగిన భద్రతను కల్పిస్తూ భరోసా కేంద్రాలు అండగా నిలుస్తున్నాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో డీఎస్పీ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన "భరోసా సెంటర్" మరియు ఏఆర్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నా రెడ్డి, తూడి మేఘా రెడ్డి, ఎల్ ఎస్ చాహన్ ముఖ్య అతిథులుగా హాజరై భరోసా కేంద్రం మరియు జిమ్ సెంటర్‌ను ప్రారంభించారు. వీరితోపాటు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, అదనపు ఎస్పీ రాజేష్, ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, మీనా తదితరులు పాల్గొన్నారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ, మహిళలకు భరోసా కల్పించడమే భరోసా కేంద్రాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. హింస, వేధింపులు మరియు లైంగిక దాడులకు గురైన మహిళలు, పిల్లలకు తక్షణ సహాయం, రక్షణ అందించేందుకు తెలంగాణ పోలీస్ విభాగ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 'భరోసా కేంద్రాలు' అద్భుతమైన ఫలితాలను ఇస్తున్నాయన్నారు. బాధితులకు ఒకే చోట అన్ని రకాల సేవలను అందించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా వీటిని విస్తరిస్తున్నట్లు తెలిపారు. మద్యం సేవించడం వల్లే అనేక వేధింపులు, సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొంటూ, ప్రజలు తమ అలవాట్లను మార్చుకుని మద్యం సేవనాన్ని తగ్గించాలని సూచించారు. "హెల్త్ ఈజ్ వెల్త్" అని పేర్కొంటూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని కోరారు. పాత భవనాలను పునరుద్ధరించి వినియోగించడం కూడా మంచి అలవాటని తెలిపారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక క్రీడా వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న క్రీడా కార్యక్రమాలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే శారీరక దారుఢ్యం ఎంతో అవసరమని తెలిపారు. నల్లచెరువు మినీ ట్యాంక్‌బండ్ వద్ద రెండు జిమ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ మాట్లాడుతూ, పోక్సో కేసుల బాధితులకు ఒకే చోట న్యాయ సహాయం, మానసిక భరోసా కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం 2018లో భరోసా కేంద్రాలను ప్రారంభించిందన్నారు. ఈ విధానం ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. బాధితుల వివరాలను గోప్యంగా ఉంచుతూ వారికి అవసరమైన సహాయం అందించడం భరోసా కేంద్రాల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ సహకారంతో ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరూ శారీరక దారుఢ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, పోలీసులు మరియు యువత జిమ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ఒకే వాతావరణంలో వైద్యం, చట్టపరమైన సహాయం, మానసిక కౌన్సెలింగ్ మరియు పునరావాసం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ పోక్సో మరియు రేప్ కేసుల బాధితులకు తదుపరి మానసిక క్షోభ కలగకుండా, వారి గోప్యతను కాపాడుతూ తగిన భద్రతను భరోసా కేంద్రాలు చేకూరుస్తున్నాయన్నారు. తెలంగాణ పోలీస్ మహిళా భద్రత విభాగం ఐజి చారు సిన్హా నేతృత్వంలో రాష్ట్రంలో మహిళా భద్రతకు అత్యధిక ప్రాధాన్యత పోలీసు శాఖ కల్పిస్తుందని తెలిపారు. అదేవిధంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక క్రీడా మరియు యువజన వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్‌లో పోలీస్ జట్టు విజేతగా నిలవగా, ఉపాధ్యాయుల జట్టు రన్నరప్‌గా నిలిచింది. అనంతరం పోలీసు సిబ్బందికి నూతన క్యాప్స్‌ను పంపిణీ చేశారు. డీఎస్పీలు బాలాజీ నాయక్, గిరి ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి ఇతర అధికారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హుషారుగా 'ప్రజా పాలన' క్రీడావారోత్సవాలు

**- జిల్లా ఎస్పీ కార్యాలయ మైదానంలో హోరాహోరీగా క్రికెట్ టోర్నమెంట్**

**- పోటాపోటీగా తలపడిన పోలీసు, ఉపాధ్యాయుల జట్లు**





వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 21 (విజన్ ఆంధ్ర) : క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందిస్తాయని, యువత క్రీడలను అలవాటు చేసుకోవాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న క్రీడా వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయ మైదానంలో గురువారం క్రికెట్ టోర్నమెంట్‌ను ఉత్సాహ భరితంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో పోలీసు, రెవెన్యూ, ప్రెస్ మీడియా, ఉపాధ్యాయుల జట్లు పాల్గొన్నాయి.హుషారుగా సాగిన ఈ పోటీల్లో పోలీసు జట్టు విజేతగా నిలవగా, ఉపాధ్యాయుల జట్టు రన్నరప్‌గా నిలిచింది. రెవెన్యూ జట్టు తరఫున కలెక్టర్ ఆదర్శ్ సురభి స్వయంగా ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు . అదనపు ఎస్పీ రాజేష్ మీనా పోలీసు జట్టుకు నాయకత్వం వహించి అర్ధశతకం సాధించారు. జిల్లా ఎస్పీ సునీత రెడ్డి మ్యాచ్‌ను వీక్షించి క్రీడాకారులను అభినందించారు. టోర్నమెంట్ విజేతలు మరియు రన్నరప్ జట్లకు తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి, ఎల్ ఎస్ చౌహన్, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ సునీతారెడ్డి చేతుల మీదుగా ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందిస్తాయని, యువత క్రీడలను అలవాటు చేసుకోవాలని సూచించారు. వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని, మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా క్రీడలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. శారీరక దారుఢ్యం క్రీడల ద్వారానే సాధ్యమని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక క్రీడా వారోత్సవాల్లో భాగంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. డిఐజి ఎల్ ఎస్ చౌహన్ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని, క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలిపారు. ఏ ఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, రెవెన్యూ, పోలీస్, ప్రెస్ మీడియా, విద్యాశాఖ అధికారులు, జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి సుధీర్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లాలో శ్రీ శ్రీ శ్రీ నిత్యనిర్మాలానందుకు" సిద్ధాంత మార్తాండ" బిరుదుతో ఘన సన్మానం.



ములుగు మే 21;విజన్ ఆంధ్ర ప్రతినిధి : 20-05-2026 ఈ నెల బుధవారం 25 మే రోజున కడప జిల్లా. కోవెలకుంట్ల రోడ్డు జమ్మలమడుగు గ్రామంలోని శ్రీ రంగనాథ స్వామి కళ్యాణ మండపంలో అఖిల భారతీయ బ్రాహ్మణ మహా సంఘం ఆంధ్ర ప్రదేశ్ నందు శ్రీ గురు పురస్కారమ్ పంచాంగ గణిత సదస్సు అఖిల భారతీయ బ్రాహ్మణ వేద విద్వత్సభ పండగల నిర్ణయం లో భాగంగా తెలంగాణ కు చెందిన ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్ర వాస్తవ్యులైన 401 సంవత్సరాల పంచాంగ కర్త డా,, శ్రీశ్రీశ్రీ నిత్య నిర్మలానంద యాత్ర యోగేశ్వర స్వామి సిద్ధాంతి ని "సిద్ధాన్త మార్తాండ " అనే బిరుదునిచ్చి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి సంస్కృత విద్యాపీఠం కులపతి కృష్ణమూర్తి ,అఖిలభారత బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఇంద్రకంటే ప్రసాద్ శర్మ సిద్ధాంతి,నిట్టల శివరామకృష్ణ సిద్ధాంతి, మరింగంటి వేంకట తిరుముడిశై అళ్వార్ , బ్రహ్మశ్రీ ఆసుంది హనుమాన్ శాస్త్రి, అఖిలభారత బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని బ్రహ్మశ్రీ నడింపల్లి నాగప్రకాష్ శర్మ , అఖిలభారత బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కోశాధికారి తదితర పండితులు అధిక సంఖ్యలో సిద్ధాంతులు, సాహితీపరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధాంతి ప్రథమ, ద్వితీయ, తృతీయ కుమారులకు "పాంచరాత్ర ఆగమ" "జ్యోతిష రత్న" "గానమాధుర్య" బిరుదులను అంకితం చేసి ఘనంగా సత్కరించారు అనంతరం సిద్ధాంత సాహితీపరులు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ నిత్య నిర్మలానంద యాత్ర యోగేశ్వర స్వామి సేవల తో వారి కుమారుల పాండిత్యాన్ని గుర్తించి భవిష్యత్తులో మరిన్ని బిరుదులు పొందుతారని దీవించారు.

# ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణకు రాజకీయ పార్టీలు సహకరించాలి...

**- అదనపు కలెక్టర్ ఎం డెవిడ్ ..**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి మే–21 విజన్ ఆంధ్ర.. జిల్లాలో వచ్చే నెల 25 నుండి ప్రారంబమయ్యే ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియను విజయవంతం చేపట్టేందుకు రాజకీయ పార్టీలు సహకారం అందించి భూత్ లెవల్ ఏజెంట్ల జాభితను అందించాలని అదనపు కలెక్టర్ ఎం డెవిడ్ అన్నారు, గురువారం సమీకృత కల్లెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతి నిదులతో నిర్వహించిన సమావేశానికి అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్బగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ జూన్ 25 నుండి జూలై 24 వరకు ఉంటుందని భూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటరు పారం పంపిణి చేసి తిరిగి సేకరిస్తారని ఈ పక్రియలో భూత్ స్థాయి ఎజెంట్లు భూత్ స్థాయి అధికారులకు సహకారం అందించాన్నారు జూన్ 15 నుండి 24 వరకు భూత్ స్థాయి అధికారులకు ఈ పక్రియపై శిక్షణ యివ్వడం జరుగుతుందని తెలిపారు ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు ఈ కార్యక్రమములో ఎన్నికల విభాగం పర్య వేక్షకులు జమిల్ ,నాయబ్ తహశిల్దార్ శ్యాంలాల్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా పాపిరెడ్డి జన్మదిన వేడుకలు..




సూర్యాపేట మే 21:(విజన్ ఆంధ్ర) : పిన్నాయి పాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శి, చింతరెడ్డి పాపిరెడ్డి జన్మదిన వేడుకలను గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం రక్ష హాస్పిటల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాపిరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ చింతరెడ్డి పాపిరెడ్డి అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ ఆలీ,కౌన్సిలర్స్ కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, శ్రీ దండు మైసమ్మ దేవాలయ చైర్మన్ తంగేళ్ల కర్ణాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, రావుల రాంబాబు, యమ ప్రభాకర్, పి మధుకర్, మల్లయ్య, డాక్టర్ యశ్వంత్ కుమార్, డాక్టర్ రమేష్ నాయక్, ప్రదీప్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎస్సీ సెల్ లో సంస్థాగత సందడి..



సూర్యాపేట మే 21:(విజన్ ఆంధ్ర) : కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు తప్పకుండా అవకాశాలు కల్పిస్తామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ సంస్థాగత నిర్మాణ సమీక్ష సమావేశాన్ని ఉమ్మడి నల్గొండ జిల్లా ఎస్సీ సెల్ పరిశీలకులు మందుల సూర్య కిరణ్ తో కలిసి ఆయన దరఖాస్తుల స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం గ్రామ స్థాయి నుంచి నిజాయితీగా పనిచేసే కార్యకర్తలను గుర్తించి వారికి తగిన అవకాశాలు కల్పించడం పార్టీ లక్ష్యమని తెలిపారు. ఎస్సీ డిపార్ట్మెంట్‌ను గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో మరింత బలోపేతం చేయడానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు.పార్టీలో పారదర్శక విధానంలో దరఖాస్తులను స్వీకరించి అర్హులైన వారికి బాధ్యతలు అప్పగిస్తామని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల కార్యకర్తలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు ,పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, డిసిసి కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు అమరారపు శ్రీనివాస్, చింతమల్ల రమేష్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పిడమర్తి నాగరాజు (డిఆర్), జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ సెల్ ప్రతినిధులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 'ఇంటర్‌ఫేజ్-26' ప్రారంభించిన కేఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్



హైదరాబాద్, మే 21 (విజన్ ఆంధ్ర) : కేఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ హైదరాబాద్ తమ ప్రతిష్ఠాత్మక సమ్మర్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ 'ఇంటర్‌ఫేజ్ 2026' (6 క్రెడిట్స్)ను ప్రారంభించినట్లు కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మణ్ హవిష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొండాపూర్ కేఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ డీన్ ఆనంద్ బెతపూడి తోకలసి ఆయన మాట్లాడుతూ పరిశ్రమలు–విద్యాసంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడంతో పాటు విద్యార్థుల్లో కెరీర్‌కు అవసరమైన సిద్ధతను పెంపొందించే లక్ష్యంతో ఈ అనుభవాధారిత అభ్యాస కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖ సంస్థల్లో ఇంటర్న్‌షిప్‌ల ద్వారా విద్యార్థులకు క్రమబద్ధమైన పరిశ్రమల అనుభవం, వ్యాపార సంబంధిత ప్రాయోగిక అవగాహన, వృత్తి నైపుణ్యాలను అందించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

# స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం

చిత్తూరు మే 21:(విజన్ ఆంధ్ర) : శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి , కుటుంబ సభ్యులతో స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి దేవస్థానం అతిథి గృహం వద్ద ముందుగా స్వాగతం పలికిన స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ , చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ , , శ్రీయుత జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ , పూల మొక్క అందజేసి స్వాగతం పలకడం జరిగింది, వీరికి పూర్ణకుంభ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు



శేషవస్త్రం స్వామివారి జ్ఞాపికను అందజేసిన దేవస్థానం చైర్మన్ మణి నాయుడు , ఈ.వో పెంచల కిషోర్ , తరువాత వినాయక సదన్ వసుతి సముదాయం 2వ, 3వ, అంతస్తుల నూతన వసతి సముదాయాన్ని ప్రారంభించడం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో తిరుపతి దేవదాయశాఖ ఆర్.జె.సి చంద్రశేఖర్ ఆజాద్ , కర్నూల్ డి.సి గురు ప్రసాద్, చిత్తూరు ఏ.సి చిట్టెమ్మ, తిరుపతి ఏ.సి రామకృష్ణ, బోర్డు సభ్యులు నాగరాజు నాయుడు, చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సతీష్, నరేష్, శివ ప్రసాద్, చంద్రకళ, సంధ్యారాణి, దేవస్థానం ఏఈఓ లు ఎస్వి కృష్ణారెడ్డి, ధనపాల్, ధనంజయ, హరిమాధవరెడ్డి, ప్రసాద్, సూపర్డెంట్లు, జడ్పిటిసి సుచిత్ర, సీ.ఐ శ్రీధర్ నాయుడు, కాణిపాకం ఎస్.ఐ, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమంతో పాటు అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**- మంత్రి పొంగులేటి శ్**

**- తెల్దారుపల్లిలో 9 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు**

ఖమ్మం జిల్లా బ్యూరో, మే 21(విజన్ ఆంధ్ర): ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ 14వ వార్డు పరిధిలోని తెల్దారుపల్లి నుంచి ఖమ్మం- కోదాడ రోడ్డు వరకు వయా రాముడు చెరువు మార్గంలో 4 కోట్ల 2 లక్షల వ్యయంతో చేపట్టనున్న 3.6 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ముందుకు సాగుతోందన్నారు. తెల్దారుపల్లి ప్రాంతంలో ఇప్పటివరకు సుమారు 9 కోట్లతో వివిధ



అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసినట్లు తెలిపారు. 4 కోట్ల 2 లక్షల వ్యయంతో 3.6 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులకు నేడు శ్రీకారం చుట్టినట్లు మంత్రి తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణంతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గురుకులాల్లో డైట్ ఛార్జీలను 40 శాతం పెంచడంతో పాటు కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు తెలిపారు. యువతకు 72 వేల ఉద్యోగాలు కల్పించామని, రైతులకు 2 లక్షల వరకు



రుణమాఫీ అమలు చేశామని మంత్రి పేర్కొన్నారు. సన్న ధాన్యానికి 500 రూపాయలు బోనస్ అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర కేబినెట్ సమావేశంలో కొత్త ఆసరా పెన్షన్లపై నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి వెల్లడించారు. అనంతరం లబ్ధిదారులకు ఇంటి స్థలం అప్పగింత పట్టా ధ్రువీకరణ పత్రాలను మంత్రి, జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఈ పంచాయతీ రాజ్ వెంకట్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సర్పంచ్‌కు అవమానం

## మాతృత్వపు మమకారంలోనూ రాజకీయా లేనా? కాంగ్రెస్ నేతల నిలదీత

బజార్ హత్నూర్ ,( మే 21, విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన తల్లిపాల కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక గిరిజన సర్పంచ్‌ను ఆహ్వానించకపోవడం అత్యంత విచారకరం, దుర్మార్గమని గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. కేంద్రంలో అధికారంలో ఉంటూ, జిల్లా పార్టీ అధ్యక్షులుగా చలామణి అవుతూ, హిందుత్వం కాషాయ జెండాపై పట్టు ఉన్న పెద్దలు, అనుభవజ్ఞులు ఈ రకమైన సంకుచిత రాజకీయాలకు పాల్పడటం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఈ మాతృత్వ సేవా కేంద్రాలు లేదా మదర్స్ ఫీడింగ్ రూమ్స్ అనేవి ప్రభుత్వాలు ప్రజా సంక్షేమ పథకాల కింద, ముఖ్యంగా జాతీయ ఆరోగ్య మిషన్ , స్థానిక నిధుల భాగస్వామ్యంతో ప్రభుత్వ ఆసుపత్రులలో ఏర్పాటు చేస్తాయి.ఈ కేంద్రాల



ఏర్పాటుకు అయ్యే ఖర్చు ఏ ఒక్క రాజకీయ నాయకుడి సొంత జేబులోంచి వచ్చింది కాదు. ఏది ఏమైనప్పటికి ప్రజలు కడుతున్న పన్నుల ద్వారా మంజూరైన ప్రభుత్వ నిధులు ఇవి. సర్పంచ్‌తో మాకు పనిలేదు అని బోర్డు తగిలించుకుంటే అది ఎంత హాస్యాస్పదమో, గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగింది కూడా అంతే అన్యాయం.

సర్పంచ్ అనేది ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలు ఎన్నుకున్న ఒక రాజ్యాంగబద్ధమైన పదవి. స్థానిక గిరిజన నాయకురాలిని, గ్రామ ప్రథమ పౌరుడిని పక్కనబెట్టడం అంటే ఆ గ్రామాన్ని, ఆ ప్రజల తీర్పును అవమానించడమే.జాతీయ పార్టీల్లో చక్రం తిప్పుతున్నా నాయకులు, ఒక గిరిజన సర్పంచ్ వేదికపై కనిపిస్తే మీకు నచ్చదా? లేక ఇది గిరిజన వర్గాల పట్ల ఉన్న వివక్షన చెప్పండి.ప్రజాస్వామ్య నిబంధనల ఉల్లంఘన చేసిన వారు ,ప్రభుత్వ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధుల పేర్లు ప్రోటోకాల్ ప్రకారం ఫ్లెక్సీలలో ఉండాలి, వారిని గౌరవంగా పిలవాలి. కానీ, ఇక్కడ ప్రోటోకాల్‌ను పూర్తిగా తుంగలో తొక్కారు.తల్లి పాలు, మాతృత్వం అనేవి రాజకీయాలకు అతీతమైనవి. అలాంటి పవిత్రమైన కేంద్రం ప్రారంభోత్సవంలోనూ మీరు ప్రవర్తించిన తీరు అహంకార ధోరణిలా ఉంది.ఇప్పటికైనా జిల్లా జాతీయ పార్టీ నేతలు తమ తప్పును తెలుసుకొని, నొచ్చుకున్న గిరిజన సర్పంచ్‌కు క్షమాపణ చెప్పాలి అని కోరుతున్నాం. లేదా వారి ప్రవర్తనను వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం అని కాంగ్రెస్ నాయకులు తెలియజేశారు.

# జడ్చర్లలో అభివృద్ధి పరుగు కారుకొండాలో గోదాం, దయపంతులపల్లిలో మహిళా భవనం ప్రారంభం

**- రూ.30 లక్షలతో ఫుడ్ గ్రెయిన్స్ స్టోరేజ్ భవనానికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి భూమిపూజ**

**- దయపంతులపల్లిలో నూతన మహిళా సమైక్య భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**- రైతుల నిల్వ సమస్యలకు పరిష్కారం, మహిళా సాధికారతే లక్ష్యమన్న ఎమ్మెల్యే**

**- రెండు గ్రామాల అభివృద్ధికి హామీ ఇచ్చిన జనంపల్లి అనిరుధ్ రెడ్డి**

నవాబ్ పేట, మే 2, (విజన్ ఆంధ్ర): జడ్చర్ల నియోజకవర్గం,నవాబ్ పేట్ మండలంలో గురువారం అభివృద్ధి కార్యక్రమాలు జోరుగా సాగాయి. కారుకొండా గ్రామంలో ఫుడ్ గ్రెయిన్స్ స్టోరేజ్ భవనానికి భూమిపూజ, దయపంతులపల్లి గ్రామంలో నూతన మహిళా





సమైక్య భవన ప్రారంభోత్సవాన్ని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేశారు.

కారుకొండాలో గోదాం భవనానికి భూమిపూజ: కారుకొండా గ్రామంలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఫుడ్ గ్రెయిన్స్ స్టోరేజ్ భవనానికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేసేందుకు ఆధునిక వసతులతో ఈ గోదాం నిర్మిస్తున్నామని తెలిపారు. దళారులకు చౌకగా అమ్ముకోవాల్సిన పరిస్థితి లేకుండా, మద్దతు ధర వచ్చే వరకు పంటను నిల్వ చేసుకునే అవకాశం రైతులకు లభిస్తుందన్నారు. రైతులకు నిల్వ సమస్యలు లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రతి పనిని దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

దయపంతులపల్లిలో మహిళా భవనం ప్రారంభం: దయపంతులపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. భవనాన్ని పరిశీలించిన ఆయన, మహిళలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. మహిళా సంఘాలు మరింత బలోపేతం కావడానికి ఈ సమైక్య భవనాలు ఉపయోగపడతాయని చెప్పారు. మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు వచ్చి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధి, మహిళా సంక్షేమం కోసం అవసరమైన ప్రతి మౌలిక సదుపాయాన్ని కల్పించేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ రెండు కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయాలు యువతకు స్ఫూర్తి..



సూర్యాపేట మే 21:(విజన్ ఆంధ్ర) : మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ ఆశయాలు యువత స్ఫూర్తి గా తీసుకొని ముందుకెళ్లాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్ర ప్రభుత్వం జనరల్ హాస్పిటల్ లో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, యూత్ టౌన్ అధ్యక్షుడు బొడ్డు సాయి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పండ్ల పంపిణీ కార్యక్రమానికి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధి, యువత సాధికారత కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆధునిక భారత నిర్మాణానికి రాజీవ్ గాంధీ పునాది వేశారని కొనియాడారు. యువత కాంగ్రెస్ నాయకులు సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువ కావాలని సూచించారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు, వారి సహాయకులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, శ్రీ దండు మైసమ్మ దేవాలయం చైర్మన్ తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, కౌన్సిలర్స్ కొండపల్లి దిలీప్ రెడ్డి, సునీల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రహీం, అబ్బాస్, మద్దేబోయిన శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయండి

**- అదనపు కలెక్టర్ వినోద్ కుమార్**



వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 21 (విజన్ ఆంధ్ర) : రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గోపాల్‌పేట ఐకేపీ కేంద్రం, గోపాల్‌పేట గోదాం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రం, ఏదుట్ల గ్రామంలోని లక్ష్మీ వెంకటేశ్వర రైస్ మిల్లును పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమీక్షించిన అదనపు కలెక్టర్, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని సక్రమంగా తూకం వేసి, నాణ్యత ప్రమాణాలను పాటించాలని తెలిపారు. అలాగే రైస్ మిల్లులు మరియు గోదాముల వద్ద అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించిన ఆయన, ధాన్యం దిగుమతి ప్రక్రియలో ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు ఎక్కువసేపు వేచి ఉండకుండా త్వరితగతిన అన్‌లోడింగ్ నిర్వహించాలని సూచించారు. ధాన్యం రవాణా, నిల్వ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహిస్తూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని పేర్కొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**



ములుగు మే 21;విజన్ ఆంధ్ర ప్రతినిధి : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం 22వ తేదీ లీల గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు,మహిళా సంఘాల సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# కర్రె గుట్టలను సందర్శించిన ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్.



ములుగు మే 21, విజన్ ఆంధ్ర ప్రతినిధి : గురువారం ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ పోలీస్ అధికారులతో కలిసి వెంకటాపురం మండల పరిధిలోని కర్రె గుట్టలను సందర్శించి మురుమూరు నుండి పామునూరు, జల్ల, దోలీ మీదుగా తాడపాల వరకు నిర్మాణంలో ఉన్న రహదారి పనులను పరిశీలించారు. రహదారి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పకుండా పాటించాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు ఆదేశించారు.

# అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలి.

**- జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు**

ములుగు మే 21, విజన్ ఆంధ్ర ప్రతినిధి : జిల్లా నుంచి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని, విద్యార్థులు యువత క్రీడలను రోజువారి దినచర్యగా అలవర్చుకోవాలని, గెలుపే లక్ష్యంగా సాధన చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు క్రీడాకారులకు,విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం యువజన మరియు క్రీడల వారోత్సవాలలో భాగంగా, గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గల రెజ్లింగ్ సెంటర్‌లో జిల్లా యువజన



క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి 'ప్లే & పార్టిసిపేట్ స్పోర్ట్స్ డే' ను 'ఆడండి పాల్గొనండి' అనే థీమ్‌తో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆరోగ్య చైతన్యం, జట్టు భావనతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.యువత క్రీడలను జీవితంలో భాగంగా చేసుకుని శారీరక, మానసిక దృఢత్వాన్ని సాధించాలని సూచించారు.

# రీల్స్‌తో ములుగు పర్యాటక అందాలను విశ్వవ్యాప్తం చేయాలి

**- లోకల్ టు గ్లోబల్‌గా ములుగు జిల్లా ఘన కీర్తిని ప్రపంచానికి తెలియజేయాలి**

**- జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు**

ములుగు మే 21, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ములుగు జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు గారు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో 'ఇన్‌ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్'పై ప్రత్యేక సమావేశం నిర్వహించ టూరిజంను ప్రపంచానికి పరిచయం చేసేందుకు నిర్వహిస్తున్న ఈ కాంపిటీషన్‌పై ఇన్‌ఫ్లుయెన్సర్లు, మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా హ్యాండ్లర్లతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి చర్చించారు. రీల్స్ కాంపిటీషన్ విధివిధానాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, బహుమతుల వివరాలు తదితర అంశాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యాటక వారోత్సవాలలో భాగంగా మొదటిసారిగా వినూత్న పద్ధతిలో ములుగు జిల్లాలోని అనేక పర్యాటక ప్రాంతాలకు



బ్రాండింగ్ కలిగించే విధంగా 'ఇన్‌ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్' నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ములుగు జిల్లా పర్యాటక ప్రాంతాలపై 4ఖ వీడియో క్వాలిటీతో రీల్స్ సమర్పించాల్సి ఉంటుందని, ఆసక్తి కలవారు తమ వీడియోలను మే 21వ తేదీ నుంచి మే 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో సమర్పించవచ్చని, ఆన్‌లైన్ విధానంలో డీపీఆర్ఓ రఫీక్ 99483 92976, ఏపీఆర్ఓ వేణు 9494970535 నంబర్లకు వాట్సాప్ ద్వారా పంపించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎం.డి. రఫీక్, ఈడీఎం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్

ములుగు మే 21, విజన్ ఆంధ్ర ప్రతినిధి : గురువారం ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ రైతులను వారు యొక్క సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. వడ్ల తూకం గురించి, వాటి రవాణా కోసం అందుబాటులో ఉన్న వాహనాల గురించి విచారిస్తూ, వడ్ల తూకంలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వెంటనే తమకు తెలియజేయాలని అట్టి వారి పైన కఠినమైన చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. పండించిన వడ్లను రవాణా చేయుటకు తగినన్ని వాహనాలను ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. రైతులు వారు పండించిన ప్రతి గింజను అమ్ముకునే వరకు జిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటుందని వారికి



కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తుందని రైతులకు హామీ ఇచ్చారు. ఈ సందర్శనలో ఏటూరు నాగారం ఏ ఎస్ పి మనన్ భట్ ఐపీఎస్, ములుగు డిఎస్పి రవీందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శంకర్, ఏటూరు నాగారం సిఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

**- తోట లక్ష్మీకాంత్ రెడ్డి**

అల్వాల్, మే 21, (విజన్ ఆంధ్ర): భారతరత్న, దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం ఇన్చార్జ్ తోట లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా అల్వాల్ కూడలి వద్దనున్న రాజీవ్ గాంధీ విగ్రహానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తోట లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ...రాజీవ్ గాంధీ ప్రధానిగా ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికాడని తెలిపారు. రాజీవ్ గాంధీ తన హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో నేటికీప్రతి పేద



వాడి గుండెల్లో చిరస్థాయిగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, సీఎల్ యాదగిరి, శేఖర్, భాస్కర్, ఉదయ్, వీనస్ మేరీ, నాగేశ్వరరావు, రాజసింహారెడ్డి, కృష్ణగౌడ్, జోసెఫ్, సాయిరాం గౌడ్, నిర్మల, సంజీవ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# యాప్రాల్ చెరువు కట్ట దగ్గర 2.5 కిలోల గంజాయి స్వాధీనం

మల్కాజిగిరి , అల్వాల్, మే 21, (విజన్ ఆంధ్ర): అల్వాల్ పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు నిషేధిత గంజాయి రవాణా చేస్తున్న నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 2.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. అల్వాల్ ఎక్సైజ్ సీఐ జి.చంద్రశేఖర్ కథనం ప్రకారం...మల్కాజిగిరి జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి (డీపీఈఓ) నవీన్ కుమార్ ఆదేశాల మేరకు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఏఈఎస్) ముకుంద రెడ్డి పర్యవేక్షణలో అల్వాల్ ఎస్ హెచ్ ఓబృందం ఈనెల 20 వ తేదీ సాయంత్రం యాప్రాల్ చెరువు కట్ట దగ్గర మెరుపుదాడి నిర్వహించారు. ఈ దాడిలో 5 గురు నిందితులని పోలీసులు అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి సుమారు 2.5 కేజీల ఎండు గంజాయి,5 మొబైల్ ఫోన్లు, 7 ద్వి చక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.



నిందితులు కొత్తూరు విశాల్ (22), భోనాకల్లూరి గణేష్ (19),బల్లెపూళ్ల తరుణ్ (25), భిశ్వకర్మ విష్ణుకుమార్ ( 25) ఏళ్లు, పుప్పాల చంద్రకాంత్ (22),సత్యారాం అరవింద్ (18),ఆనంద్ తదితర మొత్తం 7 గురు నిందితులల్లో ఇద్దరు పరారీ కాగా, ఐదుగురు నిందితులను రిమాండ్ కు పంపామని తెలిపారు. ఈ దాడిలో ఇన్స్పెక్టర్లు జి. చంద్రశేఖర్, ఎస్. కుమారస్వామి, సబ్ ఇన్స్పెక్టర్ సంధ్యా రాణి, సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.58 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

వరంగల్ జిల్లా ప్రతినిధి మే21(విజన్ ఆంధ్ర); వరంగల్ జిల్లా కేంద్ర పరిధిలోని గీసుగొండ మండలంలోని వరంగల్ టెక్స్‌టైల్ పార్క్ పరిధిలో గల రాజీవ్ గాంధీ టౌన్‌షిప్‌లో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ నిధులు రూ. 58 లక్షలతో నిర్మించనున్న రాజీవ్ గాంధీ విగ్రహం మరియు నూతన పార్కు అభివృద్ధి పనులకు గురువారం ఘనంగా శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి, హనుమకొండ డీసీసీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు,దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ గారు నిరంతరం పనిచేశారు అన్నారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో భూముల కోల్పోయిన భూ నిర్వాసితులకు రుణపడి ఉంటాము అని, రాజీవ్ గాంధీ టౌన్ షిప్ లో



మెరుగైన వసతులతో కూడిన ఆధునిక మోడల్ కాలనీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ టెక్స్టైల్ పార్క్ అభివృద్ధిలో భాగంగా ఆ ప్రాంతాని అభివృద్ధి చేసేందుకు రాజీవ్ గాంధీ టౌన్షిప్ పేరు పెట్టడం హర్షనీయమని వారు పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ టౌన్‌షిప్ పరిసర ప్రాంతాల ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం, మెరుగైన వసతులు కల్పించేలా ఈ పార్కును అభివృద్ధి చేయనున్నట్లు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో కూడా సిపిఓ అజిత్ రెడ్డి, గీసుకొండ తహసిల్దార్ రియాజుద్దీన్, సంగెం తాసిల్దార్ రాజ్ కుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహాన్యూస్ చైర్మన్ వంశీకృష్ణ పై కేసు నమోదు చేయాలి

**- పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేసిన పర్వతగిరి స్వేరోస్**

వరంగల్ జిల్లా ప్రతినిధి మే21(విజన్ ఆంధ్ర) : వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలంలో మాజీ ఐపీఎస్, అడిషనల్ డీజీపీ, గురుకులాల సెక్రటరీ స్వేరోస్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను ఎదుర్కొనలేని కొందరీ ప్రోత్బలంతో కక్షపూరితంగా "ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుమారులు మంచివారేనా"? అని పోల్ నిర్వహించిన మహా న్యూస్ చైర్మన్ వంశీ కృష్ణ పై కేసు నమోదు చేయాలని స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో పర్వతగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్వేరోస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రవీణ్ అధికార ప్రతినిధి గారె జయరాజ్ లు మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పైన బురద జల్లే ప్రయత్నం చేయడం అంటే ఆకాశం పైన ఉమ్మి వేయడమే అని అన్నారు. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కుటుంబం మహనీయుల ఆలోచన విధానాల్లో వారి అడుగుజాడల్లో నడిచే కుటుంబమని భూతద్దం పెట్టి వెతికిన చిన్న తప్పులు కూడా వారి జీవితాల్లో దొరకవు అని అన్నారు. చదువు ద్వారా మాత్రమే జీవితాలు మారుతాయి అని బలంగా నమ్మే



కుటుంబం వారిది అని చదువుకునే పేద విద్యార్థులకు నిరంతరం సహాయం అందించడమే వారి దృక్పదమని అన్నారు. వారి కుటుంబం గురించి తెలుసుకోవాలంటే వారి ద్వారా సహాయం పొందిన వేలాదిమంది పేద బిడ్డలను అడగండి అని హితవు పలికారు. ఇంకొకసారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుటుంబం జోలికి వస్తే గతంలో మహా న్యూస్ ఛానల్ పైన తీవ్ర నిరసన తెలిపినట్లుగా స్వేరోలు నిరసన తెలుపుతారని దాని తీవ్రతను తట్టుకోవడం మహా న్యూస్ యాజమాన్యం వల్ల కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ భద్రాద్రి జోనల్ నాయకులు జంగిలి యాకయ్య, పర్వతగిరి మండల నాయకులు విజయ్, దినేష్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

# రక్త దానం చేసిన ఐదు గురు యువకులు

సంగారెడ్డి బ్యూరో, మే: 21(విజన్ ఆంధ్ర ) : అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మహిళకు అత్యవసరంగా ఐదు గురు యువకులు గురువారం రక్త దానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు.సంగారెడ్డి పట్టణం ప్రైవేట్ హాస్పిటల్ లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మహిళాకు రక్తం తక్కువ ఉండటం వల్ల వైద్యుడు రక్తం ఎక్కించాలి అన్నారు.. దింతో కుటుంబ సభ్యులు బ్లడ్ డోనార్స్ క్లబ్ అధ్యక్షుడు బంగారు కృష్ణ కు సంప్రదించగా బంగారు కృష్ణ వెంటనే బ్లడ్ డోనార్స్ క్లబ్ సభ్యులు సిద్దు, పాండు, శివ, కార్తీక్, అమర్ పాల్ ను రక్త దానం చేయాలనీ అడగానే తాము రక్త దానం చేస్తాము అని కంది సమీపంలో నీ బ్లడ్ బ్యాంక్ కు వచ్చి రక్త దానం చేసి మానవత్వం చాటుకున్నారు ఈ సందర్బంగా బంగారు కృష్ణ రక్త దాతలు సిద్దు, ఇందూరి పాండు, శివ, కార్తీక్, అమర్ పాల్ ను సన్మానం చేశారు.



రక్త దాతలలకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# కేసీఆర్ పాలనే ప్రజలకు శ్రీరామరక్ష

**- కాంగ్రెస్ పార్టీ కంటే హీనమైన పార్టీ బీజేపీ**

**- సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్.**

నిజామాబాద్ మే21:( విజన్ ఆంధ్ర ) : కేసీఆర్ పాలననే రాష్ట్ర ప్రజలు మళ్ళీ కోరుకుంటున్నారని, ఆయన పాలనే శ్రీరామరక్ష అని ప్రజలు భావిస్తున్నారని బీఆర్ఎస్ నేత మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. రెండున్నర ఏళ్ల పాలనలోనే కాంగ్రెస్ పార్టీని రాష్ట్ర ప్రజలు చిదరించుకుంటున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో నిజామాబాద్ రూరల్ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు వివరించాల్సిన అవసరం గురుతర బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేసి జిల్లాలో మళ్లీ పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ కంటే భారతీయ జనతా పార్టీ పూర్తి హీనమైనదని బాజిరెడ్డి గోవర్ధన్ ఆరోపించారు. ఓటరు నమోదుల పేరిట అడ్డదారుల్లో అధికారాలను బీజేపీ చేజిక్కించుకుంటుందని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ రైతులను గోస పెడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ, 420 హామీలతో పబ్బం గడుపుతుందని ఆక్షేపించారు. గత కేసీఆర్ పాలనలోనే రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన పసుపు బోర్డుకు అతిగతి లేదని, దీని ద్వారా పసుపు రైతులకు ఎలాంటి



ప్రయోజనం లేదన్నారు. దళారులు రైతులను నిలువుతోపిడి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టడం లేదని ఆరోపించారు. క్వింటాల్ కు 10 కిలోల ధాన్యాన్ని దోచుకున్న ప్రభుత్వం కట్టడి చేయడంలో విఫల మైందన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు గోస పడుతుంటే వారిని పట్టించుకుంటే నాధుడే లేకుండా పోయాడన్నారు. కార్యకర్తలు, నాయకులు పోటాపోటీగా సభ్యత్వాలు చేసి పార్టీ సత్తా చాటేలా కృషి చేయాలన్నారు. సీనియర్లు, జూనియర్లు అనే తేడా లేకుండా సభ్యత్వ నమోదు కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆయన సూచించారు. అనంతరం ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త వి.గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ, మరో రెండేళ్లు కార్యకర్తలు నాయకులు కష్టపడి పని చేస్తే మళ్లీ రాష్ట్రంలో అధికారం మనదేనని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పై రాష్ట్రంలో పూర్తి వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు. భారీగా సభ్యత్వ నమోదు వల్లనే గెలుపు సాధ్యమవుతుందన్నారు. రేవంత్ రెడ్డి పోవాలా కెసిఆర్ రావాలా అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకెళ్లాలని అన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు, బాజిరెడ్డి జగన్, సాంబార్ మోహన్, గడ్డం సుమనరెడ్డి, శక్కరికొండ కృష్ణ, జైపాల్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్లికోరి రోడ్డు మరియు బ్రిడ్జి పనులు ప్రారంభించి ఆదివాసులకు న్యాయం చేయాలి

***గ్రామస్థులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన తుడమ్ దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గోడం గణేష్***

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 21, (విజన్ ఆంధ్ర) ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యకాండ మరియు మొండి వైఖరికి నిరసనగా గురువారం అదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు ఆలి కోరి గ్రామస్తులతో కలిసి ధర్నా లో పాల్గొన్న తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్ తుడుం దెబ్బ నాయకులు అదిలాబాద్ రూరల్ మండలం ఆలీ కోరి గ్రామపంచాయతీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆర్డివో కి వినతి పత్రం అందించడం జరిగింది ఈ సందర్భంగా గోడం గణేష్ తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు గడిచినప్పటికీ ఆదివాసులకు ఇప్పటికి కూడా సరైన రోడ్డు రవాణా మార్గం కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫ్లమైనారు వర్షాకాలం సమీపిస్తున్న రోడ్డు నిర్మాణ పనులు ఇప్పటికి ప్రారంభించకపోవడం ఆదివాసులపై ఈ ప్రభుత్వాలకు ఏ విధంగా వాడుకుంటున్నారు అనేది స్పష్టంగా అర్థం అవుతుంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదిలాబాద్ కలెక్టర్ చీజ్ దరి నండి ఆలికోరి వరుకు 30 లక్షలతో బిటి రోడ్డు మంజూరు చేసినారు ఫారెస్ట్ అధికారులు అతి ఉత్సాహంతో ఆ రోడ్డు పనులు నిర్మాణం జరగకుండా అడ్డుకుంటున్నారు ఇంతకుముందు కూడా ఫారెస్ట్ అధికారుల వల్లనే సమస్య ఏర్పడుతుంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫారెస్ట్ అధికారులతో



సమీక్షించి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వెంటనే రోడ్డు మరియు బ్రిడ్జి పనులు ప్రారంభించి ఆదివాసులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు జిల్లా కలెక్టర్ కి ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడందెబ్బ ద రాష్ట్ర జిల్లా కమిటీల తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు లేని యెడల మీరు ఆదివాసులకు సవతి తల్లి ప్రేమ కనబరిస్తూ ఆదివాసులకు అన్యాయం చేయాలని చూస్తే సహించబోమని వారం రోజులలోపు ఈ సమస్య పరిష్కారం దిశ చూపెట్టాలని లేకపోతే మరో పక్షం రోజులో కలెక్టర్ కార్యాలయం నిరసనలు చేస్తామని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలోగోడం గణేష్ తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులువేట్టి మనోజ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శిఅర్క శేషరావురాష్ట్ర ఉపాధ్యక్షులు సలాం వరుణ్ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనక గంగారాం పటేల్ గ్రామ పటేల్ అలికోరి ఆత్రం గణపతి డివిజన్ అధ్యక్షులు తోడసం ప్రకాష్ ఆదివాసీ నాయకులు గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు

# రైతుల కోసం రోడ్డు ఏర్పాటు చేసిన సర్పంచ్



వరంగల్ జిల్లా ప్రతినిధి మే21(విజన్ ఆంధ్ర); రైతులు వ్యవసాయ భూములకు వద్దకు పోవుటకు ఇబ్బంది జరుగుతుండగా రోడ్డు మరమ్మతులు చేయించిన వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలంలో ముత్య తండా సర్పంచ్ భూక్య నరేష్. గతంలో ఉపాధి హామీలో కొంతమేర పనులు జరగగా రైతులు వారి వ్యవసాయ పంటలను తెచ్చుకొనడం ఇబ్బందులు జరుగుతుండగా గురువారం ట్రాక్టర్ల ద్వారా మో రాన్ని పోయించి 100 మీటర్ల దూరం రోడ్డును పూర్తి చేశాడు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

# మావల పోలీస్ స్టేషన్ సిఐగా బి డి ప్రేమ్ కుమార్

**- మర్యాదపూర్వక జిల్లా ఎస్పీకి పూల మొక్క అందజేసి బాధ్యతల స్వీకరణ.**

**- అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి లేకుండా, ఆర్థిక నేరాలు, జరగకుండా దృష్టి సారించాలని సూచించిన జిల్లా ఎస్పీ.**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 21, (విజన్ ఆంధ్ర) మల్టీ జోన్ వన్ పరిధిలో గత వారం విడుదలైన ఐజి ఎస్ చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వుల మేరకు ఆదిలాబాద్ ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా ఉన్న బీడీ ప్రేమ్ కుమార్ గురువారం మావల ఇన్స్పెక్టర్గా బాధ్యతలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కి పూల మొక్క అందజేసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మావల్ల మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని, రాత్రి సమయాలలో గస్తీ మరింత కచ్చితంగా నిర్వహిస్తూ ఆర్థిక నేరాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా గంజాయి రహిత జిల్లా నిర్మాణానికి కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మావల ఎస్ హెచ్ ఓ గా శిక్షణ ఐపీఎస్ రాహుల్ కాంత్ శిక్షణ పూర్తి అయ్యేంతవరకు కొనసాగనున్నారు.

# ఆదిలాబాద్ మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా కె ఫణిదర్

**- మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీకి పూల మొక్క అందజేసి బాధ్యతల స్వీకరణ**

**- మహిళల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అధిక ప్రాధాన్యత కేటాయించాలని సూచించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 21, (విజన్ ఆంధ్ర) సాధారణ బదిలీల్లో భాగంగా గతవారం మల్టీజోన్ వన్ ఐజి ఎస్ చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వుల మేరకు జిల్లాలో పలువురు సిఐలు బదిలీ కాగా, అందులో ఆదిలాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న కె ఫనిధర్ మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా బదిలీ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ని మర్యాదపూర్వకంగా పూల మొక్క అందజేసి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళల పట్ల జరుగు నేరాలను అరికట్టే దిశగా, బాధితులకు న్యాయం జరిగే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఇదివరకే ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్గా పనిచేసిన ప్రేమ్ కుమార్ మావల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్గా బదిలీ అవ్వడం జరిగింది.

# జర్నలిస్టుల అక్రిడేషన్ గుర్తింపునకు ఇంటర్ విద్యార్హతపై వెనక్కి తగ్గిన ప్రభుత్వం

హైదరాబాద్, మే 21 (విజన్ ఆంధ్ర ) : తెలంగాణలో జర్నలిస్టుగా పనిచేయాలంటే ఎంత అనుభవం ఉన్న ఇంటర్ పాస్ తప్పనిసరి చేసింది. దీంతో రాష్ట్రంలో సగం మంది జర్నలిస్టులు కూడా ఇంటర్ పాస్ అర్హత లేకపోవడంతో జర్నలిస్టు సంఘాల ఒత్తిడి మేరకు ఇంటర్ పాస్ కాకున్న జర్నలిస్టుగా రెండేళ్లు అనుభవం ఉన్నవారికి అక్రిడేషన్ కార్డు మంజూరు కి అవకాశం కల్పించింది. బి

## ఇంటింటి సర్వే పారదర్శకంగా జరగాలి,

**-జనగణనలో ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా నమోదు చేయాలి,**
**-మే 11 నుంచి జూన్ 9 వరకు ఇళ్ల గణన,**
**-లింగాలలో జనగణన ప్రక్రియను పరిశీలించిన**
**-కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,**



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మే 21 అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని లింగాల మండల కేంద్రంలో కొనసాగుతున్న జనగణన ఇండ్ల గణన ప్రక్రియని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి సిబ్బంది సేకరిస్తున్న వివరాలను తనిఖీ చేసి, ప్రతి కుటుంబానికి సంబంధించిన సమాచారం ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. జనగణనలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా ప్రక్రియ కొనసాగించాలని, ప్రజలు కూడా అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్యూమరేటర్లను ఉద్దేశించి మాట్లాడుతూడ ఇంటింటి సర్వే సక్రమంగా, పారదర్శకంగా జరిగేలా చూడటం ఎన్యుమరేటర్ల ప్రధాన బాధ్యత అని తెలిపారు. జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, నిర్దేశిత నిబంధనల ప్రకారం మొబైల్ యాప్ ద్వారా స్పష్టమైన, కచ్చితమైన వివరాలను సేకరించాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలు గ్రామ స్థాయిలో సమర్థవంతంగా జరగాలని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా అధికారులు కట్టుదిట్టంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు. మొదటి దశలో మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు ఇళ్ల గణన నిర్వహిస్తారని, ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించి, నమోదు చేయాలని ఆదేశించారు. జనగణన సిబ్బంది ప్రజలు అందించిన వివరాలను మాత్రమే నమోదు చేయాలని, ఇతర వివరాల స్వీకరణను చేయకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు కూడా ఎన్యూమరేటర్లు అడిగే ప్రశ్నలకు ఎలాంటి దాపరికం లేకుండా ఖచ్చితమైన సమాధానాలు చెప్పాలని, దీనివల్ల ప్రభుత్వానికి సరైన లెక్కలు అందుతాయన్నారు.

## లింగాల మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో నాణ్యత పాటించాలి**
**-జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మే 21 అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని లింగాల మండల కేంద్రంలో పలు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ గురువారం ఉదయం ఆకస్మికంగా పరిశీలించారు. మొక్కజొన్న, వరి కొనుగోళ్లకు రైతులకు అందుతున్న సేవలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి, గ్రామ స్థాయిలో కొనసాగుతున్న జనగణన కార్యక్రమంపై ప్రత్యక్షంగా పరిశీలించి, వివరాలను సేకరించి, సమీక్ష నిర్వహించి సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పలు కీలక సూచనలు చేశారు. ముందుగా లింగాల మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ వరి, మొక్కజొన్న ధాన్యాల కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసే విధానం, తూకం ప్రక్రియ, నాణ్యత ప్రమాణాలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని, రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా తక్షణమే వారి బ్యాంకు ఖాతాల్లో జమయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతులు గంటల తరబడి వేచి ఉండకుండా సరైన ప్రణాళికతో కొనుగోళ్లు నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని, ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేసే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ధాన్యం తరలింపు ప్రక్రియకు అవసరమైన లారీలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని, రైతులు ధాన్యం విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ, తార్పులు వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం లింగాల గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్లు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను సందర్శించిన కలెక్టర్ పనుల పురోగతిని పరిశీలించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ప్రభుత్వం అందిస్తున్న సహాయం, నిర్మాణ సామగ్రి లభ్యత, పనుల్లో ఎదురవుతున్న ఇబ్బందులపై వివరాలు తెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణాలను నాణ్యత ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. లబ్ధిదారులకు సామాగ్రి, ఇసుక, ఇతర అవసరమైన నిర్మాణ సామగ్రి సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని, పనులు మధ్యలో నిలిచిపోకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం పేదలకు గౌరవప్రదమైన నివాస వసతి కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, చివరి దశలో ఉన్న ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని, గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను అధికారులను గుర్తించి రెండోవ విడతలో ప్రభుత్వం అందజేసే ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## కూకట్‌పల్లిలో ఎలక్ట్రిక్ కారు బీభత్సం..

హైదరాబాద్ : హైదరాబాద్ కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వివేకానందనగర్ కాలనీలో ఓ ఎలక్ట్రిక్ కారు బీభత్సం సృష్టించింది. వివేకానందనగర్ నుంచి ఆల్విన్ కాలనీ వైపు వెళ్తున్న కారు ఓవర్‌స్పీడ్‌తో అదుపుతప్పి ఎదురుగా వెళ్తున్న టూ వీలర్లను, తర్వాత ఎదురుగా వచ్చిన మరో కారును ఢీకొట్టింది. ఆ తర్వాత అవతలి రోడ్డువైపు ఉన్న ఏరువాక టిఫిన్ సెంటర్‌లోకి తీసుకెళ్లింది.

## గట్టేపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన వడ్ల నందు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 21 ( విజన్ ఆంధ్ర ) : ఆరుగాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర చెల్లించాలని వికారాబాద్ అసెంబ్లీ బిజెపి కోఆర్డినేటర్ వడ్ల నందు అన్నారు. తాలు తరుగు రూపంలో రైతుల పంటలను దోచుకోవద్దని ఆయన హితువు పలికారు. గురువారం ధారూర్ మండల పరిధిలో గల గట్టేపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు తూకంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని ఆయన సూచించారు. తూకం అనంతరం రైతులకు సక్రమంగా బిల్లులు అందే విధంగా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనిని ఆయన స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులతో పాటు ధాన్యం తడిసిపోకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ధరర్ మండల బిజెపి అధ్యక్షుడు రాజు నాయక్ మాజీ ఏఎంసీ చైర్మన్ అంజయ్య మాజీ సర్పంచ్ వెంకటయ్య సర్పంచులు పులేందర్ యాదవ్ బీర్ల రాజు సోమ్లా నాయక్ మండల బిజెపి అధ్యక్షుడు రమేష్ కుమార్ కృష్ణ సందీప్ రావు రైతులు తదితరులు పాల్గొన్నారు. మరియు రైతులు పాల్గొన్నారు

## పర్యాటక ప్రాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలి

### కలెక్టర్ అంకిత్ పర్యాటక వారోత్సవాల్లో గోడపత్రిక ఆవిష్కరణ



కొత్తగూడెం బ్యూరో మే 22(విజన్ ఆంధ్ర)ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న పర్యాటక వారోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ ఐడిఓసీ కార్యాలయంలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, పర్యాటక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని కిన్నెరసాని, భద్రాచలం దేవస్థానం, తుమ్మలచెరువు, బెంగాలపాడు, పర్ణశాల వంటి పర్యాటక ప్రాంతాలను సోషల్ మీడియా వేదికల ద్వారా దేశవ్యాప్తంగా ప్రజలకు చేరవేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. వీడియోలు, ఫొటోలు, ప్రత్యేక కథనాల ద్వారా పర్యాటక ప్రాంతాల విశిష్టతను ఆకర్షణీయంగా ప్రజలకు తెలియజేయాలని ఇన్‌ఫ్లుయెన్సర్లకు సూచించారు. పర్యాటక రంగ అభివృద్ధితో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు చిన్న వ్యాపారులు, హస్తకళాకారులు, గిరిజన ఉత్పత్తుల విక్రేతలకు ఆదాయం పెరుగుతుందని తెలిపారు. జిల్లాలోని సహజ సౌందర్యం, ఆధ్యాత్మిక ప్రాధాన్యత, చారిత్రక విశేషాలను సమర్థంగా ప్రచారం చేస్తే మరింత మంది పర్యాటకులు జిల్లాకు వచ్చే అవకాశముందని అన్నారు. సోషల్ మీడియా వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఇన్‌ఫ్లుయెన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రత, ప్రకృతి సంరక్షణ, స్థానిక సంప్రదాయాలకు గౌరవం కల్పించేలా ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పర్యాటక వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని పర్యాటక ప్రాంతాల విశేషాలతో రూపొందించిన గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ, జిల్లా క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులకు కార్మికుల హాజరు పెంచాలి

### పనిస్థలాల్లో కార్మికులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం బ్యూరో మే 22(విజన్ ఆంధ్ర)లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద కొనసాగుతున్న ఎంఐ ట్యాంక్ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం పరిశీలించారు. పనిస్థలాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడి వేతనాలు సకాలంలో అందుతున్నాయా, పనుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్మికులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో పనిస్థలాల్లో తాగునీరు, నీడ కోసం టెంట్లు, ప్రథమ చికిత్స పెట్టెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్మికుల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామంలోని ఆక్టివ్ జాబ్ కార్డుల వివరాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో మొత్తం 300 జాబ్ కార్డులు ఉండగా ప్రస్తుతం 146 మంది మాత్రమే పనులకు హాజరవుతున్నారని అధికారులు తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్, ఉపాధి హామీ పనులపై గ్రామస్థులకు మరింత అవగాహన కల్పించి అర్హులైన ప్రతి కుటుంబం నుంచి ఎక్కువ మంది పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం మాస్టర్ కార్డులను పరిశీలించిన కలెక్టర్, ఒక కుటుంబం నుంచి ఎంతమంది పనులకు వస్తున్నారు, పని దినాలు సక్రమంగా నమోదవుతున్నాయా అనే అంశాలపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. పనుల నిర్వహణలో పారదర్శకత పాటించాలని, ప్రతి కార్మికుడి హాజరు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న పనులు గ్రామాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలని, ముఖ్యంగా నీటి వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తూ పనులను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంగాల అంజలి, డీఆర్డీఓ విద్యాచందన, తహసీల్దార్ శిరీష, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం వ్యవసాయ కమిటీ మార్కెట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ అంకిత్

### మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం



కొత్తగూడెం బ్యూరో మే 22(విజన్ ఆంధ్ర)లక్ష్మీదేవిపల్లి మండలం కొత్తగూడెం వ్యవసాయ కమిటీ మార్కెట్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మార్కెట్ యార్డులో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు, నిల్వలు, అన్‌లోడింగ్ ప్రక్రియలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వివిధ మండలాల నుంచి రైతులు తీసుకొచ్చిన మొక్కజొన్న ట్రాక్టర్లు, లారీల వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కమిటీ గోడౌన్లలో అందుబాటులో ఉన్న నిల్వ సామర్థ్యం, గోడౌన్ల వినియోగం, రవాణా ఏర్పాట్లు, హమాలీల అందుబాటు వంటి అంశాలపై అధికారులతో సమీక్షించారు. ప్రస్తుతం మార్కెట్‌లో సుమారు 2500 మెట్రిక్ టన్నుల గోడౌన్ సామర్థ్యం అందుబాటులో ఉందని అధికారులు వివరించారు. సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, గుండాల మండలాలకు చెందిన మొక్కజొన్నను ఈ మార్కెట్‌కు మ్యాపింగ్ చేసినట్లు తెలిపారు. మార్కెట్ యార్డులో మొక్కజొన్న బస్తాల అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, ట్రాక్టర్లు, లారీల అన్‌లోడింగ్‌ను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. రైతులు ఎక్కువసేపు నిరీక్షించాల్సిన పరిస్థితి లేకుండా అవసరమైన హమాలీలు, యంత్ర సామగ్రి అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రస్తుతం 110 మంది హమాలీలు విధుల్లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. అవసరమైతే అదనపు హమాలీలను ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మొక్కజొన్న బస్తాల తూకం, నిల్వ, రవాణా ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించాలని, గోడౌన్లలో నిల్వలను శాస్త్రీయ పద్ధతుల్లో భద్రపరచాలని అధికారులకు సూచించారు. రైతులకు తాగునీరు, నీడతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ శిరీష, వ్యవసాయ శాఖ, మార్కెట్ శాఖ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి సామాజిక న్యాయం టిఆర్ఎస్‌తో సాధ్యం

**జెండా ఆవిష్కరణలు వేడుకగా జరుపుకుందాం**
**టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్**



నారాయణపేట , మే 21 (విజన్ ఆంధ్ర) రాష్ట్ర అభివృద్ధి సామాజిక న్యాయం టిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమని నారాయణపేట జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు చంద్రు ముదిరాజ్ అన్నారు. గురువారం నారాయణపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ఈ నెల 26వ తేదీన ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న టిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు. తెలంగాణ రక్షణ సేన పార్టీకి జిల్లాలో అన్ని వర్గాల ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. మహిళలు, యువత, రైతులు, నిరుద్యోగులు, ఉద్యమకారులు పెద్ద ఎత్తున పార్టీ లో చేరుతున్నారని తెలిపారు. జిల్లాలోని 28 గ్రామాల్లో పార్టీ కమిటీలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీ నుండి వచ్చే నెల 20వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, మండల కేంద్రాలు నాలుగు మున్సిపాలిటీల్లో జెండా ఆవిష్కరణ పండుగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పార్టీ అధికారం లోకి వస్తే ప్రతి విద్యార్థికి ఉచిత విద్య, ప్రతి పేద కుటుంబానికి ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు. సామాజిక న్యాయం, రైతు సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తామని, యువతకు నాలుగు లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు స్వయం ఉపాధి కోసం బ్యాంకులతో సంబంధం లేకుండా ప్రభుత్వమే రూ. 20 కోట్ల వరకు రుణ సహాయం అందించే విధానాన్నితీసుకువస్తామని పేర్కొన్నారు. నారాయణపేట పట్టణప్రభుత్వ ఆసుపత్రి లేనందున ప్రజలు చాలా యిబ్బంది పడుతున్నరాని వెంటనే ఆసుపత్రి నిర్మాణం చెయ్యాలని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను కేవలం రెండు ఎకరాలకు మాత్రమే పరిమితం చేయడం రైతులకు అన్యాయం అని విమర్శించారు. మిగిలిన ఎకరాలకు కూడా రైతు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చౌక్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి, అనంతరం కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కొడంగల్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంచార్జి నీలి జనార్దన్, కొత్తపల్లి మండలం అధ్యక్షులు శివ శంకర్, ఖాజీపూర్ వెంకటప్ప ఆశన్ పల్లి నారాయణ రెడ్డి విట్లపూర్ భీంశప్ప తదితరులు పాల్గొన్నారు.


## నోటి శుభ్రతను నిర్లక్ష్యం చేస్తే ఆరోగ్య సమస్యలు

**-ప్రముఖ దంత వైద్య నిపుణురాలు డాక్టర్ సోనియా దత్తా**




హైదరాబాద్, మే 21 (విజన్ ఆంధ్ర): ఓరల్ హైజీన్‌ను నిర్లక్ష్యం చేయడం వల్ల ఆరోగ్య పరంగా ఎన్నో అనర్థాలు వాటిల్లుతాయని ప్రముఖ దంత వైద్య నిపుణురాలు డాక్టర్ సోనియా దత్తా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ చాలా మంది పంటి నొప్పి తీవ్రంగా మారేంత వరకు సమస్యను గుర్తించకుండా అలాగే వదిలేస్తుంటారని అన్నారు. అయితే పంటి సమస్యలు లోలోపలే పెరిగి పెద్దదవడంపై దంత వైద్య నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పిప్పి పళ్ళు, చిగుళ్ళ వ్యాధుల వంటి చాలా సమస్యలు ప్రారంభంలో ఎలాంటి నొప్పి లేదా బయటకు కనిపించే లక్షణాలు లేకుండానే మొదలవుతాయని అన్నారు. దీనివల్ల చాలా మంది డాక్టర్ దగ్గరకు వెళ్లడాన్ని వాయిదా వేస్తూ ఉంటారని తెలిపారు. ఈ అలసత్వం వల్ల చిన్న సమస్యలే కాస్తా పెద్దవిగా మారి, పేషెంట్ గుర్తించే లోపే పళ్ళు తీవ్రంగా దెబ్బతింటున్నాయని అన్నారు. ఐడిఏ గుర్తింపు పొందిన వనమూలికలతో కూడిన డాబర్ రెడ్ వంటి టూత్ పేస్ట్ తో దంత సమస్యలను నివారించవచ్చని చెప్పారు.

## వికసిత భారత్ లక్ష్యంగా జాతీయ ఏఐ మౌలిక వసతుల నిర్మాణం




హైదరాబాద్, మే 21 (విజన్ ఆంధ్ర) : భారత దేశాన్ని 2047 నాటికి 'వికసిత్ భారత్'గా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా హైదరాబాద్‌కు చెందిన ఉర్సా గ్రూప్‌కు చెందిన ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఉర్సా కంప్యూట్ కీలక ముందడుగు వేసిందని ఆ సంస్థ ప్రతినిధులు గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యాక్సిలరేట్ కంప్యూట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ, ఇండియా ఏఐ మిషన్ మాజీ జీఎం(కంప్యూట్) అభిషేక్ దాస్ తో కలసి వారు మాట్లాడుతూ మాట్లాడుతూ 3 వేలకు పైగా బ్లాక్‌వెల్ జీపీయూలతో దేశంలోనే అత్యాధునిక సార్వభౌమ ఏఐ కంప్యూట్ వ్యవస్థను నిర్మిస్తున్నాం అన్నారు. 17 బిలియన్ నుంచి 675 బిలియన్ పరామితుల వరకు ఉన్న ఏఐ మోడళ్లను ప్రాసెస్ చేసే సామర్థ్యం ఈ క్లౌడ్ ప్లాట్‌ఫారమ్‌కు ఉంటుందని తెలిపారు. స్టార్టప్‌లు, పరిశోధకులు, విద్యా సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమలు దేశీయ అవసరాలకు అనుగుణంగా ఎల్ఎంఎం, ఎల్ఎల్ఎంలు, ఎస్ఎల్ఎంలు, డేటాసెట్‌లు, ఏఐ పరిష్కారాలను అభివృద్ధి చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.

## కేర్ హాస్పిటల్స్ లో క్లిష్టమైన గుండె శస్త్రచికిత్స



హైదరాబాద్, మే 21 (విజన్ ఆంధ్ర) : అత్యవసర వైద్య సేవల్లో ప్రతి నిమిషం ఎంత కీలకమో చాటి చెప్పేలా కేర్ హాస్పిటల్స్ వైద్యులు విజయవాడకు చెందిన 48 ఏళ్ల పంతంగి ధనుంజయుడు ప్రాణాలను కాపాడినట్లు బంజారా హిల్స్ కేర్ హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అభినవ్ జోషి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హాస్పిటల్స్ క్లినికల్ డైరెక్టర్, కార్డియాలజీ విభాగాధిపతి, డాక్టర్ వి.సూర్య ప్రకాశ రావు తోకలసి ఆయన మాట్లాడుతూ 100 కిలోలకు పైగా బరువున్న రోగి తీవ్రమైన శ్వాస ఇబ్బంది, ప్రమాదకరంగా తగ్గిన ఆక్సిజన్ స్థాయిలు, వేగంగా క్షీణిస్తున్న గుండె పనితీరు, పలు ఇతర అనారోగ్య సమస్యలతో ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి చేరుకున్నారని తెలిపారు. మధుమేహం సంబంధిత కిడ్నీ వ్యాధి, తీవ్రమైన ఊబకాయంతో బాధపడుతున్న ఆయనకు గుండె చుట్టూ పేరుకుపోయిన సుమారు 750 మిల్లీలీటర్ల ద్రవాన్ని విజయవంతంగా తొలగించినట్లు తెలిపారు. దీంతో గుండెపై ఒత్తిడి వెంటనే తగ్గి, గుండె పనితీరు క్రమంగా పునరుద్ధరించ బడిందని తెలిపారు.

## నిర్మల్ పట్టణంలో కోతుల పట్టివేత



నిర్మల్ జిల్లా, మే 21,(విజన్ ఆంధ్ర);ఈ రోజు నిర్మల్ పట్టణంలోని గాజులపేట్ ( వార్డ్ నెం. 21) లో 50 కోతులను పట్టుకొని కవ్వాల్ అటవీ ప్రాంతంలో విడిచిపెట్టనున్నట్లు నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి గారు తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని పట్టణ ప్రజలకు కొంత మేరకు కోతుల బెడద నుండి విముక్తి పొందుతారని మున్సిపల్ వైస్ చైర్మన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఇర్ఫాన్, నాయకులు ఖీజర్, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో డ్రైవర్స్ రెస్ట్ హాల్ ప్రారంభం



కొత్తగూడెం బ్యూరో మే 22(విజన్ ఆంధ్ర)కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో నూతనంగా నిర్మించిన డ్రైవర్స్ రెస్ట్ హాల్‌ను గురువారం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు ప్రారంభించారు. డ్రైవర్లకు మెరుగైన సౌకర్యాలు, విశ్రాంతికి అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు ఆధునిక సదుపాయాలతో ఈ రెస్ట్ హాల్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నూతన రెస్ట్ హాల్‌లో సౌకర్యవంతమైన సీటింగ్‌తో పాటు విశ్రాంతికి అనుకూలమైన వాతావరణం కల్పించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా డ్రైవర్లు మాట్లాడుతూ, తమ కోసం ప్రత్యేకంగా ఆధునిక సౌకర్యాలతో రెస్ట్ హాల్ ఏర్పాటు చేసిన జీఎం ఎం. షాలెం రాజుకు, సిబ్బంది సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఎస్‌వో టు జీఎం కోటిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం ఎం. షాలెం రాజు, ఎస్‌వో టు జీఎం కోటిరెడ్డి, ఏజీఎం (సివిల్) రామకృష్ణ, ఏజీఎం (ఫైనాన్స్) బీభత్స, వీకేసీఎం ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహారావు, డీవైఎస్ఈ రాజారాం, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, సీనియర్ పీఓ ఎం. మురళి, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, ఎస్సీ/ఎస్టీ వెల్ఫేర్ జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరరావు, ఇతర అధికారులు, యూనియన్ నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## నేడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం



కామారెడ్డి బ్యూరో మే 21 (విజన్ఆంధ్ర)ప్రజా ప్రతినిధులు , పాత్రికేయ మిత్రులు జిల్లా అధికారులు తదితరులను ఆహ్వానించిన జిల్లా కలెక్టర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి సమావేశం ఈ నెల 22న నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. ఈ సమావేశం 22-05-2026 శుక్రవారం ఉదయం 10.00 గంటలకు కామారెడ్డి పట్టణంలోని సత్య కన్వెన్షన్ హాల్‌లో జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల పురోగతి, 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, శాఖల సిబ్బందినీ ఆహ్వానిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.

## హోమ్ గార్డ్ దేవయ్య కుటుంబానికి రూ.30 లక్షల ఇన్సూరెన్స్ చెక్ అందజేత

### ఎస్పీ మహేష్ బి. గితే చేతుల మీదుగా పంపిణీ



రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 21 (విజన్ ఆంధ్ర):రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హోమ్ గార్డ్ దేవయ్య కుటుంబ సభ్యులకు రూ.30 లక్షల ఇన్సూరెన్స్ చెక్‌ను జిల్లా పోలీస్ అధికారులు అందజేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని డీసీఆర్‌బీలో విధులు నిర్వహిస్తున్న సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దేవయ్య మృతి చెందగా, ఆయనకు"ా×అం ధ్ధుఅని లో సాలరీ అకౌంట్ ఉండటంతో యాక్సిడెంటల్ డెత్ ఇన్సూరెన్స్ కింద మంజూరైన రూ.30 లక్షల చెక్‌ను బ్యాంక్ యాజమాన్యం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే చేతుల మీదుగా గురువారం కుటుంబ సభ్యులకు అందజేసింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసిన హోమ్ గార్డ్ దేవయ్య మృతి పోలీస్ శాఖకు తీరని లోటని పేర్కొన్నారు. దేవయ్య కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పోలీస్ సిబ్బంది, హోమ్ గార్డులు విధులు నిర్వహించే సమయంలో భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, ఆర్ఐ రమేష్, యాక్సిస్ బ్యాంక్ ప్రతినిధులు, దేవయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## .నేడు ఐ.డీ.ఓ సీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం



నిజామాబాద్, మే 21 :(విజన్ ఆంధ్ర )ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఇప్పటికే గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రజా పాలన సభలను విజయవంతంగా నిర్వహించగా, జిల్లా స్థాయి సమావేశాన్ని మరింత అట్టహాసంగా నిర్వహించేలా కలెక్టర్ ఇలా త్రిపాఠి మార్గ నిర్దేశంలో అధికారులు ఏర్పాట్లు చేశారు. ఉదయం 10.00 గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుండగా, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కానున్నారు. తుది ఏర్పాట్లను గురువారం సాయంత్రం జిల్లా రెవెన్యూ అధికారి గీత క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.

# ఉద్యోగులు సమయపాలన పాటించాలి

### ఐడీఓసీ కార్యాలయంలోని వివిధ శాఖలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం బ్యూరో మే 22(విజన్ ఆంధ్ర)ఐడీఓసీ కార్యాలయంలోని వివిధ శాఖల కార్యాలయాలను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన, క్రమశిక్షణ, ప్రజలకు అందించే సేవలపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్ జిల్లా విద్యాశాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ, పౌర సరఫరాల శాఖ, కార్మిక శాఖ, ఉపాధి కల్పన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లో సిబ్బంది హాజరు, విధుల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. తనిఖీల సందర్భంగా కలెక్టర్ ప్రతి కార్యాలయంలోని సీట్ల వద్దకు వెళ్లి అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఖాళీగా ఉన్న సీట్లను పరిశీలించి సంబంధిత ఉద్యోగులు ఇప్పటివరకు ఎందుకు విధులకు హాజరుకాలేదని అధికారులను ప్రశ్నించారు. సరైన కారణాలు తెలియజేయకుండా ఆలస్యంగా వస్తున్న సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని, ఈరోజు జీవితంలో కోత విధించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్, ప్రతి ఉద్యోగి ఉదయం 10:30 గంటలలోపు తప్పనిసరిగా కార్యాలయాలకు హాజరు కావాలని స్పష్టం చేశారు. విధులకు హాజరైన ప్రతి ఉద్యోగి హాజరు రిజిస్టర్‌లో తప్పనిసరిగా సంతకం చేయాలని సూచించారు. నిర్ణీత సమయానికి కార్యాలయాలకు రాకపోవడం లేదా హాజరు రిజిస్టర్‌లో సంతకం చేయని వారిని గైర్హాజరుగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వస్తారని, ఉద్యోగుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడకూడదని అన్నారు . ప్రతి శాఖలో అధికారులు, ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన, క్రమశిక్షణ, పారదర్శకత పెంపొందించేందుకు ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్‌లో ఉపాధి హామీ పనులు వేగవంతం

### -వేసవి ఇబ్బందులు లేకుండా ఉపాధి పనులకు ప్రత్యేక చర్యలు



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మే 20ఉపాధి హామీ పనులను స్వయంగా పర్యవేక్షిస్తున్న కలెక్టర్,జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, ఉపాధి హామీ పథకం (MGNREGS) మరియు చేయూత పింఛన్ల అమలుపై హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య రంగరాజన్ , జిల్లాల కలెక్టర్లు, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్, దేవ సహాయం, సంబంధిత శాఖల అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ మాట్లాడుతూ. గ్రామీణ ఉపాధి హామీ పనులను మరింత వేగవంతం చేయాలని, అర్హులైన ప్రతి కార్మిక కుటుంబానికి పని దినాలు పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధి, పచ్చదనం పెంపు, చెక్‌డ్యామ్‌లు, కాలువల శుభ్రత వంటి పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని సూచించారు. కూలీలకు పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స, విశ్రాంతి సౌకర్యాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, అదేవిధంగా ఉపాధి హామీ కూలీల వేతనాల చెల్లింపులు ఆలస్యం కాకుండా సకాలంలో జరగేలా పర్యవేక్షణ బలోపేతం చేయాలని సూచించారు. చేయూత పింఛన్ల పంపిణీపై ప్రత్యేకంగా దృష్టి సారించి అర్హులైన లబ్ధిదారులకు ప్రతి నెలా పింఛన్లు సక్రమంగా, పారదర్శకంగా అందేలా జిల్లా స్థాయిలో పటిష్ట పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉపాధి హామీ పనులు సమర్థవంతంగా, క్రమబద్ధంగా కొనసాగుతున్నాయని తెలిపారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలీలకు ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీ పనులు ప్రతిరోజూ ఉదయం 6 గంటలకేప్రారంభమయ్యేలా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కూలీలకు తాగునీరు, నీడ, భోజన విరామం, ప్రథమ చికిత్స వంటి అవసరమైన సౌకర్యాలు పనుల ప్రదేశాల్లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. అదేవిధంగా, ప్రతిరోజూ ఉదయం 6 గంటలకే తాను స్వయంగా ఉపాధి హామీ పనుల ప్రదేశాలను పర్యవేక్షిస్తున్నానని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాల్లో జరుగుతున్న పనుల నాణ్యత, కూలీల హాజరు, వేతనాల చెల్లింపుల పురోగతిని నిరంతరం పరిశీలిస్తూ, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. జిల్లా స్థాయిలో ఫీల్డ్ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ఉపాధి హామీ పథకం లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలు, పనుల పురోగతి, కూలీలకు కల్పిస్తున్న వసతుల వివరాలను రాష్ట్ర స్థాయి అధికారులకు సమగ్రంగా తెలియజేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఉపాధి హామీ పనుల పురోగతి, చేయూత పింఛన్ల పంపిణీ పరిస్థితులపై కూడా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ సమీక్షించి సంబంధిత వివరాలను వెల్లడించారు.

# ఉదయం 5:30 గంటలకే ఉపాధి పనులు ప్రారంభించాలి

### -కూలీలకు ఎక్కువ రోజులు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం,
### -ఉపాధి హామీ పథకం పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు,
### -జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మే21 ఉపాధి హామీ పథకం నరేగా కింద చేపడుతున్న వేజ్ కంపోనెంట్, మెటీరియల్ కంపోనెంట్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రణాళికలో ఉన్న అన్ని అభివృద్ధి పనులను వెంటనే గ్రౌండింగ్ చేసి, నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం అచ్చంపేటనియోజకవర్గంలోని లింగాల మండలం సూరారం గ్రామంలో ఉపాధి హామీ కూలీలు చేపడుతున్న వ్యవసాయానికి అనుబంధంగా భూమి చదును (ల్యాండ్ లెవెలింగ్) పనులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ పనులు జరుగుతున్న క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులు, ఉపాధి హామీ కూలీలతో పనుల వివరాలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించడంతో పాటు అభివృద్ధి పనులను సమర్థవంతంగా అమలు చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్రామంలో చేపట్టిన పనులు ఆలస్యం కాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, వేజ్ కంపోనెంట్ కింద కార్మికులకు ఎక్కువ రోజుల ఉపాధి కల్పించే పనులను ప్రాధాన్యంగా చేపట్టాలని, మెటీరియల్ కంపోనెంట్ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. చెరువుల అభివృద్ధి, కాలువల నిర్మాణం, గ్రామీణ రహదారుల మరమ్మతులు, వర్షపు నీటి నిల్వ పనులు, పచ్చదనం పెంపు కార్యక్రమాలు వంటి పనులను వేగంగా పూర్తి చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, నరేగా పథకం ఈ ఏడాది జూన్ 30 వరకు మాత్రమే కొనసాగుతుందని, జూలై 1 నుంచి కొత్తగా "వీబీజీ రామ్" పథకం అమల్లోకి రానుందని, కొత్త పథకం అమలుకు సంబంధించి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామాల్లో చేపట్టిన ప్రతి పనిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలనే ప్రాధాన్యంతో అమలు చేయాలని ఆయన తెలిపారు. కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, పనుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ కూలీలతో మాట్లాడి రోజుకి ఎంత కూలీ పడుతుంది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ రోజు ఉదయం 5:30 గంటలకు పనులు ప్రారంభించేసుకోవాలని, కూలీల వివరాలను అప్లోడ్ చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లింగాల తహసిల్దార్ వెంకట్, ఎంపీడీవో, మండల విద్యాధికారి బషీర్, సంబంధిత శాఖల అధికారులు, మండల స్థాయి సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన జిల్లా స్థాయి సమావేశాన్ని ఘనంగా నిర్వహించాలి

### -జిల్లా స్థాయిలో ప్రజాపాలనకు ఏర్పాట్లు,
### -సంక్షేమ పథకాల అమలుకు ప్రజాపాలన వేదిక,
### -జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మే 21రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా ప్రజలకు చేరవేసేందుకు శుక్రవారం నిర్వహించనున్న జిల్లా స్థాయి ప్రజాపాలన సమావేశాన్ని అత్యంత ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులకు సూచించారు. ఈ మేరకు గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో సమావేశ ఏర్పాట్లకు సంబంధించిన పలు కీలక అంశాలను వెల్లడించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని గగ్గలపల్లి తేజ కన్వెన్షన్ హాల్లో ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమయపాలనతో హాజరై సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ స్థాయి వరకు సమర్థంగా చేరేలా చర్యలు తీసుకోవడం, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడం ఈ సమావేశం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలతో ప్రభుత్వానికి మరింత అనుబంధాన్ని పెంపొందించే దిశగా ప్రజాపాలన కార్యక్రమం కీలక వేదికగా మారనుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తీరు, ప్రజలకు అందుతున్న సేవలపై సమగ్ర సమీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. వివిధ శాఖల మధ్య సమన్వయం పెంపొందించి ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం తీసుకురావడమే ప్రభుత్వ ఉద్దేశమని ఆయన వివరించారు. ఈ సమావేశానికి జిల్లా మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరుకానుండగా, జిల్లాలోని అన్ని శాఖల ఉన్నతాధికారులు కూడా పాల్గొననున్నట్లు వెల్లడించారు. సమావేశంలో ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, గ్రామస్థాయి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చర్చలు జరగనున్నాయని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పరిపాలనను మరింత పారదర్శకంగా, ప్రజలకు చేరువగా తీర్చిదిద్దడమే లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశం విజయవంతం కావడానికి ప్రతి శాఖ అధికారి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, ప్రజాప్రతినిధులతో సమన్వయం కొనసాగించాలని సూచించారు. సమావేశానికి హాజరయ్యే అధికారులు తప్పనిసరిగా సమయానికి చేరుకొని ఏర్పాట్లను పర్యవేక్షించాలని ఆదేశించారు.

## ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో కిడ్నీ రోగులకు మెరుగైన డయాలసిస్ ఆరోగ్య సేవలు

### మెడికల్ సూపర్నెంట్ ఉషారాణి



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మే 21 జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో అపెక్స్ కిడ్నీ కేర్ సంస్థ ద్వారా కిడ్నీ రోగులకు తప్పనిసరైన డయాలసిస్ సేవలు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా మెరుగ్గా అందుతున్నట్లు సూపర్డెంట్ డాక్టర్ టి. ఉషారాణి తెలిపారు. నాగర్ కర్నూల్ లో 2018 ఫిబ్రవరి నెలలో కిడ్నీ రోగులకు డయాలసిస్ ఆరోగ్యసేవలుప్రారంభమైనట్లుఆమెతెలిపారు. ప్రస్తుతము 10 మిషన్ తో కూడిన బెడ్లు అందుబాటులో ఉన్నాయని, అందులో 9 నెగటివ్ ఉన్నవారికి, ఒక మిషన్ తో కూడినబెడ్హెపటైటిస్-సి,హెపటైటిస్ బి పాజిటివ్ ఉన్నవారికి డయాలసిస్ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ డయాలసిస్ సేవలు ఆసుపత్రిలో గది నెంబర్ 44 లో ఉదయం 6 గంటల నుండి ప్రారంభమై రాత్రి 8 గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు. ఒక్కొక్క కిడ్నీ రోగి అవసరమైన వారానికి రెండు లేదా మూడుసార్లు తప్పక డయాలసిస్ చేస్తున్నట్లు తెలిపారు. కిడ్నీ రోజులకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా డయాలసిస్ అందడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పెన్షన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతిరోజు 25 నుండి 30 మంది వరకు డయాలసిస్ సేవలు చేస్తున్నట్లు తెలిపారు. ఒకరికి డయాలసిస్ చేయుటకు కనీసం నాలుగు గంటల సమయం పడుతుందని అన్నారు. అధిక ఒత్తిడి, షుగర్ వ్యాధులు నియంత్రణలో ఉంచుకోవాలని ఆమె సూచించారు. డయాలసిస్ రోగులు ఉప్పుతోపాటు నీటిని తాగడం నియంత్రణలో ఉండాలని సూచించారు. వీరికి మెరుగైన ఆరోగ్య సేవలు అందించుటకు నెఫ్రాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ షబానా అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెఫ్రాలజిస్ట్ డాక్టర్ షబానా,సహాయ సంచాలకులు సీజే వసంత్ కుమార్,ఆర్.ఎం. ఓ.లు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ రవి శంకర్,నర్సింగ్ సూపర్డెంట్ మంజుల, నర్సింగ్ అధికారి ఎం.ఆనంద్,డయాలసిస్ కేంద్ర ఇన్చార్జ్ వినోద్,సిబ్బంది శ్రీశైలం,కృష్ణా,శ్రీకాంత్, విద్య, శిరీష,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## రూ.23 లక్షల నిధుల దుర్వినియోగంపై విచారణ



కామారెడ్డి బ్యూరో మే 21(విజన్ఆంధ్ర) కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలం పెద్దమల్లారెడ్డి గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై జడ్పీ సీఈఓ చందర్ నాయక్ విచారణ జరిపారు. ప్రజావాణిలో సోమవారం గ్రామానికి చెందిన పంచాయతీ వార్డు సభ్యులు వడ్ల శ్రీనివాస్, మంద ఎల్లం రాజు, నట్ట లింగం లు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీనిపై జడ్పీ సీఈఓ ను విచారణాధికారిగా కలెక్టర్ నియమించారు. ఈ మేరకు గురువారం సీఈఓ చందర్ నాయక్ పెద్దమల్లారెడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయంలో విచారణ జరిపారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలు 25 అంశాలపై విచారణ జరిపినట్లు చందర్ నాయక్ తెలిపారు. పంచాయతీ నిధుల నుండి సర్పంచ్ సాయాగౌడ్ భార్య మంజుల, ఉప సర్పంచ్ చైతన్య కొండల్ రెడ్డి, మరో వ్యక్తి ధర్మాగల్ల సాయి కార్తీక్ ల పేరిట నిధులను డ్రా చేసినట్లు వచ్చిన ఆరోపణలపై విచారించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ కొన్ని పొరపాట్లు జరిగాయని, వాటిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని విలేకరులకు తెలిపారు. విచారణలో ఎంపిడివో రాజ్ కిరణ్ రెడ్డి, ఫిర్యాదుదారులు వడ్ల శ్రీనివాస్, మంద ఎల్లం రాజు, నట్ట లింగం, సర్పంచ్ కోడూరి సాయాగౌడ్, ఉప సర్పంచ్ చైతన్య కొండల్ రెడ్డి, కార్యదర్శి లక్ష్మి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్ సెటీ శిక్షణతో యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి

### ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చిన కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 21 (విజన్ ఆంధ్ర):గ్రామీణ యువతీ యువకులు నైపుణ్య శిక్షణను వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ, బ్యాంకుల సహకారంతో ఆర్ సెటీ (రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్) ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్‌లో ఏర్పాటు చేసిన శిక్షణా కేంద్రాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసిన కలెక్టర్, శిక్షణ గదులు, వసతి సదుపాయాలను పరిశీలించారు. మగ్గం వర్క్ శిక్షణ పొందుతున్న అభ్యర్థులు తయారు చేసిన వస్త్రాలను పరిశీలిస్తూ వారి శిక్షణ విధానం, ప్రతిరోజు శిక్షణ సమయాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మగ్గం వర్క్ కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. యువజన క్రీడా వారోత్సవాలు ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గతంలో ఆర్ సెటీ కేంద్రాలు ఉమ్మడి జిల్లా కేంద్రాలకు మాత్రమే పరిమితమయ్యాయని, ఇప్పుడు రాజన్న సిరిసిల్ల జిల్లాలో కూడా ఈ సదుపాయం అందుబాటులోకి రావడం యువతకు ఉపయోగకరమని పేర్కొన్నారు. ఉచిత వసతి, భోజనం, శిక్షణ అవకాశాలను యువత పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను స్వయం ఉపాధి రంగంలో వినియోగిస్తూ ఆర్థిక స్వావలంబన సాధించాలని, భవిష్యత్తులో మరికొంతమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మార్కెట్ అవసరాలు, పరిశ్రమల డిమాండ్‌కు అనుగుణంగా కొత్త కోర్సులను ప్రవేశపెట్టి ఏడాది పొడవునా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, యూబీఐ డీజీఎం నటరాజ్, ఏజీఎం శ్రీనివాసరావు, ఎల్‌డీఎం మల్లికార్జునరావు, శిక్షణ కేంద్రం ప్రతినిధులు, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ విద్యుత్ నిల్వతో సింగరేణికి ఆర్థిక లాభాలు

## మిగులు సోలార్ విద్యుత్తుకు విలువ తెచ్చిన బీఈఎస్ఎస్ నాలుగు నెలల్లోనే రూ.26 లక్షల ఆదా చేసిన సింగరేణి

కొత్తగూడెం బ్యూరో మే 22(విజన్ ఆంధ్ర)రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలోనే తొలిసారిగా సింగరేణిలో ఏర్పాటు చేసిన బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (బీఈఎస్ఎస్) సత్ఫలితాలను ఇస్తోంది. పగటిపూట ఉత్పత్తి అయ్యే మిగులు సోలార్ విద్యుత్తును ఉచితంగా గ్రిడ్‌కు సరఫరా చేయకుండా బ్యాటరీల్లో నిల్వ చేసి అవసరమైన సమయంలో వినియోగించడం ద్వారా సింగరేణి సంస్థకు ఆర్థిక లాభాలు చేకూరుతున్నాయి. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు నాలుగు నెలల క్రితం మందమర్రి ఏరియాలోని 28 మెగావాట్ల సోలార్



ప్లాంట్‌కు అనుబంధంగా 1 మెగావాట్ సామర్థ్యం గల బీఈఎస్ఎస్ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. ఇందుకోసం సింగరేణి సంస్థ రూ.2.5 కోట్లను వెచ్చించింది. సింగరేణి సంస్థ ఇప్పటికే 8 ప్రాంతాల్లో 245.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది. వీటిలో 147 మెగావాట్ల ప్లాంట్లను ఓపెన్ యాక్సెస్ ప్లాంట్లుగా, 98.50 మెగావాట్ల ప్లాంట్లను ఇన్‌హౌజ్ ప్లాంట్లుగా తెలంగాణ విద్యుత్ గ్రిడ్‌కు అనుసంధానం చేసింది. ఇన్‌హౌజ్ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తును స్థానిక అవసరాలకు వినియోగించిన తర్వాత మిగిలిన విద్యుత్తుకు డిస్కమ్ నుంచి ఎటువంటి చెల్లింపులు ఉండవు. దీంతో వేలాది యూనిట్ల మిగులు విద్యుత్తు ఉచితంగా గ్రిడ్‌కు వెళ్లేది. ఈ పరిస్థితిని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో మందమర్రి ప్లాంట్‌లో ప్రయోగాత్మకంగా బీఈఎస్ఎస్‌ను ఏర్పాటు చేశారు. మందమర్రి 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ మందమర్రి, శ్రీరాంపూర్ ప్రాంతాల గనులు, కాలనీలకు అవసరమైన విద్యుత్తును అందిస్తోంది. స్థానిక అవసరాలకు మించి మిగిలిన విద్యుత్తును బీఈఎస్ఎస్ ద్వారా నిల్వ చేసి అవసరమైనప్పుడు వినియోగిస్తున్నారు. జనవరి నుంచి ఇప్పటి వరకు 3,35,485 యూనిట్ల విద్యుత్తును నిల్వ చేసి వినియోగించడం ద్వారా సింగరేణికి రూ.25,66,460 ఆర్థిక లాభం చేకూరింది. ఒక మెగావాట్ సామర్థ్యం గల బీఈఎస్ఎస్ యూనిట్ ద్వారా ఇంత పెద్ద మొత్తంలో విద్యుత్తు ఆదా కావడం విశేషమని సింగరేణి యాజమాన్యం తెలిపింది. పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మరిన్ని ప్రాజెక్టులను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించింది.

# రైతులకు ఇబ్బందులు రాకుండా.. అధికారులు పరివేక్షణ చేయాలి

### – జిల్లా అదనపు కలెక్టర్ వినోద్ కుమార్

వనపర్తి మే 21 (విజన్ ఆంధ్ర బ్యూరో ):రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ ఆదేశించారు.

గురువారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గోపాల్‌పేట ఐకేపీ కేంద్రం, గోపాల్‌పేట గోదాం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రం, ఏదుట్ల గ్రామంలోని లక్ష్మీ వెంకటేశ్వర రైస్ మిల్లును పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమీక్షించిన అదనపు కలెక్టర్, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని సక్రమంగా తూకం వేసి, నాణ్యత ప్రమాణాలను పాటించాలని తెలిపారు.

అలాగే రైస్ మిల్లులు మరియు గోదాముల వద్ద అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించిన ఆయన, ధాన్యం దిగుమతి ప్రక్రియలో ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు ఎక్కువసేపు వేచి ఉండకుండా త్వరితగతిన అన్‌లోడింగ్ నిర్వహించాలని సూచించారు. ధాన్యం రవాణా, నిల్వ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహిస్తూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని పేర్కొన్నారు.

# యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి –జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 21 (విజన్ ఆంధ్ర)ఈ నెల 24వ తేదీన ఆదివారం నిర్వహించనున్న యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో పరీక్షల నిర్వహణపై కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హన్మకొండ జిల్లాలో మొత్తం 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 4,075 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని పేర్కొన్నారు. పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పరీక్షల నిర్వహణ కోసం 10 మంది లోకల్ ఇన్‌స్పెక్టర్లు, ఇన్‌స్పెక్టింగ్ అధికారులు, 10 మంది సూపర్వైజర్లను నియమించినట్లు తెలిపారు. న్యూఢిల్లీకి చెందిన ప్రైవేట్ సెక్రటరీ శుభం గౌడ్ సెంట్రల్ లెవెల్ ఇన్‌స్పెక్షన్ ఆఫీసర్‌గా, కే వరుణ్ రెడ్డి, ఐఏఎస్, సీఎండీ, టీజీఎన్‌పీడీసీఎల్ రాష్ట్ర స్థాయి అబ్జర్వర్‌గా వ్యవహరిస్తారని వెల్లడించారు. ఆదివారం ఉదయం 9:30 గంటల నుండి 11:30 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 గంటల నుండి 4:30 గంటల వరకు రెండు



సెషన్లలో పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. లిపరీక్ష ప్రారంభానికి 30 నిమిషాల ముందే పరీక్షా కేంద్రాల ప్రధాన గేట్లు మూసివేయబడతాయని, అనంతరం ఒక్క నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులను అనుమతించబోమని స్పష్టం చేశారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు ఎలాంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, గడియారాలు తీసుకురావద్దని సూచించారు. హాల్ టికెట్‌తో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన ఫోటో ఐడీ కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రవి, జిల్లా రెవెన్యూ అధికారి రమేష్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల వివరాలు

ఈ నెల 24వ తేదీన నిర్వహించనున్న యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలకు హన్మకొండ జిల్లాలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల వివరాలు ఇవే:

1. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, హన్మకొండ
2. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (మరో కేంద్రం), హన్మకొండ
3. సెయింట్ గాబ్రియేల్ హైస్కూల్, ఫాతిమా నగర్
4. న్యూ సైన్స్ డిగ్రీ కాలేజ్, అదాలత్ సమీపం, హంటర్ రోడ్
5. ఎస్సార్ నేషనల్ హైస్కూల్, అడ్వకేట్స్ కాలనీ, హన్మకొండ
6. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, వడ్డేపల్లి, హన్మకొండ
7. శ్రీ గాయత్రి డిగ్రీ & పీజీ కళాశాల, ప్రభుత్వ ఐటీఐ ఎదురుగా, ములుగు రోడ్
8. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, భద్రకాళి దేవాలయం సమీపం, రంగంపేట
9. లాల్ బహదూర్ కళాశాల, హన్మకొండ
10. ప్రభుత్వ జూనియర్ కళాశాల, అశోక్ థియేటర్ సమీపం, హన్మకొండ.

# అక్రమ మట్టి తవ్వకాలపై పోలీసుల దాడులు

## 2 ట్రాక్టర్లు, జేసీబీ స్వాధీనం

వేములవాడ, మే 21 (విజన్ ఆంధ్ర):వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మట్టి తవ్వకం, రవాణా నిర్వహిస్తున్న వారిపై పోలీసులు చర్యలు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం, బుధవారం తెల్లవారుజామున సుమారు 5 గంటల సమయంలో వేములవాడ అర్బన్ మండలంలోని చంద్రగిరి గ్రామ పరిసర ప్రాంతంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు ట్రాక్టర్లు, ఒక జేసీబీ సహాయంతో అక్రమంగా మట్టి లోడ్ చేస్తున్నట్లు గుర్తించారు. వాహనాలను ఆపి మట్టి రవాణాకు సంబంధించిన అనుమతి పత్రాలు చూపించాలని పోలీసులు కోరగా, సంబంధిత వ్యక్తులు ఎటువంటి చెల్లుబాటు అయ్యే పత్రాలు సమర్పించలేకపోయారు. అనంతరం మధ్యవర్తుల సమక్షంలో విచారణ చేపట్టగా, అక్రమంగా మట్టి తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తూ విక్రయిస్తున్నట్లు నిందితులు అంగీకరించినట్లు తెలిపారు. ఈ ఘటనలో 2 ట్రాక్టర్లు, 1 జేసీబీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు డ్రైవర్లు, ముగ్గురు వాహన యజమానులను గుర్తించి వారి పై చట్టపరమైన చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అక్రమ మట్టి తవ్వకాలు, రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

# ధాన్యం అన్‌లోడింగ్ వేగవంతం చేయాలి

### – కలెక్టర్ గరిమ అగ్రవాల్

## హమాలీల సంఖ్య పెంచాలని అధికారులకు ఆదేశం



రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 21(విజన్ ఆంధ్ర):జిల్లాలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మిల్లుల వద్ద నిల్వ ఉన్న ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గురువారం నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో పాటు పౌర సరఫరాలు, సహకార, గ్రామీణాభివృద్ధి, మెప్మా, వ్యవసాయ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ధాన్యం సేకరణ, తూకం వేసిన బస్తాల తరలింపు, వాహనాల సమన్వయం, హమాలీల అందుబాటు, మిల్లుల్లో అన్‌లోడింగ్, ఆన్‌లైన్ ట్యాబ్ ఎంట్రీలు వేగవంతం చేయడం వంటి అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఇప్పటికే లారీలు, ట్రాక్టర్ల ద్వారా మిల్లులు మరియు అపారెల్ పార్క్‌కు తరలించిన ధాన్యాన్ని త్వరితగతిన అన్‌లోడ్ చేయాలని ఆదేశించారు. మిల్లుల వద్ద ఎన్ని వాహనాలు నిల్వలో ఉన్నాయో సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. గన్నీ బ్యాగులు తగినంతగా అందుబాటులో ఉంచాలని సూచించిన కలెక్టర్, వర్షాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేసిన ధాన్యం తడవకుండా టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు.

# పోలీస్ పరేడ్ గ్రౌండ్ అధీనంలో ఉన్న క్రీడా మైదానాన్ని తిరిగి ప్రజలకు అందుబాటులోకి తేవాలి

## క్రీడా మైదాన పరిరక్షణ సమితి

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి మే 21 విజన్ ఆంధ్రజిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ అధీనంలో ప్రస్తుతం ఉన్న క్రీడా మైదానాన్ని తిరిగి క్రీడాకారులు, యువత మరియు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ నేడు మైనారిటీ ఫంక్షన్ హాల్ నందు రౌండ్ టేబుల్ సమావేశ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన యువజన నాయకులు, క్రీడాకారులు మాట్లాడుతూ గతంలో ఈ మైదానం కోసం చాలా పోరాటాలు నిర్వహించడం జరిగిందని, అంతేకాకుండా ఈ మైదానం ద్వారా అనేక మంది యువకులు వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందారు. ప్రస్తుతం ఆ మైదానం ప్రజలకు అందుబాటులో లేకపోవడం వల్ల యువత క్రీడలకు



దూరమవుతున్నారు. ప్రభుత్వం యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలని చెబుతుండగా, మరోవైపు అందుబాటులో ఉన్న క్రీడా మైదానాలు పరిమితం కావడం ఆందోళనకర విషయం. ఉదయం, సాయంత్రం సమయాల్లో వందలాది మంది యువకులు వ్యాయామం, పరుగు, క్రీడల సాధన కోసం ఈ మైదానాన్ని ఉపయోగించేవారు. ఇప్పుడు సరైన మైదానం లేక ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి జిల్లా అధికారులు, పోలీస్ శాఖ వెంటనే స్పందించి పోలీస్ పరేడ్ గ్రౌండ్ అధీనంలో ఉన్న క్రీడా మైదానాన్ని తిరిగి ప్రజలకు, క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నామని, యువత భవిష్యత్తు దృష్ట్యా ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. డిమాండ్లు:క్రీడా మైదానాన్ని ప్రజలకు తిరిగి అందుబాటులోకి తేవాలియువతకు ఉదయం, సాయంత్రం క్రీడల సాధనకు అనుమతి ఇవ్వాలిమైదానంలో ప్రాథమిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలి జిల్లా స్థాయి క్రీడా అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

ఈ సందర్భంగా కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.

గౌడిసెల కార్తీక్,ఆత్మకూరి చిరంజీవి, గౌరవ అధ్యక్షులుగాబుజాడి కుమార్ అధ్యక్షులు, పెందుర్ ప్రణయ్, బండారు శుశాంక్ ఉపాధ్యక్షులు, ఎదునూరి సాయి కిరణ్ ప్రధాన కార్యదర్శి, అదిల్ బిన్ మన్సూర్, అడే సౌమిత్ సహాయ కార్యదర్శులు, ఆఫీజ్ కోశాధికారి గా ఎన్నుకోవడం జరిగింది.

# జనగణన నమోదు చేపడుతున్న ఎన్యూమరేటర్లకు సంహరించాలి

### - సర్పంచ్ మల్లం కనుకవ్వ ఐలయ్య



సిద్దిపేట అర్బన్ మే 21 (విజన్ ఆంధ్ర) : భారత జనగణన నమోదు ప్రక్రియలో సామాజిక సంక్షేమం, ప్రాంతీయ అవసరాల గుర్తింపు, భవిష్యత్తు ప్రణాళికలో కుటుంబ సభ్యుల వివరాలు, నివాస పరిస్థితులవంటివి కచ్చితంగా ఎన్యూమరేటర్లకు ఇచ్చి అధికారులకు సహకరించే విదంగా సాంస్కృతిక కళ రూపంలో తెలియజేయాలని, జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆదేశానుసారం, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బిజ్జూరి రవి కుమార్ సూచించారని తెలంగాణ సాంస్కృతిక సారధి కళా బృందం పిల్లిట్ల శ్యామ్ సుందర్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కుకునూర్ పల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ మల్లం కనుకవ్వ ఐలయ్య ఆధ్వర్యంలో గజ్వేల్ డివిజన్ తెలంగాణ సాంస్కృతిక సారధి కళా బృందం పిల్లిట్ల శ్యామ్ సుందర్ టీమ్, కళరూపంలో వివరించి గ్రామ ప్రజలకు అవగహన కలిపించారు. ఈ కార్యకమాన్ని ఉద్దేశించి సర్పంచ్ కనుకవ్వ ఐలయ్య మాట్లాడుతూ జనగణన నమోదు చేయు పక్రియలో ఏవైనా సందేహాలు ఏర్పడినప్పుడు ఉన్నతాధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలని అన్నారు అందుకు మావంతు సహకారం కూడా మీకు ఉంటుందని తెలిపారు. అనంతరం ఇదే నియోజకవర్గంలోని కొండపాక మండలం కేంద్రంలో కూడా జనగణనపై కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుకునూర్ పల్లి మండల తహసీల్దార్ తో పాటు సిబ్బంది, ఎన్యూమరేటర్స్, పంచాయితీ పాలకవర్గం, పంచాయితీ కార్యదర్శి స్వప్న,కొండపాక జీ పి ఓ శ్రీనివాస్ రెడ్డి, కళకారులు సనువాల కనకయ్య, గెంటే హరిప్రసాద్, తండ బిక్షపతి, పిన్నింటి రత్నం,పన్నీరు శ్రీనివాస్, ఎల్ల సిద్దులు, రాచపల్లి శైలజ గ్రామస్తులు పాల్గొని విజవంతం చేశారు.

# విద్యార్థులు వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా, మే 21,(విజన్ ఆంధ్ర); వేసవి శిక్షణా శిబిరాలను విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మామడ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవి) లో కొనసాగుతున్న వేసవి శిక్షణా శిబిరాన్ని (సమ్మర్ క్యాంప్) జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంప్‌లో విద్యార్థినులకు నేర్పిస్తున్న వివిధ రకాల నైపుణ్యాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమ్మర్ క్యాంప్ ల ద్వారా విద్యార్థులకు డాన్స్, పాటలు, యోగా, పెయింటింగ్, ఆటలు, కళలు తదితర అంశాల్లో శిక్షణ ఇస్తారని, విద్యార్థులు ఈ అవకాశం ఉపయోగించుకోవాలని అన్నారు. విద్యార్థులకు కలెక్టర్ స్వయంగా ప్రయోగాత్మకంగా పాఠాలు బోధించారు. కేవలం పుస్తకాల్లోని చదువే కాకుండా, నిత్య జీవితంలో విషయాలను ఎలా అర్థం చేసుకోవాలో ఉదాహరణలతో వివరించారు. అనంతరం విద్యార్థినులకు కొన్ని ప్రశ్నలు వేసి, వారి విద్యా సామర్థ్యాలు, నైపుణ్యాలను పరీక్షించారు. బాలికలు ఉత్సాహంగా సమాధానాలు చెప్పడంతో వారిని ప్రత్యేకంగా అభినందించారు. వేసవి సెలవులను వృథా చేయకుండా, ఇలాంటి శిక్షణా శిబిరాల ద్వారా కొత్త విషయాలను నేర్చుకుని ఉత్తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థినుల భద్రత, వారికి అందుతున్న వసతులు, తాగునీరు మరియు భోజన సదుపాయాలపై పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతంగా పూర్తి చేయాలి

### – జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా, మే 21,(విజన్ ఆంధ్ర); జిల్లాలో వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, జిల్లాలో కొనసాగుతున్న వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇప్పటి వరకు జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం, తూకం వేసిన ధాన్యం ఎంత ఉందో వాకబు చేశారు. తగినంత మంది హమాలీలు, లారీల ద్వారా ఎప్పటికప్పుడు ధాన్యాన్ని గోదాములకు తరలిస్తూ ఉండాలన్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, డిఎం మార్క్ ఫెడ్ మహేష్, డిఆర్డిఓ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యశారద

వరంగల్ జిల్లా ప్రతినిధి మే21(విజన్ ఆంధ్ర);–వరంగల్ జిల్లా కేంద్రంలోని చెన్నారావుపేట మండలం పాపయ్యపేటలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, నెక్కొండలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, జెడ్పీ సీఈఓ రామ్‌రెడ్డి, డీసీఓ నీరజ, డీఎం సివిల్ సప్లైస్ సంధ్యారాణి, డీసీఎస్ఓ కిష్టయ్య, డీఆర్‌డీఓ నాగ పద్మజ , వ్యవసాయ శాఖ అధికారితదితర అధికారులు పాల్గొన్నారు. పాపయ్యపేట ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సెంటర్ ఇన్‌చార్జ్‌లకు సూచించారు. రైస్ మిల్లర్లపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాధాకృష్ణ రైస్ మిల్లును కూడా సందర్శించారు. అక్కడి పరిస్థితులను పరిశీలించి, రైతుల ధాన్యాన్ని దించడంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని రైస్ మిల్ యజమానికి సూచించారు. అనంతరం నెక్కొండలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈసారి మొక్కజొన్న దిగుబడి అధికంగా వచ్చినందున



రైతులకు ఇబ్బందులు కలగకుండా హమాలీల సంఖ్యను పెంచి, సరుకు సురక్షితంగా గోదాములకు చేరేలా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో రైతులకు తాగునీరు, నీడ వంటి మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ సెంటర్ ఇన్‌చార్జ్‌లకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన

### – ఎమ్మెల్యే పాయల్ శంకర్



అదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 21, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తన క్యాంప్ ఆఫీస్ లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొత్తం 28 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు ఆరోగ్య అత్యవసర పరిస్థితుల కారణంగా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. స్థానికంగా సరైన వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోవడంతో చాలా కుటుంబాలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని, దీనివల్ల వారు అప్పుల పాలై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కనీసం బాధిత కుటుంబాలు చేసిన వైద్య ఖర్చుల్లో 50 శాతం మొత్తాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం అందుతున్న సహాయం చాలాచోట్ల తక్కువగా ఉండటంతో బాధిత కుటుబాలకు పూర్తిస్థాయి ఊరట కలగడం లేదని ఆయన పేర్కొన్నారు. పేద ప్రజలకు అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యత అని, ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రతి కుటుంబానికి మరింత సహాయం అందేలా ప్రభుత్వం స్పందించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు జోగు రవి. కరుణాకర్ రెడ్డి. రమేష్. సతీష్.

# దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ

**–జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కాట్పల్లి నగేష్ రెడ్డి**

**– రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు.**





నిజామాబాద్ మే21:( విజన్ ఆంధ్ర ) దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన మహనీయుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి కొనియాడారు. అలాంటి మహా నాయకున్ని కోల్పోవడం దేశానికి తీరని లోటు అన్నారు. దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన రాజీవ్ గాంధీ వర్ధంతిని జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందన్నారు. భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, వినాయక నగర్లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పీసీసీ ఆదేశాల మేరకు నిజామాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో నగేష్ రెడ్డి, నగర మేయర్ ఉమారాణి చేతుల మీదుగా పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి మాట్లాడుతూ, ఇందిరా గాంధీ ఉగ్రవాదుల చేతిలో మరణించిన తర్వాత 1984 రాజీవ్ గాంధీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశంలో పెను మార్పులు తీసుకురావడం జరిగిందని, మహాత్మా గాంధీ ఆశయం మేరకు గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కొరకు నేరుగా గ్రామపంచాయతీలకు నిధులు వచ్చే విధంగా 73, 74 వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ హోదా కల్పించారనీ నగేష్ రెడ్డి అన్నారు. అదేవిధంగా 1988లో 61వ రాజ్యాంగ సవరణ ద్వారా దేశంలోని యువకులకు ఓటు హక్కును పొందే వయసు 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల కు తగ్గించారని దీని వల్ల దేశంలోని యువతకు ప్రత్యక్ష రాజకీయాల్లో భాగస్వామ్యం అయ్యే అవకాశం లభించిందని ఇది రాజీవ్ గాంధీ ఆలోచన విధానానికి నిదర్శనమని ఆయన అన్నారు. టెలి కమ్యూనికేషన్ రంగాన్ని అభివృద్ధి చేసింది రాజీవ్ గాంధీ అని, దేశంలో జపాన్ టెక్నాలజీతో మారుతి నానో కారు ను ప్రవేశపెట్టింది రాజీవ్ గాంధీ ప్రోత్సాలంతోనేనని అన్నారు. 1991లో తమిళనాడులోని పెరంబదూరులో తీవ్రవాదులు రాజీవ్ గాంధీని చంపడం జరిగిందని, రాజీవ్ గాంధీని హతమార్చిన ఈరోజు ను ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవం గా ప్రకటిస్తున్నామని, ఆయన సేవలను, ఆశయాలను దేశ ప్రజలు ముందుకు తీసుకు వెళ్లే విధంగా కృషి చేయాలని నగేష్ రెడ్డి పిలుపునిచ్చారు. రాజీవ్ గాంధీ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన కుటుంబమని, రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను దేశ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నటికి మర్చిపోలేరని నగేష్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళుతుందని, రాబోయే రోజుల్లో బడుగు బలహీన వర్గాల పక్షాన కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. కచ్చితంగా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి రాహుల్ గాంధీని ప్రధానిగా చేస్తామని నగేష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అంతేకాదు, యువతకు రాజకీయాల్లో భాగస్వామ్యం ఉండాలని, ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుండి 18 ఏళ్లకు తగ్గించిన ఘనత కూడా ఆయనదే. పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా గ్రామాలకు స్వయంప్రతిపత్తిని, అధికారాలను కట్టబెట్టారన్నారు. దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న తరుణంలో, ఉగ్రవాదం రూపంలో ఆయనను మనం కోల్పోయాం. ఆయన మరణం దేశానికి తీరని లోటు. అందుకే, రాజీవ్ గాంధీ బలిదానానికి గుర్తుగా ప్రతి ఏటా మే 21ని మనం జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవం గా జరుపుకుంటున్నాం. హింస, ఉగ్రవాదం వల్ల సమాజానికి నష్టమే తప్ప లాభం లేదని చాటిచెప్పడమే ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశం. కాంగ్రెస్ భవన్‌లో మనం కేవలం ఆయనను స్మరించుకోవడమే కాదు... ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ప్రతిజ్ఞ చేయాలి. శాంతి, ఐక్యత, ఆధునిక సాంకేతికతతో కూడిన భారతదేశాన్ని నిర్మించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, జిల్లా కాంగ్రెస్ కోశాధికారి భక్తవత్స లం నాయుడు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తారా చాంద్, కంజర్ రవి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, సీనియర్ నాయకులు మీసాల సుధాకర్, జావీద్ అక్రమ్, నగర కాంగ్రెస్ కోశాధికారి సకినాల శివ ప్రసాద్, శంభుని గుడి చైర్మన్ మధు, జెండా గుడి ఛైర్మన్ లవంగ ప్రమోద్, అదే ప్రవీణ్, బంటు బలరాం, రాజ్ గగన్ లు పాల్గొన్నారు.

# గ్రామాలలో ట్రాన్స్ జెండర్ల రాకపై నిషేధం ఎత్తివేతకు అంగీకారం

**–కలెక్టర్ చొరవతో కుదిరిన సయోధ్య**

**–రాష్ట్రంలోనే తొలిసారిగా సర్పంచ్ లు, ట్రాన్స్ జెండర్లతో సమావేశం**





నిజామాబాద్, మే 21 :( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ జిల్లాలోని ఆయా గ్రామాలలో ఇటీవల ట్రాన్స్ జెండర్ల రాకపై గ్రామ కమిటీలు నిషేధం విధిస్తూ తీసుకున్న నిర్ణయం విషయమై జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి మానవతా దృక్పథంతో స్పందిస్తూ సమస్యకు పరిష్కారం చూపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి ట్రాన్స్ జెండర్లు, గ్రామ సర్పంచ్ లతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. సిరికొండ మండలం మైలారం గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న సంఘటనతో పాటు మరికొన్ని గ్రామాల్లో జరిగిన ఉదంతాలపై ఎంతో సంయమనంతో కలెక్టర్ ఇరు వర్గాల వాదనలు విన్నారు. వివాహాది శుభకార్యాలు, గృహ ప్రవేశాలు, వ్యాపార ప్రారంభోత్సవాలు వంటి సమయాలలో ట్రాన్స్ జెండర్లు గ్రామాల్లోకి వచ్చి బలవంతంగా పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు ఇచ్చేందుకు నిరాకరిస్తే అనుచిత ప్రవర్తనతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయా గ్రామాల సర్పంచ్ లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ట్రాన్స్ జెండర్ల వేషధారణలో కొంతమంది నకిలీలు సైతం వస్తున్నారని, వారి వల్ల మరింతగా ఇబ్బందులు పడాల్సి వస్తోందని అన్నారు. అందువల్లే గ్రామస్తుల ఏకాభిప్రాయం మేరకు ట్రాన్స్ జెండర్ల రాకపై నిషేధం విధిస్తూ తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. అయితే ఈ బహిష్కరణ నిర్ణయాల వల్ల తాము గ్రామాలకు వెళ్లలేకపోతున్నామని, తమ గౌరవానికి భంగం కలుగుతోందని, జీవనోపాధి కోల్పోయామని ట్రాన్స్ జెండర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తమ వేషధారణలో కొంతమంది నకిలీలు వ్యవహరిస్తున్న అసంబద్ధ వైఖరి కారణంగా తమపై ఆంక్షలు విధించడం భావ్యం కాదని ఆవేదన వెలిబుచ్చారు. ఇరువర్గాల వాదనలు విన్న మీదట కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇరువర్గాలకు ఆమోదయోగ్యమైన రీతిలో సయోధ్య కుదిర్చారు. నకిలీల బెడదను నివారించేందుకు అర్హత కలిగిన వాస్తవంగా ట్రాన్స్ జెండర్లు అయిన వారికి సమగ్ర నిర్ధారణ చేసి జిల్లా సంక్షేమ శాఖ ద్వారా గుర్తింపు కార్డులు మంజూరు చేస్తామని అన్నారు. ఈ ఐ.డీల ద్వారా నకిలీలను సులభంగా గుర్తిస్తూ, వారి బెడదను నివారించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ట్రాన్స్ జెండర్లు గ్రామాలకు వెళ్లినప్పుడు బలవంతపు వసూళ్లతో ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని, ఇష్టపూర్వకంగా ఇచ్చినది తీసుకోవాలని ట్రాన్స్ జెండర్లకు హితవు పలికారు. సమాజంలో అనేక మంది ట్రాన్స్ జెండర్లను శివాసత్తులుగా కొలుస్తూ, తమకు తోచిన మేరకు డబ్బులు ఇస్తుంటారని, ఆ గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని హితవు పలికారు. ఇకపై ఎక్కడ కూడా బలవంతంగా డబ్బులు డిమాండ్ చేయవద్దని సూచించారు. ఇందుకు ట్రాన్స్ జెండర్లు అంగీకరిస్తూ, ఇకపై తమ ప్రవర్తనను పూర్తిగా మార్చుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామాలలో వారి రాకపై నిషేధం విధిస్తూ ఏర్పాటు చేసిన బ్యానర్లు, ఫ్లెక్సీలను తొలగించి, ఆంక్షలను ఎత్తివేసేందుకు గ్రామ సర్పంచ్ లు అంగీకారం ప్రకటించారు. ఎంతో సున్నితమైన సమస్యను కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రత్యేక చొరవ చూపి తనదైన శైలిలో పరిష్కరించడం పట్ల ట్రాన్స్ జెండర్లు, సర్పంచ్లు జిల్లా పాలనాధికారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు, నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ యాదవ్, డీ.డబ్ల్యూ.ఓ పద్మ, ఏ.ఓ రాజబాబు, డీఎల్పీఓలు, ట్రాన్స్ జెండర్లు, ఆయా గ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నారు.

## కోలేటి భవాని శంకర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం



పినపాక, మే21(విజన్ ఆంధ్ర):మంత్రి తుమ్మల వీరాభిమాని మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కోలేటి భవాని శంకర్ కుటుంబాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం పరామర్శించారు. అనారోగ్యం కారణంగా గురువారం రాత్రి కోలేటి భవాని శంకర్ సతీమణి విజయలక్ష్మి మృతి చెందారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం, గురువారం భవాని శంకర్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనారోగ్య కారణాలు, వివరాలు తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గొడిశాల రామనాథం, కార్యదర్శి బోడ రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడుముల లక్ష్మిరెడ్డి, అచ్చ నవీన్, స్వతంత్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక అభివృద్ధికి యువ ఇన్ఫ్లుయెన్సర్ల భాగస్వామ్యం అభినందనీయం

**– జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 21, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలోని పర్యాటక విశేషాలను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం వినూత్నంగా నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగమైన “99 రోజుల డిజిటల్ టూరిజం ఛాలెంజ్ ' రీల్స్ కాంపిటీషన్” విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా గురువారం స్థానిక టి టి డి సి హాల్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని విజేతలకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని చారిత్రక దేవాలయాలు, అటవీ ప్రాంతాలు, ప్రకృతి అందాలు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, స్థానిక పండుగలను డిజిటల్ మీడియా వేదికగా దేశవ్యాప్తంగా పరిచయం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా యువత పర్యాటక రంగ అభివృద్ధిలో భాగస్వాములు కావడం ఆనందదాయకమన్నారు. పోటీలో పాల్గొన్న ఇన్ఫ్లుయెన్సర్లు, కంటెంట్ క్రియేటర్లు రూపొందించిన వీడియోల నాణ్యత, సమయపాలన, సోషల్ మీడియాలో వచ్చిన అత్యధిక వీక్షణల ఆధారంగా విజేతలను ఎంపిక చేసినట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సృజనాత్మకంగా ఉపయోగించి జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ డిజిటల్ ప్రచారం ద్వారా హైదరాబాద్‌తో పాటు పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్ర, దేశవ్యాప్తంగా ఉన్న పర్యాటకులకు జిల్లా పర్యాటక విశేషాలు చేరువయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి వినూత్న కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో నిర్వహించి జిల్లాను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రథమ బహుమతి: 1.6 మిలియన్లకు పైగా వీక్షణలు సాధించిన ఆర్. సాయి కృష్ణద్వితీయ బహుమతి: పెందూర్ కిరణ్తృతీయ బహుమతి: జె. రవి, తోడసం కైలాష్ సంయుక్త విజేతలుగా నిలిచారు. అదేవిధంగా పోటీలో పాల్గొన్న ఇతర క్రియేటర్లందరికీ “సర్టిఫికేట్ ఆఫ్ పార్టిసిపేషన్” అందజేసి వారి కృషిని కలెక్టర్ అభినందించారు. అనంతరం మీడియా ప్రతినిధులకు నూతన అక్రిడిటేషన్ కార్డులను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, టూరిజం అధికారి రవి కుమార్, డీపీఆర్ఓ విష్ణువర్ధన్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, స్థానిక కళాకారులు, యూట్యూబ్ ఇన్ఫ్లుయెన్సర్లు, తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగపరచుకొని ఉన్నతంగా స్థిరపడాలి

**– జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**యువతకు ఉపాధి మార్గాలను చూపేందుకు జాబ్ మేళ నిర్వహించడం అభినందనీయం:ఎమ్మెల్యే పాయల శంకర్**




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 20, (విజన్ ఆంధ్ర) యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగపరచుకొని ఉన్నతంగా స్థిరపడాలి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం మావల మండల కేంద్రంలోని చిలుకూరి లక్ష్మి గార్డెన్‌లో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఆదిలాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాయల్ శంకర్, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఏ పిఓ మంద మకరందు, మునిసిపల్ చైర్ పర్సన్ బండారి అనూషలతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ మెగా జాబ్ మేళాకు జిల్లా నలుమూలల నుండి పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, బీటెక్, డిప్లొమా పూర్తి చేసిన 7,611 మంది నిరుద్యోగ అభ్యర్థులు తమ బయోడేటాలతో భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలను చూపేందుకు ఒకే వేదికపైకి 63 ప్రముఖ కంపెనీలు 16,000 ఉద్యోగాలతో తీసుకురావడం జరిగిందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో కేవలం డిగ్రీలు మాత్రమే సరిపోవని, మారుతున్న కాలానికి అనుగుణంగా యువత సాంకేతిక, కమ్యూనికేషన్ నైపుణ్యాలను (సాఫ్ట్ స్కిల్స్) పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసమే వేచి చూడకుండా, ప్రైవేట్ రంగంలో లభించే అవకాశాలను ఒక మెట్టుగా భావించి కెరీర్‌లో స్థిరపడాలని సూచించారు. గ్రామీణ ప్రాంత అభ్యర్థులు అధైర్యపడకుండా ఆత్మవిశ్వాసంతో ఇంటర్వ్యూలను ఎదుర్కొని ఉద్యోగాలు సాధించాలని, తద్వారా తమ తల్లిదండ్రులకు, కుటుంబాలకు ఆసరాగా నిలవాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో జిల్లా యంత్రాంగం, నైపుణ్యాభివృద్ధి సంస్థల ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని, యువత ఉపాధి సాధనలో జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువత తమ ప్రతిభను నిరూపించుకుని, లభించిన ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ రంగంలో వస్తున్న ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. నిరుద్యోగుల సంక్షేమం కోసం భవిష్యత్తులో జిల్లాలో మరిన్ని ఉపాధి కార్యక్రమాలను, ఉచిత శిక్షణ శిబిరాలను తీసుకువస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ జాబ్ మేళాలో పలు ప్రముఖ ఐటీ, బ్యాంకింగ్, ఫార్మా, మార్కెటింగ్ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించగా, మొత్తం 1,775 మంది అభ్యర్థులు వివిధ దశల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరిలో 159 మంది అభ్యర్థులకు అతిథుల చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. మరో 680 మంది అభ్యర్థులు తుది ఎంపిక కాగా, 936 మంది అభ్యర్థులు తదుపరి పరిశీలన కోసం షార్ట్‌లిస్ట్ చేయబడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధికల్పన అధికారి మిల్కా, డివైఎస్ఓ శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, యువతీయువకులు, తదితరులు పాల్గొన్నారు.

# యూట్యూబ్ ఇన్ఫ్లుఎంజర్స్ 3 వ బహుమతి అందుకున్న తొడసం కైలాష్ మాస్టరు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 21, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో గురువారం రోజున జరిగిన స్టానిక పర్యాటకులను ఆకర్షించే వీడియోలు తీసిన యూట్యూబ్ ఇన్ఫ్లుయెన్సర్ లతో జరిగిన సమావేశంలో పాల్గొన్న యూట్యూబ్ ఇన్స్టాగ్రామ్ సోషల్ మీడియా నిర్వాహకులతో జరిగిన సమావేశంలో వివిధ సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్లు తాము రూపొందించిన వీడియోలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా కు చూపించారు అందులో భాగంగా తొడసం కైలాష్ కూడా పాల్గొని తాను ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ పర్యాటక ప్రాంతాలను వర్ణిస్తూ రాసి తీసిన పాటలు చూపించారు. అదేవిధంగా తన ఇన్స్టాగ్రామ్ పేజిలో ఇటీవల దుపార్పేట గ్రామానికి చెందిన తొడసం రాములు ముగ్గురు చేయాల్సిన పనిని ఒక్కరే చేస్తున్నారని చూపించిన వీడియో వైరల్ అయ్యి సుమారు 1.2 మిలియన్ వ్యూస్ వచ్చాయి అంతే కాకుండా కైలాష్ తాను కప్లె జంగుబాయి దేవస్థానం సందర్శించినప్పుడు తీసిన పాటలతో కూడిన వీడియో కూడ మంచి వ్యూస్ వచ్చాయి దాంతో కైలాష్ కి 3 వ బహుమతి లభించింది

# రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారికి ఘనస్వాగతం

కడప, మే 21 (విజన్ ఆంధ్ర) కడప జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా కడప విమానాశ్రయమునకు గురువారం సాయంత్రం 6.35 గం.లకు చేరుకున్న రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కు ఘన స్వాగతం లభించింది. జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ప్రభుత్వ విప్ మరియు కడప శాసన సభ్యురాలు రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ డా.నిధిమీనా, రాజం పేట సబ్ కలెక్టర్ భావన, ప్రొద్దుటూరు, మైదుకూరు, కమలాపురం శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, యోగివేమన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్, డి సి సి బి బ్యాంక్ చైర్మన్ సూర్య నారాయణ, డి సి ఎం ఎస్ చైర్మన్ జయప్రకాష్, ఎ ఎఫ్ సి ఓ ఎఫ్ చైర్మన్ యాదగిరి రామ్ ప్రసాద్, షేక్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, ఆర్ డి ఓ మురళీ, డి ఈ ఓ శంషుద్దీన్, సమగ్ర శిక్ష ఏపీసి అనురాధ, నాయకులు భూపేష్ రెడ్డి, హరిప్రసాద్, రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి, పుత్తా నరసింహా రెడ్డి, జగన్మోహన్ రాజు, బీటెక్ రవి, రితేష్ కుమార్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, పుట్టా లక్ష్మీ రెడ్డి, మన్సూర్ అలీ ఖాన్, అమీర్ బాబు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు తదితరులు ఘన స్వాగతం పలికారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### –జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సంగారెడ్డి బ్యూరో , మే :21(విజన్ ఆంధ్ర)ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ▪ ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 22న నిర్వహించనున్న జిల్లా స్థాయి కార్యక్రమ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గురువారం సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యక్రమాన్ని ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ఇప్పటికే ప్రజా పాలన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించామని, అదే స్ఫూర్తితో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజా పాలన ▪ ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు, వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలు, ప్రభుత్వం కేటాయించిన నిధుల సమాచారం,జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, సాధించిన పురోగతిని ప్రజలకు వివరించేలా ఆయా శాఖల అధికారులు తదితర అంశాలతో సమగ్ర నివేదికలు సిద్ధం చేసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా అధికారులు సమన్వయంతో బాధ్యతలు నిర్వర్తించాలని తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్లు, జడ్పీ సీఈవో, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, రెవెన్యూ అధికారులు తదితర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రంలో అగ్నిప్రమాదం..



ఖమ్మం రూరల్: రూరల్ మండలం తీర్థాల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం సమీపంలో రైతులు పొలాల్లో చెత్తకు నిప్పంటించడంతో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గాలులు బలంగా వీయడంతో మంటలు వేగంగా వ్యాపించి కొనుగోలు కేంద్రంలో కాంటాలు వేసి నిల్వ ఉంచిన వరి ధాన్యం బస్తాలకు అంటుకున్నాయి. దీంతో అక్కడ ఉన్న వరి బస్తాలు ఒక్కసారిగా మంటల్లో చిక్కుకుని దగ్ధమయ్యాయి. మంటలను గమనించిన రైతులు వెంటనే వాటిని ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ, ఈదురుగాలుల కారణంగా మంటలు అదుపులోకి రాక తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఆలస్యంగా స్పందించారని రైతులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా "మా వద్ద ఫైర్ వాహనాలు అందుబాటులో లేవు" అని అధికారులు చెప్పినట్లు రైతులు వాపోయారు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు వంద వరి ధాన్యం బస్తాలు పూర్తిగా దగ్ధమయ్యాయని, దాంతో లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. మంటలు పూర్తిగా అదుపులోకి రాకపోతే మరింత ధాన్యం నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలపై పర్యవేక్షణ అవసరం

### – గూగుల్ మీట్ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




గద్వాల మే 21(విజన్ ఆంధ్ర)మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ప్రత్యేక అధికారులుగా నియమింపబడ్డ వారందరూ నిరంతరం పర్యవేక్షణ చేస్తూ కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి మొక్కజొన్న కొనుగోలు, ఇతర అంశాలపై సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ లో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. గద్వాల, ఐజ, క్యాతురు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద పెద్ద మొత్తంలో నిల్వలు ఉండడంతో అదనపు లారీలను ఏర్పాటు చేసి ఈ నెల 26వ తేదీ లోగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఆయా కొనుగోలు కేంద్రాలకు సంబంధించి గోదాముల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలోనూ సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని ఈనెల 26వ తేదీలోగా కొనుగోలు ప్రక్రియ పూర్తి అయ్యేలా వేగవంతం చేయాలన్నారు. తహసిల్దారులు పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించుకొని జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ కూడా వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈనెల 22న నిర్వహించే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంను విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, ఆర్డిఓ శ్రీనివాసరావు, మార్క్ఫెడ్ డిఎం చంద్రమౌళి, డిటీఓ టీవీ రావు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాను సమగ్రంగా రూపొందించేందుకు సహకరించాలి

### – రాజకీయ పార్టీల నేతల సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మే 21 (విజన్ ఆంధ్ర)ఓటరు జాబితాను సమగ్రంగా, పారదర్శకంగా రూపొందించేందుకు భారత ఎన్నికల సంఘం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని చేపట్టిందని, రాజకీయ పార్టీల నేతలు సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల నేతల సమావేశంలో మాట్లాడుతూ అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించే లక్ష్యంతో ప్రత్యేక ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం 25 జూన్ 2026 నుంచి ప్రారంభమై 01 అక్టోబర్ 2026న తుది ఓటరు జాబితా ప్రచురణతో ముగుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 25 జూన్ నుంచి 24 జూలై వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ముందుగానే ముద్రించిన ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారని చెప్పారు. అనంతరం 31 జూలై 2026న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి, 31 జూలై నుంచి 31 ఆగస్టు వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తారని తెలిపారు. 31 జూలై నుంచి 30 సెప్టెంబర్ వరకు విచారణలు, ధృవీకరణ ప్రక్రియ కొనసాగి, 01 అక్టోబర్ 2026న తుది ఓటరు జాబితా ప్రచురిస్తారని వెల్లడించారు. ప్రతి ఇంటికి బిఎల్ఓ లు కనీసం మూడు సార్లు వెళ్లి ఫారాల పంపిణీ, సేకరణ చేపడతారని పేర్కొన్నారు. మరణించిన, వలస వెళ్లిన, తదితర ఓటర్ల విషయంలో తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. బూత్ లెవెల్ లో ఏజెంట్లను నియమించి తమ ఎన్నికల యంత్రాంగానికి సహకరించేలా చూడాలన్నారు. మ్యాపింగ్ పూర్తికాని ఓటర్లు జనన, పాస్‌పోర్ట్, విద్యార్హత , కుల, తదితర 12 రకాలు డాక్యుమెంట్స్ ను సమర్పించవలసి ఉందని పేర్కొన్నారు. ఓటర్లు అందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలు అందించేలా తద్వారా పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ మధుమోహన్, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, ఆర్డీవో శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం అధికారి మంజుల, తహసిల్దార్ హరికృష్ణ, వివిధ రాజకీయ పార్టీల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

### –జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మే 21 (వుదయం ప్రతినిధి)శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళా సాంకేతిక శిక్షణా సంస్థలో 2026-27కు పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు అర్హత గల బాలికల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నందు 3 సంవత్సరాల పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులకు 2026-27 విద్యా సంవత్సరానికి తల్లిదండ్రుల కోల్పోయిన అనాధ బాలికలు, నిరాశ్రయులు, చైల్డ్ హోమ్స్/మహిళా సంస్థలలో ఉన్న బాలికలు, అక్రమ రవాణాకు గురైన బాధితులు, దివ్యాంగ బాలికలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సంస్థలో సివిల్, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్, సెమీకండక్టర్ టెక్నాలజీ, ల్యాండ్‌స్కేప్ డిజైన్ వంటి డిప్లొమా కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ప్రతి కోర్సులో 60 సీట్ల చొప్పున మొత్తం 360 సీట్లు ఉన్నాయని చెప్పారు. ఈ మొత్తం సీట్లలో 70% సీట్లు అనాధ, నిరాశ్రయ బాలికలకు కేటాయించబడినట్లు, అలాగే 3% సీట్లు దివ్యాంగులకు కేటాయించినట్లు తెలిపారు. అర్హతగా కనీసం పదవ తరగతి ఉత్తీర్ణత ఉండాలని, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాయకపోయినా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత విద్యతో పాటు వసతి సౌకర్యం కూడా కల్పించబడుతుందని తెలిపారు. కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు (అనాధలకు మినహాయింపు), తల్లిదండ్రుల మరణ ధృవీకరణ పత్రం, సంబంధిత సంస్థ నుండి బోనఫైడ్ సర్టిఫికేట్, టీసీ, అధ్యయన ధృవీకరణ పత్రం, పదవ తరగతి మార్కుల మెమో సమర్పించాలన్నారు. అభ్యర్థులు అవసరమైన ధృవీకరణ పత్రాలతో పాటు పూర్తి చేసిన దరఖాస్తులను మే 25,2026లోగా హైదరాబాద్‌లోని డైరెక్టర్, మహిళాభివృద్ధి&శిశు సంక్షేమ శాఖ ౘ8-3-222, మధురానగర్, సారథి స్టూడియో సమీపంలో, యూసఫ్ గూడ,అమీర్‌పేట్, హైదరాబాద్ ▪500038 కార్యాలయానికి పంపించాలని సూచించారు. మరిన్ని వివరాలకు గద్వాల పాత కలెక్టరేట్‌లోని బాలరక్షా భవన్‌ను సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

## గ్రామపంచాయతీల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలి

### – జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మే 21 (విజన్ ఆంధ్ర)జిల్లా అధికార యంత్రాంగం గ్రామపంచాయతీల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తే వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పురస్కారాలను పొందవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందజేసే పంచాయతీ విత్ గుడ్ గవర్నెన్స్ అవార్డుకు జిల్లాలోని ఆరు గ్రామపంచాయతీలు నామినేట్ అయిన నేపథ్యంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ గురువారం తన ఛాంబర్ లో సమావేశమై మాట్లాడారు. గ్రామపంచాయతీలో జనన, మరణ, తదితర ఆన్లైన్ సర్వీసెస్, ఇతర పనితీరుకు సంబంధించి 100కు 90 మార్కులు సాధించిన గ్రామపంచాయతీలు ఈ పురస్కారానికి నామినేట్ కావడం జరిగిందన్నారు. ఇందులో మల్దకల్ మండలం కుర్తి రావులచెరువు, ఇటిక్యాల మండలం చాగాపురం, ఎర్రవల్లి మండలం పుటాన్ దొడ్డి, మానవపాడు మండలం బోరవెల్లి, గద్వాల మండలం వీరాపూర్, చెనుగోనుపల్లి గ్రామపంచాయతీలు ఉన్నాయన్నారు. నిర్దేశించిన పారామీటర్స్ లో మార్పులు, చేర్పులు ఉంటే చేసి ఈనెల 24వ తేదీలోగా రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలన్నారు. ఎంపికైన గ్రామపంచాయతీకి కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ లో అవార్డును అందజేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఆర్డిఓ ముషాహిదా బేగం, డిపిఓ శ్రీకాంత్, సంబంధిత మండలాల ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## వెంకన్న స్వామి హుండీ కానుకలు లెక్కింపు



మల్కాజిగిరి, మే 21, (విజన్ ఆంధ్ర): ఆనంద్ బాగ్ లో గల శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారికి భక్తులు హుండీలో సమర్పిం చిన కానుకలను గురువారం ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి మోహన్ రెడ్డి సమక్షంలో లెక్కించారు. 59 రోజులకు గాను రూ 3,66,693(మూడు లక్షల అరవై ఆరు వేల ఆరువందల తొంబై మూడు) ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముడుంబై వెంకట రమణాచార్యులు, డా. తులసి వెంకట రమణా చార్యులు, ఆలయ జూని యర్ అసిస్టెంట్ సంద్ర సుధా కర్, అభివృద్ధి కమిటీ మాజీ సభ్యులు సానాధి శంకర్ , గణేష్ (కన్నా), హేమంత్ కుమార్, శ్రీకాంత్, అనిత, పద్మావతి, భక్తులు రత్న మాల, గాంధీ, కె వి ఎస్ ప్రసాద్,శ్రీదేవి, మాధవి, వి.సరిత, ప్రతిభ, లక్ష్మీ, వరలక్ష్మి, దివ్య, హర్షిత, సీతాలక్ష్మి, రామలక్ష్మి, నారా యణమ్మ, ఎల్లమ్మ, నాగ మల్లేశ్వరి, శ్రీలక్ష్మి, గంగా, సాయి పాల్గొన్నారు.

# ఖరీఫ్ రైతులకు శుభవార్త

### –రైతుల ఆదాయం పెంచే దిశగా కేంద్రం కీలక నిర్ణయం
### –బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు యాదవ్

వనపర్తి, మే 21 (విజన్ ఆంధ్ర బ్యూరో ): దేశ రైతాంగ సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరలు రైతులకు భారీ ఊరటనిచ్చే నిర్ణయమని బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు యాదవ్ అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతుల ఆదాయ వృద్ధి, వ్యవసాయ రంగ బలోపేతం లక్ష్యంగా తీసుకుంటున్న నిర్ణయాలు దేశవ్యాప్తంగా రైతుల్లో నూతన నమ్మకాన్ని పెంచుతున్నాయని క మధు అన్నారు. ఖరీఫ్ పంటల పెంపు కోసం కేంద్ర ప్రభుత్వం .2 లక్షల 60 వేల కోట్ల భారీ వ్యయాన్ని ఆమోదించడం రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. పెట్టుబడి ఖర్చుకు కనీసం 50 శాతం లాభం జోడించి మీరా ధరలు నిర్ణయించడం రైతులకు నిజమైన భరోసా కల్పించే చర్యగా అభివర్ణించారు. రైతు కష్టానికి తగిన గిట్టుబాటు ధర కల్పించాలన్న సంకల్పంతోనే పలు పంటల మీరాలను గణనీయంగా పెంచిందని పేర్కొన్నారు. వరి కామన్ రకానికి క్వింటాల్‌కు .72 పెంచి .2441, గ్రేడ్-ఏ వరికి .2461 నిర్ణయించడం రైతులకు లాభదాయకమని తెలిపారు. జొన్నకు .4073, రాగికి .5205, సజ్జలకు .2900, ఉలవలకు .8200, మొక్కజొన్నకు .2410, నువ్వులకు రూ.10,346, సన్‌ఫ్లవర్‌కు .8343, పత్తికి .8667, వేరుశనగకు .7517 వరకు మీరా పెంపు ప్రకటించడం రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ప్రస్తుతం వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న వ్యయభారం, ఎరువులు, విత్తనాలు, కార్మిక ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రైతుల ఆర్థిక స్థితిని మరింత బలోపేతం చేస్తుందని మధు యాదవ్ అభిప్రాయపడ్డారు. రైతు సంక్షేమమే దేశ అభివృద్ధికి పునాది అన్న దృక్పథంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని కొనియాడారు. రాష్ట్రంలోని రైతులు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మీరాలను పూర్తిస్థాయిలో పొందేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలు, మార్కెటింగ్ వ్యవస్థ, మద్దతు ధర అమలు ప్రక్రియలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతాంగానికి అండగా నిలుస్తూ వ్యవసాయ రంగాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చారిత్రాత్మక నిర్ణయాలకు రాష్ట్ర రైతుల తరఫున కదిరే మధు యాదవ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధి హామీలో పని కోరే ప్రతి కార్మికునికి పని కల్పించాలి

### –అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

వనపర్తి మే 21 (విజన్ ఆంధ్ర బ్యూరో ) :గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే ప్రతి కార్మికునికి పని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ఈ సంవత్సరము జూన్ వరకు పొడిగించడం జరిగిందని గ్రామీణ ప్రాంతమంలో సద్వినియోగం చేసుకొని పని కోరుకునే ప్రతి ఒక్కరికి పని కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. గురువారం అదరపు కలెక్టర్ తన చాంబర్లో ప్రత్యేక అధికారులతో ఉపాధి హామీ పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఏ పని అయినా చేయవచ్చని ప్రస్తుతము కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, మ్యాజిక్ ఇంకుడు గుంతలు, రూఫ్ టాప్ జల సంరక్షణ వంటి అనేక రకాల పనులు సృష్టించి పనులు కోరుకునే ప్రతి కార్మికుడికి పని దినాల కల్పించాలని సూచించారు. జాబ్ కార్డు ఉన్న జాబితాను గ్రూపు లో పెట్టాలని, 18 సంవత్సరాల వయస్సు నిండి పని కోరుకునే ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు జారీ చేయాలని ఆదేశించారు . ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు గ్రామీణ ఉపాధి హామీ పనులు ముగించుకొని వెళ్లిపోవచ్చని చెప్పారు. పని వేళల్లో కార్మికులకు చలువ నీడ, మంచినీరు, ఓ ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహించి కొత్తగా పనులు సృష్టించడం, పని కోరుకునే వారికి జాబ్ కార్డులు జారీ చేయడం వంటి పనులు చేపట్టాలని తెలియజేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని దినాల సంఖ్యను పెంచితే గ్రామ పంచాయతీలకు సి.సి. రోడ్లు వేసుకోడానికి మెటీరియల్ కాంపోనెంట్ పెరుగుతుందని స్పష్టం చేశారు. ఉన్న జాబ్ కార్డులో ప్రతి రోజు కనీసం 40 శాతం కార్మికులకు పని దినాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జడ్పీ సీఈవో యాదయ్య, పి డి ఆర్ డి ఓ ఉమాదేవి, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ ఖ్యాతిని అంతర్జాతీయంగా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి

### – రాజీవ్ గాంధీ డి సి ఎం ఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల



పాల్వంచ ప్రతినిధి మే 21 (విజన్ ఆంధ్ర)పాల్వంచలో కొత్వాల నాయకత్వంలో రాజీవ్ కు కాంగ్రెస్ ఘన నివాళులుభారతదేశ ఖ్యాతిని అంతర్జాతీయంగా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత మాజీ ప్రధాని, భారతరత్న దివంగత రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ కి ఘనంగా నివాళులర్పించారు. గురువారం పట్టణ పరిధిలోని రాజీవ్ కూరగాయల మార్కెట్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి కొత్వాల తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కూరగాయల మార్కెట్ కమిటీ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశం కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ దేశాభివృద్ధికి, పేదల సంక్షేమానికి ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయంమన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసినప్పుడే రాజీవ్ కు ఘన నివాళిఅఖిల భారత కాంగ్రెస్ నేత, రాజీవ్ కుమారుడు రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేసినప్పుడే రాజీవ్ గాంధీకి ఘనమైన నివాళి అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దంతెబోయిన నరేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, జిల్లా లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణరావు, కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, వై. వెంకటేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి, చింత నాగరాజు, ఎస్. కె. ఖాజామియా, బొశెట్టి సాంబయ్య, సయ్యద్ కరీం, బూసి శ్రీనివాస్, ఎస్. కె. బాషా, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, షఫీ, రఫి, కూరగాయల మార్కెట్ కమిటీ నాయకులు శివ, సత్యనారాయణ, కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు

## జనగణన ప్రక్రియలో భాగమైన ఇండ్ల గణనను పకడ్బందీగా పూర్తి చేయాలి

### – రాష్ట్ర జనాభా గణన డైరెక్టర్ భారతి హోలికేరి

నిర్మల్ జిల్లా, మే 21,(విజన్ ఆంధ్ర); జనగణన ప్రక్రియలో భాగమైన ఇండ్ల గణనను పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర జనాభా గణన డైరెక్టర్ భారతి హోలికేరి అధికారులను ఆదేశించారు జనగణన డైరెక్టర్, హౌస్ లిస్టింగ్ ప్రక్రియ నిర్వహణ గురించి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాల వారిగా హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ ప్రక్రియ ఎక్కడివరకు వచ్చింది అని తెలుసుకున్నారు. ఇప్పటివరకు పూర్తి చేసిన హౌస్ లిస్టింగ్ ప్రక్రియ వివరాలను సమీక్షించారు. ఎటువంటి తప్పులకు తావు లేకుండా, పూర్తి పారదర్శకంగా, నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. నిర్దేశించిన ప్రశ్నలు ప్రజలకు అర్థమయ్యేలా అడగాలని అన్నారు. ఉన్నతాధికారులు ఇండ్ల గణన ప్రక్రియపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని తెలిపారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుంచి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో కొనసాగుతున్న ఇండ్ల గణనకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. నిర్ణీత సమయానికి, పారదర్శకంగా ఈ ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేస్తామని వివరించారు. హౌస్ లిస్టింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ వీసీ లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## 1.20 కోట్ల వ్యయంతో నిర్మించబడిన మ్యూజియంను ప్రారంభించిన రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా..!



మహదేవ్ పూర్ మే 21 (విజన్ ఆంధ్ర ) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపురం మండల్ కాళేశ్వరం పుణ్య క్షేత్రం వద్ద 1.20 కోట్ల వ్యయంతో నిర్మించబడిన నూతన మ్యూజియంను గురువారం కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దంపతులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మ్యూజియంను పరిశీలించి, అందులో ఏర్పాటు చేసిన విభిన్న శిలా సంపదను ఆసక్తిగా వీక్షించారు.ఈ మ్యూజియం చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్మించబడినదని గవర్నర్ తెలిపారు. ప్రజలు, ముఖ్యంగా యువత మరియు విద్యార్థులు ఈ మ్యూజియంను సందర్శించి శిలా సంపదపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. శిలా సంపద మ్యూజియం ఏర్పాటు చేయడం పట్ల ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గవర్నర్ దంపతులకు జిల్లా యంత్రాంగం ధన్యవాదాలు తెలిపారు.

## కుమ్మరుల సమస్యలపై కలెక్టర్ సానుకూల స్పందన

- ఉచితంగా మట్టి సేకరణకు పూర్తి అనుమతి
- అటవీ వ్యర్థాల రవాణాకు సహకారం



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 21, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలోని కుమ్మరుల జీవనోపాధి అభివృద్ధికి జిల్లా యంత్రాంగం అండగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా హామీ ఇచ్చారు. గురువారం కలెక్టరేట్‌లో కుమ్మర సంఘం ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో వారి సమస్యలను ఓపికగా విన్న ఆయన, పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ జీవో ప్రకారం జిల్లాలోని కుమ్మరులు చెరువులు, కుంటల నుంచి ఉచితంగా మట్టిని సేకరించుకునే హక్కు ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. మట్టి సేకరణలో ఎలాంటి ఆటంకాలు లేకుండా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని పేర్కొన్నారు. మట్టి పాత్రలు కాల్చేందుకు అవసరమైన అటవీ వ్యర్థాల రవాణాపై కూడా ఫారెస్ట్ అధికారులతో సమన్వయం చేసి అనుమతులు కల్పిస్తామని చెప్పారు. మట్టి రవాణాకు ట్రాక్టర్ల అవసరం ఉందని సంఘం ప్రతినిధులు కోరగా, రుణ సదుపాయాల ద్వారా ట్రాక్టర్లు అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కుమ్మరుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడేలా మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లు, బస్టాండ్ ప్రాంతాల్లో మట్టి కుండలు విక్రయించేందుకు ప్రత్యేక స్థలాలు కేటాయించే అంశాన్ని పరిశీలిస్తామని వెల్లడించారు. కుమ్మరుల వృత్తి పరిరక్షణకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సహకరిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి స్రవంతి, జిల్లా అటవీ శాఖ అధికారి చిన్న విశ్వనాథ్ బుస రెడ్డి పాల్గొన్నారు. కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు రామెల్లి లక్ష్మణ్‌తో పాటు ఎటికియాల పోశెట్టి, ఎండరపు రాములు, రాపెల్లి హన్మండ్లు, నడిపి ఉషన్న తదితరులు పాల్గొన్నారు.

## అవంతి నగర్ సాయిబాబా ఆలయంలో ప్లాస్టిక్ రహిత అన్నదానం

- డిస్పోజబుల్‌కు గుడ్‌బై.. స్టీల్ ప్లేట్లలోనే అన్నప్రసాదం
- పర్యావరణ పరిరక్షణకు ఆలయ కమిటీ వినూత్న నిర్ణయం
- భక్తుల ప్రశంసలు.. ఇతర ఆలయాలకు ఆదర్శమని అభినందనలు



కుత్బుల్లాపూర్, మే 21 (విజన్ ఆంధ్ర): అవంతి నగర్ కాలనీ తోటలోని శిరిడి సాయిబాబా ఆలయంలో మంగళవారం నిర్వహించిన ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణ పరిరక్షణకు నిదర్శనంగా నిలిచింది. ఆలయ కమిటీ ప్లాస్టిక్ వినియోగానికి పూర్తిగా స్వస్తి పలికి, డిస్పోజబుల్ ప్లేట్లు, ప్లాస్టిక్ కవర్లకు బదులుగా స్టీల్ ప్లేట్లలోనే అన్నప్రసాదాన్ని వడ్డించడం విశేషంగా నిలిచింది. సాధారణంగా ఆలయాలు, శుభకార్యాల్లో విస్తృతంగా ఉపయోగించే ప్లాస్టిక్, థర్మాకోల్ వస్తువుల వల్ల పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకుని కమిటీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ చర్యను భక్తులు, కాలనీ వాసులు హర్షిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ సమితి ప్రతినిధులు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వేడి ఆహారాన్ని ప్లాస్టిక్ పాత్రల్లో వడ్డించడం వల్ల హానికర రసాయనాలు ఆహారంలో కలిసే ప్రమాదం ఉంటుందని, స్టీల్ పాత్రల వినియోగం ఆరోగ్య పరిరక్షణకు ఎంతో మేలు చేస్తుందని వివరించారు. అలాగే ప్లాస్టిక్ వ్యర్థాలు తగ్గడం వల్ల కాలుష్య నియంత్రణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. మన పూర్వీకుల కాలం నాటి స్టీల్ పాత్రలు, అరటి ఆకుల వినియోగ సంప్రదాయాన్ని తిరిగి తీసుకురావడం సమాజానికి శుభపరిణామమని అభిప్రాయపడ్డారు. "భక్తితో పాటు సామాజిక బాధ్యతను గుర్తుచేస్తూ ఆలయ కమిటీ తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయం. ఇతర ఆలయాలు, కాలనీలు కూడా ఇలాంటి చర్యలకు ముందుకు రావాలి" అని కాలనీ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్లాస్టిక్ నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సేవకులను భక్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కె. గోపాల్ చౌదరి, ప్రధాన కార్యదర్శి కృష్ణ, ప్రముఖులు అగర్వాల్, రౌత్, రంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బి. పణి కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ కోసం మీ ఇల్లు అద్దెకిస్తున్నారా!

# తస్మాత్ జాగ్రత్త...!!

- నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు..!
- వరద ముంపు ప్రాంతంలో సెల్ టవర్ నిర్మాణం..!
- అనారోగ్య యజమానిని బురిడీ కొట్టించి అగ్రిమెంట్ పై సంతకాలు..!
- చెప్పింది ఒకటి చేసింది మరొకటి...!
- ఇదేంటని అడిగినందుకు రూ. 40లక్షలు దావా వేస్తారా...?
- కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బాధితుడు..



వరద ముంపు కు గురైన ఇల్లు (పాత చిత్రం)




మంచిర్యాల టౌన్, మే 21 (విజన్ ఆంధ్ర) : దినదినాభివృద్ధి చెందుతున్న మంచిర్యాల పట్టణంలో సెల్ ఫోన్ వాడకం అధికమైంది. ఈ రోజుల్లో ప్రతి వ్యక్తి సెల్ ఫోన్ వాడడం మామూలైపోవటంతో దానికి సరిపడా నెట్వర్క్ అవసరం అవుతోంది. అందుకు సెల్ ఫోన్ టవర్లఎనిర్మాణానికి నిర్వాహకులు సరైన ప్రాంతం ఎంచుకొని టవర్ నిర్మించాలి. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెల్ ఫోన్ టవర్ల నిర్మాణం చేపడుతున్నారు. అందుకు సాక్ష్యం గా మంచిర్యాల ప్రాంతంలో దాదాపు 10 నుండి 15 సెల్ టవర్ పై లీగల్ కేసులు కొనసాగుతున్నాయి. ఒక సెల్ ఫోన్ టవర్ నిర్మించాలంటే కొన్ని నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ప్రభుత్వం జీవో జారీ చేసింది. ముఖ్యంగా వరద ప్రాంతాల్లో టవర్స్ నిర్మించరాదని స్పష్టంగా ఆదేశాలు జారీ చేసింది ప్రభుత్వం. కానీ అందుకు భిన్నంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 47వ డివిజన్లో ప్రతి సంవత్సరం వానకాలం రాళ్లవాగు పొంగితే ఇంటి చుట్టూ వరద ఉండే ఇంటిపై టవర్ నిర్మాణ అనుమతులు పొందారు. కనీసం రాళ్లవాగు నుండి 100 మీటర్ల దూరం ఉండాల్సిన సెల్ టవర్లు 30 మీటర్ల లోపే ఉండడం విశేషం. 47వ డివిజన్ రాళ్లవాగు సమీపంలో ఉండే ఇంటి యజమాని సమ్మిరెడ్డి ఇంటిపై టవర్ నిర్మాణం చేపట్టారు. 77% వికలాంగుడైన సమ్మిరెడ్డి ఇంటిపై 10 ఫీట్ల అల్యూమినియం సెల్ టవర్ నిర్మిస్తామని చెప్పిన నిర్వాహకులు ఏకంగా 60 ఫీట్ల టవర్ నిర్మించారని సమ్మిరెడ్డి లబోదిబోమంటున్నాడు. ఇదేంటని సెల్ ఫోన్ టవర్ నిర్వాహకులను ప్రశ్నించగా.. నువ్వు అగ్రిమెంట్ పై సంతకం పెట్టావు మా ఇష్టం వచ్చినట్టు మేము టవర్ నిర్మించుకుంటాము, అడ్డు వస్తే బాగుండదు, నీ మీద 40 లక్షల కోర్టు దావా వేసి మీ ఇల్లు జప్తు చేస్తామని హెచ్చరించారని సమ్మిరెడ్డి వాపోతున్నాడు. సెల్ ఫోన్ టవర్ కొరకు నిర్మించిన దిమ్మెలు కనీసం 10 టన్నుల వరకు బరువు ఉంటాయని, తన బిల్డింగ్ కు అంత బరువు ఆపే కెపాసిటీ లేదని, దీంతో ఎప్పుడు తన బిల్డింగ్ అధిక లోడ్ తో కుప్ప కులుతుందో అని ఇంటి యజమాని భయాందోళన వ్యక్తం చేస్తున్నాడు. అయినా సెల్ ఫోన్ నిర్వాహకులు వినకుండా ఎట్టి పరిస్థితుల్లో సెల్ టవర్ నెట్వర్క్ ప్రారంభిస్తామని, అడ్డువస్తే నీ సంగతి చూస్తామని బెదిరిస్తున్నారని బాధితుడు ఆరోపిస్తున్నాడు. తక్షణమే సెల్ఫోన్ టవర్ అనుమతులు రద్దుచేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు బాధితుడు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నాడు.

### బాధితుని కుమారుడు...



మా తండ్రి సమ్మిరెడ్డికి గత ఐదు సంవత్సరాల నుండి కాళ్లు చేయి పడిపోయి అనారోగ్యంగా ఉన్నారు. మా తండ్రికి మాయ మాటలు చెప్పి, మా ప్రమేయం లేకుండా అగ్రిమెంట్ పై సంతకాలు తీసుకొని సెల్ ఫోన్ నిర్వాహకులు వారికి ఇష్టం వచ్చినట్టు టవర్ నిర్మించి ఇలా ఎందుకు చేశారని అడిగినందుకు బెదిరిస్తున్నారు. అక్రమంగా నిర్మించిన టవర్ అనుమతిని రద్దుచేసి మాకు న్యాయం చేయాలని కోరుతున్నాము.

# "విజన్ ఆంధ్ర ఎఫెక్ట్"

## అప్రమత్తమై లక్షల విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడిన అధికారులు..

## అక్రమ నిర్మాణలను తొలగించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు..

VISION ANDHRA EFFECT VISION ANDHRA


రెవెన్యూ భూమిలో మళ్లీ నిర్మాణం..
అధికారుల నిర్లక్ష్యమా!!!!
- అక్రమార్కులతో అధికారుల ములాఖత్???
విజన్ ఆంధ్ర 19 May 2026 - Page 12


ఆళ్ళపల్లి లో రెవెన్యూ భూమి కబ్జా - అధికారుల హెచ్చరికలు బేఖాతరు
-రాత్రికి రాత్రే సాగుతున్న మట్టి తోలకాలు
-వెనుక ఉన్న బడా బాబులు ఎవరు
విజన్ ఆంధ్ర 21 May 2026 - Page 10




భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (విజన్ ఆంధ్ర ) : ఆళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దర్జాగా నిర్మాణాలు చేపట్టిన వైనంపై విజన్ ఆంధ్ర వరస కథనాలతో ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంతో ఎట్టకేలకు కదిలిన రెవెన్యూ శాఖ అధికారులు. ఈ స్థలంలో కబ్జాదారుడు గతంలో నిర్మాణం చేపట్టినప్పటికీ తాసిల్దార్ ఆ యొక్క నిర్మాణాన్ని అడ్డుకోవడం, ఆ ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను గత తహశీల్దార్ తొలగించడం జరిగింది. కథనాలను ప్రచురించి ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంతో ప్రస్తుతం ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయం వెళ్లడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆ యొక్క రెవెన్యూ స్థలంలో స్థానిక తాసిల్దార్ ఈ స్థలం ప్రభుత్వానికి గతంలో విధులు నిర్వహించిన తహసీల్దార్ బదిలీపై వెళ్లడంతో మరల కబ్జాదారుడు కిందిస్థాయి సిబ్బందికి ముడుపులు చెల్లించి యధావిధిగా ప్రభుత్వ రెవెన్యూ స్థానంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వైనంపై విధానాంధ్ర వరుస సంబంధించినదని ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆ ప్రాంతంలో హెచ్చరికను తెలియజేస్తూ బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది. లక్షలు విలువ చేసే ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి దర్జాగా నిర్మాణాలు చేపడుతున్న పడా బాబుల వ్యవహారాలపై ఉన్నత స్థాయి అధికారులు స్పందించి విచారణ చేయబడితే క్రింది స్థాయి సిబ్బంది ముడుపుల బాగోతం వెలుగులోకి వచ్చి సస్పెండ్ అయ్యే అవకాశాలు కూడా ఉన్నాయని మండల ప్రజలు పేర్కొంటున్నారు. ప్రభుత్వ స్థలాలు దర్జాగా కబ్జా కావటం వెనుక కొడుకుల బాగోదంలో సిబ్బంది ఎవరనేది పూర్తి ఆధారాలతో త్వరలో పాటకుల ముందుంచుతాం.

# జైనథ్ మండలంలో నకిలీ ఎరువుల ముఠా గుట్టు రట్టు

- 60 నకిలీ ఎరువుల బస్తాలు, కార్, బైక్, సెల్ ఫోన్లు, బిల్ బుక్స్ స్వాధీనం.
- నల్గొండ జిల్లాకు చెందిన ప్రధాన నిందితుడిపై జైనథ్ పోలీస్ స్టేషన్లో కేసు.
- ఇద్దరిపై కేసు,అరెస్టు, రిమాండ్
- రైతులు ధృవీకరించిన ఎరువులనే కొనుగోలు చేయాలని సూచన
- జైనథ్ సీఐ జి శ్రావణ్.




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 21, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం కంట గ్రామం మరియు చందా గ్రామానికి వెళ్లే రహదారి సమీప ప్రాంతాలలో నకిలీ ఎరువుల నిల్వ, విక్రయాలపై జైనథ్ పోలీసులు దాడులు నిర్వహించి భారీగా నకిలీ ఎరువులను స్వాధీనం చేసుకున్నట్లు జైనథ్ సీఐ జి శ్రావణ్ తెలిపారు.
ఈ కేసులో నిందితుల వివరాలు
1) ఎపురి కృష్ణయ్య ఐ/శీ నరసింహ, నివాసం: గనూరిపల్లి, నాంపల్లి మండలం, నల్గొండ జిల్లా.
2) బట్ట మహేందర్ ఐ/శీ అశోక్, నివాసం: కంట గ్రామం, జైనథ్ మండలం.
అనే వ్యక్తులను నిందితులుగా గుర్తించినట్లు తెలిపారు.
విచారణలో ప్రధాన నిందితుడు ఎపురి కృష్ణయ్య తన స్నేహితులతో కలిసి ఎరువుల వ్యాపారం నిర్వహిస్తున్నట్లు, నల్గొండ జిల్లాలో ఎరువుల విక్రయాలకు లైసెన్స్ ఉన్నప్పటికీ ఆదిలాబాద్ జిల్లాలో అనుమతి లేకుండానే నకిలీ ఎరువులను విక్రయిస్తున్నట్లు తెలిపారు. అధిక లాభాల కోసం జై కిషన్ ఆర్గానిక్ ఆర్గో టెక్నాలజీస్ పేరుతో నకిలీ ఎరువులను తీసుకువచ్చి, జైనథ్ మండలంలోని రైతులను లక్ష్యంగా చేసుకొని బట్ట మహేందర్ ద్వారా గత రెండు నెలలుగా విక్రయాలు చేస్తున్నట్లు తెలిపాడు. రైతులకు మార్కెట్ ధర కంటే తక్కువకు ఎరువులు విక్రయిస్తూ ఒక్కో బ్యాగ్‌కు రూ.1000 నుండి రూ.1200 వరకు వసూలు చేసినట్లు, ఇప్పటి వరకు సుమారు 400 బ్యాగులు విక్రయించినట్లు విచారణలో వెల్లడైంది అని తెలిపారు. నిందితుడు చందా గ్రామం వెళ్లే రోడ్డుదగ్గర గోదాం అద్దెకు తీసుకొని అందులో నకిలీ ఎరువులను నిల్వ ఉంచినట్లు గుర్తించారు. దాడుల సందర్భంగా (60) నకిలీ ఎరువుల బస్తాలు, ఒక కియా కార్, ఒక హీరో గ్లామర్ మోటార్ సైకిల్, ఆపిల్, రియల్ మీ సెల్ ఫోన్లు, (6) బిల్ బుక్స్ స్వాధీనం చేసుకొని జప్తు చేసినట్లు తెలిపారు. నకిలీ ఎరువుల వల్ల పంట దిగుబడి తగ్గడమే కాకుండా భూమి సహజ సారాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని, రైతులు తప్పనిసరిగా బిల్లులు తీసుకొని ధృవీకరించిన డీలర్ల వద్ద నుంచే ఎరువులు కొనుగోలు చేయాలని జైనథ్ సీఐ జి శ్రావణ్ సూచించారు. ఎలాంటి సమాచారమైన వెంటనే పోలీసులకు తెలియజేయాలని తెలిపారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.